
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

9-3-84
180 పైసలు



ఉచితం!





ఆకర్షణీయమైన దువ్వెన

ఈ ప్రత్యేక ప్యాక్ పై

నైసిల్

తెచ్చుకోండి

చెమటకాయల బాధ మరిచిపోండి

స్టాకు పరిమితం,
నిర్ణీత స్థలాలలో
మాత్రమే లభ్యం

మంచి ఆరోగ్యానికి
మూలస్థానం
గ్లాక్సో

HTB-GLL-1090


ప్రేమ్ సబ్బుతో స్నానం
రోజంతా ఉల్లాసం
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చి సహజ
సౌందర్యమును పెంపొందించు సబ్బు ప్రేమ్.
దీని స్వచ్ఛమైన నురగ, పరిమళము
మీ మనసును పులకింపజేయును.
Prem
REFRESHING SOAP
PREM
Prem
గులాబి మరియు ఆకుపచ్చ
రంగులలో లభించును
జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ
Imageads M-1783

ఉత్తరాలు

ముఖచిత్రం

"సుజాత" ముఖచిత్రం పత్రికకే కొత్త అందాన్ని తెచ్చింది.

ఎస్. పర్వీన్‌బేగం, గిరింపేట.

* * *

సుజాత ముఖచిత్రం మా ఇంటిల్లిపాదిని ఆకర్షించినది.

మల్లాల రోజారమణి, ఇతరులు, తెనాలి.

ప్రముఖుల విగ్రహాలు

ది. 17-84 తేదీ ఆంధ్ర సచిత్ర వారపత్రికలో తిరుమల రామచంద్రగారు తమ "హైదరాబాదు నోట్ బుక్"లో ప్రముఖుల విగ్రహాల ప్రతిష్ఠాపన గురించి ప్రభుత్వ ఆలోచనా సరళిని గూర్చి చెప్పినారు. ఈ సందర్భముగ ప్రముఖ అంతర్జాతీయ చిత్రకారుడు లేటు శ్రీ అంకాల వెంకట సుబ్బారావుగారు చిత్రించిన "కవిబ్రహ్మ తిక్కన" తిక్కన విగ్రహ ప్రతిష్ఠాపనకు, "ఆచార్య నాగార్జున" నాగార్జున విగ్రహ ప్రతిష్ఠాపనకు వరవడిగ తీసుకొన వచ్చును. కవిబ్రహ్మ తిక్కన చిత్రపటము భీమవరం డి. ఎన్. ఆర్. కాలేజీలోను, ఆచార్య నాగార్జున చిత్రపటము రాయల్ అకాడెమీ ఆఫ్ ఆర్ట్స్, లండనునందు కలవు. ఈ చిత్ర పటముల యొక్క ఫోటో నకళ్ళు కూడ ప్రయత్నించిన దొరకును

ప్రముఖ అంతర్జాతీయ చిత్రకారుడు "అంకాల వెంకటసుబ్బారావు"గారి విగ్రహము కూడ ప్రతిష్ఠాపన చేయుటతో ఆంధ్రులకు కూడ గర్వకారణమగును.

ఎ. సత్యనారాయణరావు, విశాఖపట్నం.

గాంధీ-గాడ్సే

పైడిశ్రీ గారు వ్రాసిన గాడ్సే పుట్టిన దేశం చదివి నా (మా) చేతగాని తనానికి . సిగ్గు పడుచున్నాను. యింకా పైడిశ్రీ గార్కి పంచములు, పంచములకథలు కనిపించినవి అంటే ముఖ్యంగా గాంధీయే కారణం. పంచములకు వచ్చే హక్కులు (మానవత్వంతో యిచ్చిన బ్రిటిషు వారు) అందకుండా అమరణ నిరాహార దీక్షకు తలపెట్టి, తన పతిమణిచే పతిభిక్ష కోరుకొనుటకు దోహదం చేసిన మహాత్ముడే గాంధీ. ఎర్రవాడ జైలు అని పూనా ప్యాక్టు కుదిరించుకొన్న మహాత్ముడే పూర్తి కారణం, ఆవేశంలో ఆదమర్చి ఆ గాడ్సే హత్య చేయలేదు. కాని ఆలస్యంగా చేశాడు. అందుకే యింత వరకు పంచములు, పంచముల కథలు వ్రాయుటకు పైడిశ్రీ మరియు అంకితాలు, తీసుకొనుటకు మహాత్ములు వుంటారు మరి వుండక ఏం చేస్తారు

కావున యికనైనా కులమతాలు సమరం సాగకుండా వుండాలంటే ఇటువంటి ప్రచురణలకు ప్రోత్సాహం ఇవ్వకూడదే మోనన్న అభిప్రాయంతో.

కె. రాజసులేఖ, పూర్ణా, (మహారాష్ట్ర)

న్యూఢిల్లీ లేఖ

డా॥ జయ్‌దుబాషీగారు నిర్వహిస్తున్న న్యూఢిల్లీ లేఖ చాల బాగున్నది ఇప్పుడు జరుగుచున్న సమస్యలనుబట్టి వారి అభిప్రాయాలు సూచనలు దేశానికి ఎంతో తోడ్పడతాయి

జి మోహన్, చర్ల.

★

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు .
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938-1972]

శుక్రవారం : 9-3-'84
రుధిరోద్గారి నామ సం. ఫాల్గుణ శు. సప్తమి
సంపుటము 76 : సంచిక 26

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల రు. 1-80
ఆరు మాసాల చందా రు. 46-80
పోస్టులో ఏడాదిచందా రు. 101-40

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం. విజయవాడ-520 003.

విషయానుక్రమణిక

పెరిగే వయసుల ఆ ప్రత్యేకమైన సంవత్సరాల
చేయూలి వాటిని మీరు నెస్ప్రే సంవత్సరాలు

బాలలందరూ జీవితంలోని ఒక వయసులో ఆడుతూ, పాడుతూ, ఎన్నో తెలుసుకుంటూ, ఎన్నో పరిశోధిస్తూ వుంటారు. శరీరానికి, మనసుకి ఒక ఆకృతి ఏర్పడే సమయం అది. ఆ వయసులో కొన్ని ప్రత్యేకమైన అవసరాలుంటాయి. పాల అవసరం వంటివి.

పాలు ఎంతగా అవశ్యకమైనవో అందరికీ తెలుసు. అయితే కేవలం ఎక్కువ పాలు కాదు శ్రేష్ఠమైన పాలు మాత్రమే ఎదిగే బిడ్డకి నిజంగా సహాయపడతాయని ముఖ్యంగా తెలుసుకోవాలి. ఈ ఆలోచన మా మనసులో వుండడంతో, నెస్లేలో వున్న మేము నెస్ప్రే తయారుచేస్తాము-మీ బిడ్డకి ఎంతో అవసరమైన సమయంలో కావలసిన శ్రేష్ఠమైన, విలువైన పాలు.

నెస్ప్రేపాలు గ్రామీణ ప్రాంతం నుంచి అప్పుడే వచ్చినవి

నెస్ప్రేకి శ్రేష్ఠమైన పూర్తి మీగడ పాలు లభిస్తాయి. ఆ తర్వాత దాని సహజమైన శ్రేష్ఠత, స్వచ్ఛతని కాపాడడానికి కఠినమైన నాణ్యతా విధానాన్ని అవలంబిస్తాము. మేము పాలని పాశ్చరైజ్ చేస్తాము. ఒకే నాణ్యత కలిగి ఉండేట్లు చేస్తాము.

దానిని, పాలలోని క్రొవ్వుపదార్థాలు, మాంసకృత్తులు, శ్రేష్ఠమైన పాలలోవుండే ఇతర ముఖ్యమైన వాటితో పోషకశక్తి పెంపొందించుకున్న పాలపొడిగా మారుస్తాము.

దానికి A మరియు D విటమిన్లు 28% క్రొవ్వుపదార్థంతో మరింత సత్తువ కలుగచేసి రుచికరమైన మీగడతో వుండేటట్లు తయారు చేస్తాము. అందుకే ఇది ఇతర రకాల పాలు అన్నిటి కన్నా సమృద్ధిగా మీగడ వుండి ఎంతో రుచికరంగా వుంటుంది.



తక్షణం కరుగుతుంది

తొందరపడే పిల్లలెందరో వుంటారుగదా, వారికోసం శ్రేష్ఠంగాను వీలుగాను వుండే నెస్ప్రే తయారుచేస్తాము.

గోరువెచ్చని లేక చల్లని నీటిలో ఇది 5 సెకన్లలోనే కరుగుతుంది. కాబట్టి మీ బిడ్డకు కావలసినప్పుడు వెంటనే ఒక గ్లాసుడు పాలు సిద్ధమవుతాయి. చింతించవలసిన అవసరం ఉండదు. ఉండలు కట్టదు, ముద్ద అవదు, వ్యర్థంకాదు.



నెస్ప్రే మిల్క్ మీకు కావలసినప్పుడు చేతికి అందుబాటులో వుంటుంది. ఎదిగే సంవత్సరాలలో మీ బిడ్డకి మీరు ఇవ్వగలిగిన స్వచ్ఛమైన విలువైన పాలు, అవి నెస్ప్రే సంవత్సరాలు



ఇన్‌స్టెంట్
నెస్ప్రే
ఎదిగే సంవత్సరాలకి విలువైన
పూర్తి మీగడ పాలు

నేనూ నోబెల్ బహుమతీ

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

పోయినవారం నన్ను స్టాక్‌హోమ్ పిలిచారు అక్కడ నోబెల్ బహుమానాలని ఇచ్చే సంఘం వాళ్ళు ఉన్నారే వాళ్ళు పిలిచారు. ఈ సారి నోబెల్ శాంతి బహుమానం ఎవరికి ఇవ్వాలో సలహా ఇవ్వటానికి నన్ను పిలిచారన్నమాట "ఇంత గౌరవం నాకెందుకిస్తున్నారబ్బా!" అనుకుంటూ ఉంటే చెప్పారు "ఈ మాటు మూడవ ప్రపంచం దేశాల పౌరులనే ఎక్కువగా సూచిస్తున్నా"రని అన్నారు. నేను మూడవ ప్రపంచం నిపుణుడినికదా! [తక్కిన ప్రపంచాలని గురించి నాకు తెలీదనుకునేరు, వాటిమీదా నేను నిపుణుడినే సుమా !] అందుకని నన్ను సలహా ఇవ్వమని అడిగారు చలికాలంలో స్టాక్‌హోమ్‌కు వెళ్ళటం అంటే మాటలుకాదు కాని శాంతికోసం ఎంత త్యాగానికయినా సిద్ధం అనుకుంటూ నేను కొత్త ఢిల్లీలో విమానం ఎక్కాను అనతి కాలంలో నోబెల్ కార్యాలయం చేరుకున్నాను

సుమారు డజనుమంది పేరులని ప్రతిపాదించారు—ఇరాన్ నుంచి అయతొల్లా ఖొమెయినీ, ఫిలిప్పయిన్స్ నుంచి ఫెర్డినాండ్ మార్కోస్ దాకా మేము అందరి పేరులని పరిశీలించి చివరికి ముగ్గురిని మాత్రం ఎన్నుకున్నాము. వాళ్ళెవరో తెలుసా ? ఖొమెయినీ, ఇదీ అమీన్, జియా–ఉల్–హక్ మహాశయులు "వీళ్ళలో ఎవరినయినా ఎప్పుడయినా కలుసుకున్నారా ?" అని అడిగారు నన్ను,

"లేదుకాని భలేగా ఎంపికలు చేశారు. ముగ్గురూ నోబెల్ బహుమానాలకి అర్హులే — వాళ్ళ గత చరిత్రని చూసి అపోహలకి లోను కాకూడదు" అన్నారు. హిట్లర్, స్టాలిన్‌లు ఇద్దరూ చెడ్డపేరు తెచ్చుకున్నారు కాని హిట్లర్ ఈగని కూడా చంపడు, స్టాలిన్ యూదులని స్థావరాలలో ఉంచి చంపకుండా వాళ్ళని అమెరికా సంయుక్త రాష్ట్రాలకి పంపేవాడు.

ఖొమెయినీ పేరుని చెప్పిన వాళ్ళు ఎవరు ? ముల్లాలు చంపిన వాళ్ళ పిల్లలు చెబితే నమ్మబుద్ధి వెయ్యదుకాని సంతకాలు అసలయినవే, చచ్చిపోయిన వాళ్ళకి ఖొమెయినీ అంటే నిజంగా ఇష్టమే. ఎందుకయినా మంచిదని ఇరాన్ రాయబారిని పిలిపించాము. అయన అన్నాడు, అబ్బే మీరు పత్రికలలో వార్తలు చూసి మోసపోకండి ! ఈ సంస్థలు ఏవీ "నా మీడియా సభ్యత్వం కలవి కావు !"

అంతటితో ఊరుకోక , ఆయన తన జేబులోంచి కొన్ని కాగితాలు తీశాడు "మాది ప్రజాస్వామ్యం పాశ్చాత్యదేశాలలోని ప్రభుత్వాలు అమెరికా గూఢచారి సంస్థ సి.ఐ ఎ. నెలకొల్పినవి!" అన్నాడు ఆయన. "మేమూ నా మీడియా సభ్యులం తెలుసా ?"

"నా మీడియాలంటే ఏమిటి ?" అని అడిగాడు ఒక పెద్దమనిషి. ఆయన స్వీడెన్ దేశంవాడు నోబెల్ బహుమానాల సంఘంలో ఉన్నాడు. మూడవ ప్రపంచంలో జరిగేదంతా ఆయనకి అంత బాగా తెలీదు.

"అదొక వార్తా సంస్థ," అని వివరించాను నేను. "నిఖిల్ చక్రవర్తి, డి. ఆర్ మంకేకర్ అనేవాళ్ళు దాని స్థాపించారు. అందులో సన్యాసుల వంటి విలేఖరులు వందమంది పయిగా ఉన్నారు. అజర్‌బయిజాన్ నుంచి టింబక్‌టూ దాకా వాళ్ళు పనిచేస్తున్నారు.

ఈ వార్తా సంస్థ వార్తలు అంత తాజాగా ఉండవు కాని, ప్రావ్‌దా పత్రికలు, కాస్ట్రో ప్రచురించేపత్రికలో పడేవార్తలలాగ నమ్మదగినవి. ఖొమెయినీగారు ఉన్నాడే, ఆయనని "శాంతి దూత"గా పూజించని ఇరానీలు ఎందరో ఉండరు కదా !

ఇదీఅమీన్ అర్హతలు మరీ ఉత్కృష్టమయినవి. ఆయనే కదా తన భార్యల గొంతుకలు పిసికి చంపి వాళ్ళ శవాలని రిఫ్రిజిరేటర్‌లలో కుక్కేవాడు ?" అని అడిగాను.

పక్కగదిలోనే ముగ్గురు ఇదీఅమీన్ ప్రతినిధులు కూర్చుని ఉన్నారు. వాళ్ళలో ఒకరిని పిలిపించాము నా ప్రశ్న సంగతి విని చకితుడయ్యాడు. "మా ఇదీఅమీన్ అలాంటివాడు కాడు !" అన్నాడు. "అయినా మా ఉగాండా దేశం పేదదేశం. అక్కడ అన్ని రిఫ్రిజిరేటర్‌లు ఎక్కడ ?"


"పోనీలెండి ! జియా–ఉల్–హక్ సంగతి చూద్దాము," అన్నాను. "ఆయన రాజభవనంలో రిఫ్రిజిరేటర్‌లు ఉంటాయనుకుంటాను !"

జియా ఉల్ హక్ పేరుని ప్రతిపాదించిన వందమంది సంతకాల కాగితం చూశాను. మహజరులో ఇద్దరు ఫీల్డ్ మార్షల్‌లూ, 20మంది జనరల్‌లూ, 30మంది లెఫ్టినెంట్ జనరల్‌లూ, 25 ఎయిర్ మార్షల్‌లూ, ఒక ఎడ్మిరలూ ఉన్నారు. అంతా శాంతికోసం కృషి చేసే మహనుభావులే కదా ! చివర ఒక ఆడ దస్తూరీ కనిపించింది. బెనజీర్ భుట్టో సంతకం అయి ఉంటుందనుకున్నాను

భుట్టో ప్రశాంతంగా అస్తమించే ముందు ఆయన పేరునీ నోబెల్ బహుమతికి ప్రతిపాదించినట్టు నాకు లీలగా గుర్తు. అదిసరేగాని ఆయన కూతురు ఎందుకని జియా–ఉల్–హక్‌కి నోబెల్ బహుమానం ఇవ్వాలనుకుంటున్నట్లు ?

ఇంతలో లండన్ నుంచి ట్రంక్‌కాల్ ఒకటి వచ్చింది. ఎవరి దగ్గిరినుంచో కాదు, బెనజిర్ భుట్టో వద్ద నుంచే !

"ఆ సంతకం మీదేనా ? ఆ ఫీల్డ్



మార్షల్‌లూ, జనరల్‌లతో మీకేమిటి పని ?''
అని అడిగాను.

''పనేమీ లేదనుకోండి – కాని, జియా కి నోబెల్ బహుమతి వస్తే ఆయన స్టాక్‌హోమ్ రావాలి. వస్తే ఆయన పని పట్టించవచ్చు. మన మూడవ ప్రపంచం పాలకుల పని పట్టించాలంటే ఇది ఒక్కటే కదా మార్గం ? ఎన్‌క్రుమా, ఒబోటేలకి ఏమి జరిగిందో తెలుసు కదా ! పిల్లి లేకపోతే ఎలుకలకి సరదా ! '' అని ఆమె జవాబు.

ఆమె సమాధానం బాగానేఉంది కాని నాకు ఒక సందేహం వేసింది.

''మీరు మిలిటరీ చేతులలో చిక్కుకుంటే?''
అని అడిగాను.

''ఫరవాలేదు. మిలిటరీ వాళ్లంతా మా నాన్న మనుషులే. పాకిస్తాన్‌లో, ఇంకా తక్కిన మూడవ ప్రపంచం దేశాలలో అధ్యక్షులు వస్తారు, పోతారు కాని మిలిటరీ జనరల్‌లు ఎక్కడికీ పోరు. అసలు జనరల్‌లు లేకపోతే అధ్యక్షులు ఎలాగ వస్తారు ?''

''బాగానే ఉంది. అంటే, జియా నిజంగానే పాకిస్తాన్ వదిలి స్వీడన్ వెడతారా?'' మా ప్రశ్న.

''నియంతల సంగతి మీకు తెలీదు, శాంతి అంటే వాళ్లకి చాలా ఇష్టం. నోబెల్ బహుమతి అంటే మరీను. అది వస్తుందంటే ఏమయినా చేస్తారు, కొనుక్కోవటానికి కూడా సిద్ధమే !''


''ఇదేమిటి ? నోబెల్ బహుమతులు అమ్మకానికి ఉంటాయా ?'' అని నేను అడిగాను

''అమ్మకం అంటే డబ్బుకికాదు. మార్చుకోవచ్చు. అంటే జియాకి మీరు నోబెల్ బహుమతి ఇస్తే ఆయన మీకు జిన్నా బహుమతి ఇస్తాడు. అంతేకాదు, తన మిత్ర దేశం భారత్‌కి చెప్పి మీకు నెహ్రూ బహుమతి ఇప్పించగలడు. ఈ అంతర్జాతీయ బహుమతులు అంతేకదా ? అంతా వినిమయమే ! మీరు నా వీపు గోకితే నేను మీ వీపు గోకుతాను ఆ మాటకొస్తే శాంతి బహుమతికి ఒక నియంతకన్నా అర్హుడెవడు ? మీ దేశంలో ఎమర్జెన్సీలో ఎంత శాంతిగా ఉండేది !''

''ఓహో ! అత్యవసర పరిస్థితి నోబెల్ బహుమతికి ఒక అర్హతా !'' అన్నాను. అవతల పక్క ఫోను పెట్టేశారు

అప్పుడే స్వీడన్‌లో భారత రాయబారి వద్ద నుంచి ఫోన్ వచ్చింది. ఆయన బాగా కంగారు పడుతున్నాడు ''కొత్త ఢిల్లీనుంచి నామినేషన్ వచ్చింది. దానిమీద ప్రముఖులందరూ సంతకాలు పెట్టేశారు. వ్యవధి ఉందా దానిని నమోదు చెయ్యటానికి ?'' అని అడిగాడు ఆయన.

''లాభంలేదు. మా ఎంపిక అయిపోయింది!'' అని చెప్పాను. ''ముందే చెప్పి ఉండాలి మీరు ! మీకు ఇష్టంలేని వాళ్లని వదిలించుకోవటానికి ఇంకేదయినా ఉపాయాలు వెతుక్కోండి ..''★



వ్యక్తిగతం



బర్మింగ్‌హామ్‌లోని భారత దౌత్య కార్యాలయంలో దౌత్యాధికారిగా పని చేస్తున్న శ్రీ రవీంద్ర హరేశ్వర్ మాత్రే (48)ని కాశ్మీర్ విమోచన సేన సభ్యులుగా చెప్పుకుంటున్న అక్కడి ఉగ్రవాదులు కొందరు అపహరించుకుపోయి దారుణంగా హత్య చేశారు. ఈ సంఘటనవల్ల ఉగ్రవాదులపట్ల ఉదాసీనంగా ఉండటం ఎంత అనర్థదాయకమో భారత ప్రభుత్వం గ్రహించింది ...



భారతదేశంలో జరిగే ఢిల్లీరా చదరంగం పోటీలలో పాలుగొనడానికి వచ్చిన ప్రపంచ వనితా చదరంగం 'ఛాంపియన్' మాయా చిబుర్‌డోనిడ్జె. ఈమె వయస్సు 21 మాత్రమే. సోవియెట్ యూనియన్‌కి చెందిన ఈమె తాతగారు గుఫెల్‌డ్ కూడా గొప్ప చదరంగం ఆటగాడే..



ఇటీవలే కొత్త ఢిల్లీలో తాన్సేన్ సంగీతోత్సవాలలో పాలుగొన్న షెహనాయి విద్వాంసుడు ఉస్తాద్ బిసిమిల్లా ఖాన్...



లండన్ మెట్రోపాలిటన్ పోలీస్ ఫోర్స్‌లో సార్జెంట్‌గా చేరి ఇన్‌స్పెక్టర్ అయిన మొట్టమొదటి ఆసియావాసి, భారతీయుడు శ్రీ గుర్దయాల్ సింగ్ భమ్‌రా. ఈయన వయస్సు 40 సంవత్సరాలు, ఒక క్లిష్టమైన హత్యా నేరాన్ని ఆరాతీయడంలో చూపిన ప్రజ్ఞకి ఈయన అక్కడి పోలీస్ కమీషనర్ ప్రశంసలు అందుకున్నారు. శ్రీ భమ్‌రాకి హిందీ, పంజాబీ, ఉర్దూ, ఇంగ్లీషు భాషలు బాగా వచ్చు...

వారఫలం

9-3-1984 శుక్రవారం మొదలు 15-3-1984 గురువారం వరకు

♈ **మేషం:** వెనుక ముందులు ఆలోచించి కార్యరంగానికి దిగవలసిన వారం. మీకు గల అధికారం జారిపోయిందని గాని, అనవసరంగా యిబ్బంది లొచ్చాయని గాని, వ్యాపార మూలకంగా చిక్కులు లభ్యమయినవని గాని బాధ పడకండి స్త్రీలకు సర్వత్రా దిగ్విజయం.

♉ **వృషభం.** ఒకానొక వ్యవహారం సులభసుందరంగా నెరవేర గల అవకాశాలున్నాయి. వాహన సౌఖ్యం చేకూరుటకు అవకాశ మున్నది. చాలమందికి విలువ గల వస్తు సేకరణకు అనుకూల వారం వ్యాపార విస్తరణకు అనుకూల దినం. ఆరోగ్య లోపం కొంచెం విషయంలో చెప్పదగిన అంశం స్త్రీలకు. ధన లబ్ధి, సుఖానందం లభ్యం.

♊ **మిధునం:** ఎన్నో విధాల ఎన్నో రంగాలముఖ్యంగా కుటుంబ రంగాన యిబ్బందులు ఎదురయినవి గదా! ఇక నుండి గ్రహానుకూలత చేకూర నున్నది ఉద్యోగం కొరకు చేసిన యత్నాలు సత్ఫల దాయకాలే అవకాశ వాదులను మాత్రం దాపునకు రానీయకండి. స్త్రీలకు: శ్రద్ధాభక్తులతో యత్న కార్యం సాధిస్తారు.

♋ **కర్కాటకం:** నూతనాంశాలు గ్రహిస్తారు. నూతన మిత్రులు దాపునకు రాగలరు వ్యాపార విస్తరణ యత్నాలు కొనసాగించుకో గలుగుతారు. అయిహోజు యందు అభివృద్ధి చేకూర గల వారమే గ్రహించండి. నూతన వ్యాపారం చేపట్టాలంటె అనుకూల వారమే. స్త్రీలకు కుటుంబానందం, చుట్టాల వలన మేలు కనిపిస్తుంది

♌ **సింహం:** ఉద్యోగాభివృద్ధి నిగోర్చి మీరు చేసిన యత్నాలు ఫలితానికి రానున్నవి. అవసరాలకు సరిపడు ధనం చేతి కందుతుంది. మీ మూలంగా మిత్రులు లాభం పొందగలుగుతారు స్త్రీలకు ఒకానొక వ్యవహారంలో విజయం లభ్యం. సాధింపరానిదనుకొన్న వ్యవహారం సుసాధ్యమవుతుంది.

♍ **కన్య:** అన్ని విధాలా మేలు చేకూర గలవారం. విద్యాభివృద్ధికి మీరు గావించే యత్నాలు సాధ్యమయి, ధన విషయంగా మీకు మేలు చేకూరు తుంది. ఉద్యోగం పోయిందని గాని, అభివృద్ధి కనిపించలేదని గాని బాధ పడటం చెప్పదగిన అంశం. అలా అనుకోవటం ఏమంత న్యాయం? స్త్రీలకు ధనాదాయం, అప్రయత్నంగా లభ్యం కాగలదు. దూర బంధు మిత్రులు హటాత్తుగా గృహం చేర నున్నారు. గ్రహించాలి.

♎ **తుల:** దేవాదాయ ధర్మాదాయ శాఖలయందు అనుభవమున్న వారికి మేలు చేకూరుతుంది. రాజకీయ వాదులకు చికాకు సంభవమని గ్రహించాలి. వ్యాపారం సుకరంగా నెరవేర గలదని గ్రహించటం కూడా న్యాయమే. నిశ్చయంగా అన్ని విధాలా మేలే. స్త్రీలకు: ఉద్యోగ లబ్ధి, ధనలబ్ధి, సంభవం.

♏ **వృశ్చికం:** అధికార పతనం గ్రహచార మూలకమని గ్రహించాలి. వ్యక్తి పరంగా సందేహించటం న్యాయం గాదు. మీ ప్రతిభకు ఈ వారం పరీక్ష సమయం గ్రహించాలి. క్రయ విక్రయాలలో కూడ ఏదో అంతరాయం కనిపిస్తుంది స్త్రీలకు: అభివృద్ధి వృత్తి యందు, ఉద్యోగ వృద్ధి చేకూరుతుంది నూతన వ్యవహారాలలో జోక్యం సంభవం.

♐ **ధనుస్సు** ధన లబ్ధి, యత్న కార్య సిద్ధి, నూతనాంశాలందు ప్రసిద్ధి చేకూరుట, సంఘ సేవా పరాయణత్వం, సానుకూలం కాగల వారం పరుల మీ సహాయానికి ఉదార గుణాన్ని యితరులు ప్రశంసించటం సాధ్యం. స్త్రీలకు. నూతనాంశాలు గ్రహిస్తారు. నూతన మిత్రుల సంపర్కం, అప్రయత్న ఆదాయం సంభవించే వారం


♑ **మకరం:** అవకాశవాదులను దాపునకు రానీయకండి. ఆశించిన పనులు నిర్విఘ్నంగా జరుగుటకు అంతరాయం రాకుండా చూచుకోండి. వస్తు వాహన సౌకర్యం, సుఖానందానికి లోటు రాని వారం. స్త్రీలకు ధనాదాయం, ప్రతిభ రాణించటం, ఉద్యోగంలో పెంపు సమకూరుతుంది

♒ **కుంభం.** శక్తి వంచన లేకుండా ప్రయత్నించండి. ఒకానొక విషయంలో మీకు మేలు చేకూరుతుంది. మీతో అన్ని విధాలా సహకరించ గల మిత్రులు చేరుతారు. మీ వ్యవహార జ్ఞానం వాళ్లు రకాలా భాసిస్తుంది. గ్రహించాలి. స్త్రీలకు. కోపం అధికం కావటం, మతిమరపు అతిశయించటం సంభవం.

♓ **మీనం:** చాలమందికి ప్రయాణానుకూలత చెప్పదగిన అంశం. ప్రతిభ రాణించే అవకాశాలుంటాయి. అప్రయత్న ఆదాయమో, 'స్పెక్యులేషన్' ఫలించటమో, చెప్పదగిన అంశం. స్త్రీలకు. వస్తు సేకరణ, సటునా ప్రావీణ్యతకు తగిన పారితోషికం లభించటం గ్రహింప దగిన అంశాలు. బంధు మిత్ర సమాగమం సంభవించ గల వారం

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి•

ఒకమారు ఉపయోగించారంటే బిజ్ మీరు మరిమరి కొనే పని వుండదు ఇహ మీకు.



ఎందుకంటూరా?

సూపర్ బిజ్‌లోని ప్రత్యేకమైన ఫార్ముల్లా అదనంగా శక్తివంతమైన ఒక డిటర్జెంట్ కల్గి వున్నది. ఇది జిడ్డు-జిగట, మచ్చలు-మరకలు, మురికి-మైలను చిటికెలో తొలగించేస్తుంది. తళతళలాడే మెరుపు ఇస్తుంది. మరి అందులోనే వుంది—సాధారణ తోమే పౌడర్లలో లేని సూపర్ బిజ్ ఉత్కృష్టత. సూపర్ బిజ్‌లోని ప్రత్యేకమైన డిటర్జెంట్ త్వరగా నురుగు నిస్తుంది. కనుక మీరు త్వరగా, చక్కగా శుభ్రం చేసుకోగలరు. అందుకే ఎంతో ఎక్కువ జిడ్డు అయినవి ఏవి శుభ్రం చేయాలన్నా సరే, చౌక తోమే పౌడర్ల కన్నా దీనిని ఎంతో తక్కువగా ఉపయోగించుకోవచ్చు.

అందుచేతే మీరు బిజ్ వాడి నిజంగా ఎంతో ఆదా చేసుకోవచ్చు.

మేము చెప్పాముగా మరి....ఒకమారు ఉపయోగించారంటే బిజ్ మీరు మరి మరి కొనే పని వుండదు ఇహ మీకు. ఎందుకంటే....



కాస్త బిజ్ ఎంతో ఎక్కువ తోముతుంది.

గోద్రెజ్ ఉత్పాదన

CASGS-162-254 TEL



చిన్నారి వేణువులోంచి వెలువడిన నాదం పెద్దదై... ఇంకా పెద్దదై... దిగంతాలను తాకి అక్కడ ముక్కలై... ఆకాశమంతా వ్యాపించింది. తెల్లారుఝామున భూపాళరాగంలో ప్రపంచమంతా స్నానం చేస్తోంది. ఫ్లూటుమీద పరధ్యానంగా కదులుతున్నాయి వేణు వేళ్ళు. కళ్ళు తూర్పున ధగధగా మెరుస్తున్న శుక్ర గ్రహాన్ని చూస్తున్నాయి. ఆ వేగుచుక్క కాంతిని కరిగించేయడానికి చూస్తున్నాయి బంగారు రంగు సూర్యుడి కిరణాలు.

రోజూ అనుకొంటాడు వేణు ఈ క్షణం ఇలా ఉండిపోతే బాగుండునని! కాని గడియారంలో ముళ్ళు ఆగిపోవు... సూర్యుడు ఉదయించక మానడు...వేగుచుక్క మాయమవక మానదు . పాల వ్యాను భీకరంగా గర్జించుతూ రాకమానదు.

'భోంయి' మన్న పెద్ద శబ్దంతో ఉలిక్కిపడ్డాడు వేణు. వీధివీధంతనూ నిద్రలోంచి లేపేస్తూ పెద్ద శబ్దంతో వీధిచివరకొళ్ళి ఆగింది పాలవ్యాను. పూలపాన్పుమీంచి రాతినేలమీదికి

వినిపించని రాగాలు

అవధానుల విజయలక్ష్మి

పడేసినట్లయింది. వీధంతా కోలాహలం... హడావిడి మొదలు...రొటీన్ జీవితం మొదలు... బండిచక్రం తిరగడం మొదలు. మెషిన్‌లో ఇరుసు తిరగడం మొదలు... మనుష్యుల మనస్సులో కోరికలు నిద్రలేవడం మొదలు... వీధరుగుమీంచి ఒక్క గెంతు గెంతి ఇంట్లోకి నడిచాడు వేణు. పెరట్లో ఎక్కడో అమ్మ నూతిలోంచి నీళ్ళు తోడుతున్న చప్పుడు... ఇంకా నిద్రలేవని తమ్ముళ్ళమీదా చెల్లెళ్ళమీద తిట్లవర్షంతో మేల్కొలుపు!

''ఒక్కొక్కరూ దున్నపోతుల్లా పొద్దుపోయే దాక మంచం దిగకపోతే ఎలాగ్రా? ఒక్కదాన్నే పన్లతో ఎంతకని ఛావనూ! మళ్ళా ఒక్కొక్కరికీ టైముకి అన్నీ అమర్చిపెట్టాలి..''

రోజూ అలవాటయిన మాటలే అయినా ఎందుకో మనసు చివుక్కుమంటుంది.

వంటింట్లో మూలనున్న సీసాలూ, గూట్లోఉన్న డబ్బులూ తీసుకొని భారంగా బయటకు నడిచాడు

వీధివాకిట్లో పెద్దచెల్లి అప్పుడే ముగించిన ముగ్గుని నాల్గువైపుల్నుంచి పరికించి చూస్తోంది.

పాలసీసాల్తో బయటకు నడవబోయిన వేణు చప్పున ఏదో గుర్తొచ్చినట్లు ఆగిపోయాడు.

''ఏమ్మా రాధా...ఇంటర్ ఫస్ట్‌క్లాసులో పాసయ్యావు కదా! ఏం చదువుదామనుకొంటున్నావు?''

''నాన్న కాలేజిలో జాయిన్ చేసినప్పటి సంగతి కదన్నయ్యా'' అంది నిర్లిప్తంగా ముగ్గుకేసి చూస్తూ.

''బియ్యే లిటరేచర్ చదవకూడదూ?... లేకపోతే సంగీతంలో డిగ్రీ చెయ్యకూడదూ?'' ఆసక్తిగా అడిగాడు.

అదోలా నవ్వింది రాధ.

''ఎందుకన్నయ్యా బియ్యే లిటరేచర్లూ... సంగీతాలూనూ? గుమాస్తా ఉద్యోగాలుకూడా రావు. టైపూ, షార్టుహాండులో జాయినయ్యానుగా అవి నేర్చుకొంటూనే ప్రైవేటుగా బీకాంకి కట్టేద్దామని చూస్తున్నాను. మూడేళ్ళు మెల్లిగా కష్టపడితే ఏ బ్యాంకులోనో ఉద్యోగం సంపాదించేసుకోవచ్చు అప్పుడింక నాన్న రోజూ నా పెళ్ళి గురించి బాధపడిపోనక్కర్లేదు ఏమంటావన్నయ్యా?''

వేణు మనస్సంతా చేదు మందు తిన్నట్లయింది

''ఇంత వ్యాపార దృష్టితో ఆలోచించడం ఎప్పుడు నేర్చుకున్నావమ్మా? నీ భావుకత్వం. నీ తియ్యటి గొంతూ అన్నీ వేస్టేనా?''

ఫక్కుమని నవ్వింది రాధ

''మన బతుకులే వేస్టు! ఇంక గొంతుల దాకా ఎందుకన్నయ్యా!'' అంటూనే ఇంట్లోకి తుర్రుమంది.

వీపున ఛెళ్ళున చరిచినట్లయింది వేణుకి.

''ఇంత పిల్లకి అప్పుడే ఎన్నిమాటలు!'' ఆశ్చర్యపోయాడు వేణు. భారంగా వీధిలోకి నడిచాడు

అప్పటికే చాలమంది క్యూలో నిల్చొన్నారు. ఇంకా చాలమంది పాలెక్కడ అయిపోతాయేమోనని ఉరుకులూ, పరుగులూ పెడుతున్నారు.

ఉరుకులు ... పరుగులు .. వ్యాపారం . లాభం ... నష్టం ... స్వార్థం .. ఈ రోజుని రొటీన్‌గా గడిపేసుకోవాలన్న తాపత్రయం ..

ఈ మనుష్యుల హృదయాల్లో రాగంలేదు. ఉన్నది కేవలం ఒక యంత్రం ... ఒక రూపాయి నోటు. ఒక కోరిక ... ఒక అసంతృప్తి వీచిక.. అంతే! క్యూలో ఆఖరివాడు వేణు. సాధారణంగా రోజూ ఆఖరివాడుగానే ఉంటాడు. ఆఖరివాడైనా అదృష్టంకొద్దీ ఆ రోజు పాలు దొరికాయి. లేకపోతే అమ్మచేత మళ్ళా చివాట్లు. అవతల వీధి గేదెలవాడి దగ్గరికి పరుగు --

పాలు తెచ్చి వంటింట్లో పెట్టేసరికి అమ్మ కర్రల పొయ్యితో కుస్తీపడుతోంది. తడిసిన కర్రలతో వంటిల్లంతా పొగ ... అమ్మ కళ్ళలో ఎరుపు జీరలు.

''ఏమండోయ్ ... ఇదిగో మిమ్మల్నే ... నిద్రలేస్తారా? అయిదున్నరవుతోంది. మళ్ళా ఆరుగంటలకల్లా ట్యూషన్‌కి పోవాలాయె ... ఏమిటో ఖర్మ ఇన్ని తడి కర్రముక్కలు తెచ్చి నా నెత్తిన పడేస్తారు. ఈ పొయ్యి అంటించడంతోనే నా బతుకు తెల్లవారేటట్లుంది. గాస్‌స్టవ్‌లూ, ప్రెషర్ కుక్కర్లూ కొనుక్కొనే భాగ్యం మన కెలాగూ లేదు. ఒక కిరసనాయిల్ స్టవ్వయినా వాడుకొనే రాత నా మొహాన్న లేదు.'' అమ్మ గొంతులో కర్కశత్వం.. రోషం... నిస్సహాయత్వం.

''తడి కర్రలు తెచ్చి నీ నెత్తిన పడేయడం నాకు మాత్రం సరదాటే? నీ ఖర్మకొద్దీ బడి పంతుల్ని కట్టుకున్నావ్. . నాలుగుట్యూషన్లతో, పగలల్లా స్కూల్లో చాకిరీతో నీకు గాస్‌పొయ్యలే కొనిపెట్టనా? ప్రెషర్‌కుక్కర్లే కొనిపెట్టనా? హాయిగా ఏ ఆఫీసర్నో కట్టుకోలేకపోయావా? కాలుమీద కాలేసుకు కూర్చొనే దానివి కదా?''

నాన్న గొంతులో కోపం, దైన్యం, అలసట.

''పెళ్ళయి ఇరవైఏళ్ళు దాటుతుంటే ఇప్పుడా విసుర్లన్నీ ఎందుకూ... ఖర్మ... నా రాతింతే!''

అమ్మకంట్లో నీరు .పొగవల్లో . దుఃఖం వల్లో ...

చేతిలో పళ్ళపొడి వేసుకొని నూతిగట్టు దగ్గరికి నడిచాడు వేణు. మామిడిచెట్టు మీద కాకులన్నీ కోలాహలంగా ఎగురుతున్నాయి. జామచెట్టుమీద పిచుకలు కిచకిచలాడుతున్నాయి. . తానో పిచ్చికో, కాకో అయితే?

ఊహూ అవదు... మనిషిగానే పుట్టాడు. మనిషిగానే పెరుగుతున్నా మనిషిగానే ఛస్తాడు.

అప్పుడే విచ్చుకొంటున్న వెలుగురేఖల్లో పాతబడిన పెంకులు ఇంకా నల్లగా కనిపిస్తున్నాయి. మధ్య తరగతి బతుక్కి ప్రతిబింబంలాగుంది ఆ పాతకాలంనాటి పెంకుటిల్లు.

ఆ పాత పెంకుటిల్లు కూడా లేకపోతే ఈ మహాపట్నంలో... ఇరుకు సందుల్లో... మురిక్కాలువల పక్క చీకటి గదుల్లో... నో ఊహించలేదు.

''ఒరేయ్ వేణూ తొందరగా వచ్చి కాఫీ తీసుకో.. చల్లారిపోతే మళ్ళా వేడిచెయ్యలేను... సంగీతమో అంటూ ఆ కర్రముక్కని గంటల తరబడి పట్టుకు కూర్చోకపోతే కాస్సేపు చదువుకోకూడదూ! ఆ బీకాం గట్టెక్కేదెప్పుడో .. నీకు ఉద్యోగం దొరికేదెప్పుడో ఆ దేముడికే తెలియాలి'' అమ్మ గొంతు వంటింట్లోంచి ఖంగుమంది. మౌనంగా వెళ్ళి కాఫీగ్లాసు అందుకొని మళ్ళా పెరట్లోకొచ్చి నూతిగట్టుమీద కూర్చున్నాడు.

అమ్మ నోట్లోంచి మృదువైన మాటలు విని ఎన్నాళ్ళు... ఊహూ ఎన్నేళ్ళయింది!

అప్పుడెప్పుడో చిన్నప్పుడు... ఎన్నో యుగాల క్రిందట..

''కాఫీ తీసుకోరా వేణుబాబూ'' అని అమ్మ మృదువుగా, ఆప్యాయంగా, తియ్యగా పిలిచేది

అమ్మ పిలుపులోనే ఒక సంగీతం ఉండేది.

ప్రశాంతంగా పన్లు చేసుకొంటున్నప్పుడు నిండు చేతుల గాజుల గలగల్లో.. తన చెయ్యి పట్టుకొని... చెల్లిని చంకలో పెట్టుకొని నడుస్తున్న కాలిమట్టెల మోతలో ...

తమ్ముడికి పాలిస్తూ తీసే సన్నని కూని రాగాల్లో

అన్నిట్లోనూ సంగీతమే.

పన్లతో అస్తమానం పగిలిపోతున్నాయి, బోల్డు ఖర్చని అమ్మ చేతినిండుగా గాజులు వేసుకోడం మానేసి రెండేసి రబ్బరు గాజులు ఎప్పటినుంచి వేసుకొంటోందో గుర్తులేదు.

కాలి మట్టెలు కరిగిపోయి ఎప్పుడు రూపాయినోట్లుగా మారాయో గుర్తులేదు.

అమ్మ గొంతులో కూనిరాగాలు ఆగిపోయి నిష్ఠూరాలు ఎప్పుడు చోటు చేసుకొన్నాయో గుర్తులేదు.

కాని ఇవన్నీ ఒక్క క్షణంలో జరిగినవికావు! కాలచక్రం బరువు కింద క్రమక్రమంగా నలగగా ఏర్పడ్డ ఫలితాలు!

కనీసపు ఆనందాల్ని కూడా రూపాయల్తో కొల్చుకొనే స్థితికి దిగజార్చిన పరిస్థితులు!

కాఫీ తాగడం అయిపోయింది.

''అమ్మా గోపీ వాళ్ళింటికి వెళ్తున్నా''

''ఒరేయ్ కంబైన్డ్ స్టడీ అంటూ ఆ గోపీగాడింటికి పరిగెత్తకపోతే ఆ చదువేదో ఇక్కడే చదువుకోకూడదూ? అక్కడికెళ్ళి చదువే వెలగబెడుతున్నావో? పోచికోలు కబుర్లు

వెనుకు కూర్చుంటున్నావో ?'' గదిలోంచి నాన్న గొంతు భారంగా వినిపించింది.

''పరీక్షలయ్యాక మీకే తెలుస్తుంది నాన్నా'' అంటూనే గబగబా వీధిలోకి నడిచాడు.

నిజం తెలిసిననాడు నాన్న ఏమంటాడు ?

కంబైన్డ్ స్టడీ పేరుతో తనూ, గోపీ సంవత్సరం నించి చేస్తున్న పని తెలిసిననాడు ?

కోపంతో చిందులు వేస్తాడా ? దుఃఖంతో కన్నీళ్ళు పెట్టుకొంటాడా ? ఆనందంతో కౌగలించుకొంటాడా ?

వేణు అడుగులు గబగబా పడ్డాయి. కనీసం ఆరు గంటలకైనా ప్రెస్సులో ఉండాలి !

గోపీ ఇంటిముందు ఆగాడు. అప్పటికే గోపీ బయల్దేరడానికి సిద్ధంగా ఉన్నాడు.

''హాయ్ గుడ్‌మార్నింగ్'' గోపీ హుషారుగా అన్నాడు

''వెరీ గుడ్ మార్నింగ్'' వేణు చెయ్యి కలిపాడు.

''లాస్ట్ డే ఫర్ ది ప్రైర్సవ్ జాబ్'' గోపీ వేణుతోబాటు నడుస్తూ అన్నాడు.

''లాస్ట్ డే ఫర్ ది రొటీన్ లైఫ్'' వేణు అలసటగా అన్నాడు

''సంవత్సరం ఎంత త్వరగా గడిచిపోయిందో చూశావా ?''

''అవును మరి అనుకొన్నది చేతికందుతుంటే అలాగే ఉంటుంది'' ఎన్నో మలుపులు తిరిగి ఇద్దరూ ఆ చిన్న ప్రింటింగ్ ప్రెస్‌లోకి ప్రవేశించారు.

భోరుమని పని చేస్తున్న మెషిన్‌ముందు కూర్చున్న వేణు చేతులు యాంత్రికంగా తన పనులు చేసుకుపోతున్నాయి.

ఆలోచనలు మాత్రం ఎక్కడెక్కడో పరిగెడుతున్నాయి

రేపీపాటికి ఏం చేస్తూ ఉంటాడు ?

రొదపెడుతున్న ఈ యంత్రం ముందు మాత్రం ఉండడు !

పెరట్లో ప్రశాంతంగా చెట్టుకింద కూర్చొని.. ఏ వేణునాదంలోనో, వీణానాదంలోనో మునిగి తేలుతూ ...

అది ఏ నాదమైనా ఫర్వాలేదు.

ఈ నిట్టూర్పుల ,మధ్యనించీ, నిరాశల మధ్యనించీ,...ఈ కృత్రిమమైన ప్రపంచం మధ్యనించి తనను తీసి బయటపడేయ గల్గితే చాలు ! ఆ కొన్ని గడియలైనా డబ్బుతో కొనుక్కోలేని అనుభూతి మనస్సుని తాకితేచాలు.

ఈ పార్ట్‌టైం జాబ్‌కి నెలకి ఎనభై చొప్పున పన్నెండు నెలలకు తొమ్మిది వందల అరవై రూపాయిలూ...ఇన్నాళ్ళూ ఆ జీతాన్ని యజమాని దగ్గరే దాచుకొన్నందుకు వడ్డీ నలభై రూపాయిలూ మొత్తం వెయ్యి రూపాయలవుతాయి ! ఈ రోజుతో కాంట్రాక్టు పూర్తయింది ! సంవత్సరంబాటు కాపాడుకొన్న రహస్యం రేపటితో బద్దలవుతుంది. ఏడాదిబాటు తాను అలసటనీ, చదువునీ ఆలోచనల్నీ ఫణంగా పెట్టి సంపాదించిన వెయ్యిరూపాయలు చేతికొస్తాయి. తాను కలలో మాత్రమే చూడగలననుకొన్న వస్తువు రేపు తన చేతి కొస్తుంది.

రికార్డ్ ప్లేయర్ ? కావలసిన రికార్డులన్నిటితోసహా !

సరిగ్గా సంవత్సరం క్రితం గోపీ ఈ ఐడియా చెప్పకపోతే తన కల కలగానే మిగిలిపోను. థాంక్యూ గోపీ... థాంక్యూ !

రేపట్నించి...

మనస్సు అలిసిపోయినప్పుడు భానుమతి తియ్యని గొంతులో... మనస్సుపరవశించినప్పుడు, ఘంటసాల కమ్మని గానంలో... ఒంటరితనం మనస్సుని దొలిచినప్పుడు, సైగల్ గొంతు విషాదపు పొరల్లో . మనస్సంతా మొద్దుబారి శూన్యంగా ఉన్నప్పుడు, బిస్మిల్లాఖాన్ శహనాయ్‌లో ... ఆ సంగీతంలోనే తాను మళ్ళా అమ్మ లాలన పొందగలడు !

> ## 'ట్రీ' పార్టీ
>
> ఎలక్షన్ 'సీజన్'లో
> పార్టీ 'ట్రీ' తొడిగిన
> వాగ్దానాల చిగుళ్లు
> పూలై వికసించినప్పుడే
> ప్రజలకి
> ఫలం దక్కినట్టు !!!
>
> — రామసూరి

ఆ సంగీతంలోనే తాను మళ్ళా కల్మషం లేని చిన్ననాటి చెలిమి రుచిచూడగలడు !

ఆ సంగీతంలోనే తాను కన్నీటిని తుడిచే చేతి స్పర్శని పొందగలడు ? సూర్యుడి కిరణాలు చురుక్కుమంటున్నప్పుడు వేణు ఇంట్లో కడుగు పెట్టాడు ఆనందంలో తేలిపోతూ !

జేబులో ఉన్న వెయ్యి రూపాయల చెక్కూ చేతికి ఎంతో మృదువుగా తగులుతోంది !

ఇంట్లో కడుగుపెట్టబోయేసరికి నాన్న గుమ్మం దిగుతున్నాడు.

''స్కూలుకేనా నాన్నా సైకిలేసుకెళ్ళకూడదూ ?'' జాలిగా చూస్తూ అడిగాడు.

''అక్కర్లేదులేరా... నడవడానికే కాళ్ళు అలవాటు పడిపోయాయి. ఆ వెధవ సైకిలు ఏ క్షణంలో పంక్చరవుతుందో తెలియదు. ఏ క్షణంలో చైను ఊడుతుందో తెలియదు. ఏదో ఒక రోజు అమ్మేస్తే ఆ నాలుగు డబ్బులూ మరే అవసరానికైనా పనికొస్తాయి.'' భారంగా నడిచి వెళ్ళిపోతున్న నాన్నవైపు దీనంగా చూశాడు. చక్కని సంగీతంలో ఎక్కడో చిన్న అపశృతి !

ఇంట్లోకడుగు పెడుతూనే అమ్మగొంత గట్టిగా వినిపిస్తోంది. చెల్లిమీద కేకలు !

''ఒసే ఆడపిల్లవి .. పైపూ షార్లు హొండంటూ వీధిలోకి పరిగెడితే ఎలాగే ? ఎన్ని పనులకి నేనొక్కర్తెనూ చావనూ ! ఏడున్నర లోపున కాఫీలూ, వంటలూ, స్నానాలూ... ఒక్కర్తెనూ ఎంతకని చేసుకోనే ? ఇవాళ మీ నాన్న కూరలేకుండా ఉత్త మజ్జిగ అన్నమే తిని వెళ్ళారు. మళ్ళా సాయంత్రం అయిదు దాకా రారాయె !''

''ఏం చెయ్యనమ్మా . ఆ టైప్ ఇన్‌స్టిట్యూట్‌వాడు ఎంత బతిమాలినా పొద్దున్న తప్పమరెప్పుడూ ఖాళీలేదని చెప్పేశాడు పోన్లేమ్మా. అయిదారు నెలలే ఆ తర్వాత నీకేం బాధుండదు''

''ఏమిటోనే తల్లీ. . ఆ వేణుగాడిమీదే ఆశలన్నీ పెట్టుకొన్నాను. వాడు కాస్త చేతికి అందొస్తే కాస్త భారం తగ్గుతుంది. వీడేమో ఎప్పుడూ పుస్తకం పట్టుకొన్నట్లే కనిపించడు. ఎప్పుడు పాసవుతాడో ఎప్పుడు ఉద్యోగం వస్తుందో !'' అమ్మ గొంతు నీరసంగా వినిపించింది

''అన్నయ్య గురించి నువ్వెందుకు బెంగపెట్టుకుంటావమ్మా ! అన్నయ్యెప్పుడైనా ఫేలయ్యాడా ? అయినా నేను మరో ఏడెనిమిది నెలల్లో టైపింగ్ లోయరు పాసయిపోతానుగా ! ఎక్కడైనా చిన్న ఉద్యోగం సంపాదించేసుకొంటే కొన్ని వస్తువులు మెల్లమెల్లగా కొనుక్కోవచ్చు. నాన్నగారికో సైకిలూ, నీకో ప్రెషర్‌కుక్కరూ, గాస్‌స్టవ్వూ. ఇవన్నీ మెల్లమెల్లగా కొనేసుకుంటే కొన్ని బాధలు తగ్గుతాయి'' చెల్లి గొంతులో ఆశ తళుక్కుమంది.

స్వేచ్ఛగా ఆకాశంలో ఎగురుతున్న గాలిపటం దారం తెంపేసినట్లయింది ! నీరసంగా అరుగుమీదే కూలబడిపోయాడు.

''ఏమిటోనే తల్లీ ఆఖరికి ఆడపిల్ల సంపాదనే తినవలసి వచ్చేట్లుంది'' లోపల్నించి అమ్మ మాటలు నీరసంగా వినిపించాయి.

మనస్సులో ముల్లు గుచ్చుకొన్నట్లయింది. జేబులో చెక్కు మోయరానంత బరువుగా అనిపిస్తోంది.

ఏదో పనిమీద బయటికొచ్చిన అమ్మ —

''నువ్వెప్పుడొచ్చావురా ? , ఇవాళ కాలేజి లేదేమిటి ? అక్కడే కూర్చుండిపోయావు ?'' ఆశ్చర్యంగా అడిగింది.

''ఇవాళ సెలవమ్మా .. రేపు ఉగాదికదా ! రెండురోజులు సెలవిచ్చేశారు'' అప్రయత్నంగా అబద్ధమాడేశాడు.

అమ్మ లోపలికెళ్ళిపోయింది. వేణు అరుగుమీదే కూర్చున్నాడు.

సాయంత్రం దాక అలా కూర్చొనే ఉన్నాడు ...

సాయంత్రం నాలుగయింది.

అనుకొన్న ప్రోగ్రాం ప్రకారం ఈ టైమ్‌కి బజార్లో ఉండాలి ! నిన్ననే షాపువాడికి ఆర్డరిచ్చేశాడు ఏయే రికార్డులు కావాలో.

రేపు ఉగాదినాడు తెల్లవారుతూనే అందర్నీ ఆశ్చర్యపరచాలి ! బిస్మిల్లాఖాన్ సన్నాయితో ఇంట్లో అందరికీ మేల్కొపులు పాడాలి ! అందరూ ఆశ్చర్యానందాలతో లేచి ఉక్కిరి బిక్కిరవుతుండగా అసలు రహస్యం అందరికీ చెప్పేయాలి. ఈ ఏడాదిపాటు తాను పడ్డ శ్రమ ... కన్న కలలూ ... అన్నీనూ.

ఆ తర్వాత ఇంటిల్లిపాదీ లేచి పన్లు చేసుకొంటున్నప్పుడు ఘంటసాల భక్తి గీతాలు.

అందరూ భోజనాలు చేసి మధ్యాహ్నం నడుములు వాల్చినప్పుడు ఈమని శంకరశాస్త్రి వీణ.

ఇవి ఎన్నాళ్ళనించో తనుకన్న రంగుల కలలు!

కాని ఆ రంగులన్నీ ఇప్పుడు కరిగిపోతున్నట్టు అనిపిస్తున్నాయి !

గాలిలో తేలిపోయే సన్నాయి వాద్యపు మాధుర్యాన్ని అమ్మ గొంతులోని నిషూ్ర్రత్వం మింగేస్తుందేమో ?

నాన్న గొంతులోని నీరసంతో ఘంటసాల గొంతులోని గంభీరత్వం కరిగిపోతుందేమో !

చెల్లెలు గొంతులోని చేదు భానుమతి గొంతులోని తియ్యదనాన్ని విరిచేస్తుందేమో ? దరిద్రదేవత చేసే వికటాట్టహాసం ముందు .. సరస్వతీదేవి సంగీతం వినపడదేమో ?

అవును ! కడుపు నిండినచోట వేణువు ! కడుపు నిండనిచోట అదో కర్రముక్క !

ఏదో నిశ్చయానికొచ్చినట్లు లేచి వేణు అరుగు దిగాడు.

అవును ! ఉగాదినాడు పొద్దున్నే అందర్నీ ఆశ్చర్యపరుస్తాడు... తప్పదు !

''అమ్మా ! నేను గోపీ ఇంటికెళ్తున్నాను... రాత్రి ఇంటికి రాను... రాత్రంతా అక్కడే చదువుకొంటాను. రేపు తెల్లారుఝామునే వస్తాను.''

అతని కాళ్ళు ఉత్సాహంగా బజారువైపు నడిచాయి.

* * *

ఉగాదినాడు ఉదయాన్నే సైకిల్ బెల్లు టింగ్ టింగ్ మనిపించాడు ఇంటిముందు. వేణు.

అమ్మొచ్చి తలుపు తీసింది.

''అమ్మోయ్... అమ్మా... తొందరగా వెళ్ళి ఇంట్లో అందర్నీ లేపు... మీ కందరికీ ఒక ఆశ్చర్యం.''

అమ్మ లేపనవసరంలేకుండానే ఇంటిల్లిపాదీ వచ్చేరు.

''నాన్నా చూశారా ఈ కొత్త సైకిలు ? బాగుందా ? ఇది మీకు అయిదు వందలయింది. అమ్మా ఇది ప్రెషర్ కుక్కరు, ఇది నూతన్ స్టవ్వు ఈ రెండూ నీకు...ఇదిగో ఈ పాకెట్‌లో ఉన్న పుస్తకాలన్నీ తమ్ముళ్ళకీ చెల్లాయిలకి. టెక్స్టు పుస్తకాల్లేక రోజూ వీళ్ళనీ, వాళ్ళనీ అడిగి ఇబ్బంది పడుతున్నారు కదా ! రాధీ... ఈ గాజుల ప్యాకెట్టు తీసికో. ఇకనించి నువ్వూ, అమ్మా చేతినిండా గాజు లేసుకోవాలి ...'' గడగడా చెప్పేశాడు వేణు.

అందరూ ఆశ్చర్యపోయి చూస్తుండగా అప్పుడు చెప్పేశాడు తను సంవత్సరంనించి చేస్తున్న పని !

* * *

ఆ రోజు...

తెల్లవారు ఝామునే తమ్ముళ్ళు సంబరంగా కొడుతున్న సైకిలు గంటల మోతలో...


మధ్యాహ్నం త్వరగా పనులన్నీ ముగించుకొన్న అమ్మ వత్తులు చేసుకొంటూ తీస్తున్న కూనిరాగాల్లో...

సాయంత్రం పక్కింటి స్నేహితురాల్తో అన్న గురించి గర్వంగా చెప్తూ చెల్లెలు నవ్వుతున్న కిలకిల నవ్వుల్లో...

రాత్రి అట్టే అలిసిపోని నాన్న నిశ్చింతగ కూర్చొని చదువుకొంటున్న భగవద్గీత శ్లోకాల్లో... అన్నిటిల్లోనూ సంగీతమే !

ఆ వినిపించని రాగాల్లో తన్మయుడవుతూ... ఎప్పుడో వినిపించబోయే నిజమైన రాగాల గురించి కలలుకంటూ నిద్రలోకొరిగాడు వేణు. ★

సకల కళాదీప్తి శ్రీకాళహస్తి!





శ్రీకాళహస్తీశుని గుడి ముంగిట ఆలయ ప్రాంగణంలో కానవచ్చే శివ శిల్పం. ఫౌంటెన్‌లో తీర్చి దిద్దారు.


కమనీయమైన పుణ్యక్షేత్రంగా దర్శనీయ చారిత్రిక ప్రదేశంగా విశిష్టమైన స్థానాన్ని ఆక్రమించుకొనివున్న శ్రీకాళహస్తిని గురించి ప్రత్యేకంగా చెప్పవలసిందేమీలేదు. ప్రపంచ ప్రసిద్ధిపొందిన ఈ శైవక్షేత్రం భారతీయ కళావైభవానికి సజీవ చిత్రంగా సాక్షాత్కరిస్తుంది. దేవస్థానం ప్రధాన ద్వారం ముఖస్థానం వద్ద జగజ్జేగీయమానంగా భాసించే కాశీ విశ్వనాథ దేవాలయం కాకతీయుల కళాభిజ్ఞతకు కలికితురాయి. శిల్ప చాతుర్యసిద్ధికి ప్రత్యక్షమైన కళాభారతి. మన సంస్కృతి శోభను దశదిశల వెలిగించే దివ్యజ్యోతి.

విశ్వవిఖ్యాత తిరుపతి సమీపంలో ఉన్న శ్రీకాళహస్తికి నిత్యం వందలాది భక్తులు వస్తూ పోతుంటారు. శ్రీనివాసుడు భోగి కాగా కాళహస్తీశుడు పరమయోగి. వైభవానికి తిరుపతి నిలయమైతే సౌమ్యానికి కాళహస్తి నెలవు వెంకన్నదాబు, దర్పం శివన్నకులేదు. ఈశ్వరయ్య పేదాసాదా జీవితం వెంకటయ్యకు చాలా దూరం. తిరుపతి దర్శించి కాళహస్తిని సందర్శించేవారికి జీవన సరళిలోని విభిన్న దృక్పథాలపట్ల స్థితప్రజ్ఞను ఎలా అలవరచుకోవాలో స్పష్టంగా బోధపడుతుంది. మన సంప్రదాయం మనకు తెలియకుండానే ఈ భక్తి పేరిట కేవలం రక్తిని, ముక్తిని మాత్రమే కాదు శిక్షణను కూడ అందించి యోగ్యమైన జీవితానికి బాటను చూపెడుతున్నది. మనవారి ధార్మికత, ఉదారత, కళా విశిష్టత – ఇలాంటివన్నీకూడ ఇటువంటి సందర్భాలలోనే వెలువడుతూ ఉంటాయనేది నగ్నసత్యం.


కాళహస్తీశుని ఆలయం మనోహరం. జ్ఞాన ప్రసూనతో కూడి సువర్ణముఖి దరిచేరి ధ్యాన నిష్ఠకు సంకేతమైన ఆశ్రమ జీవితాన్ని ఆనాడెప్పుడో కాళహస్తీశుడు గడిపినా, నేటికీ అదే భావం స్ఫురించేలా ఆ ఆలయ దృశ్యం ఎదలో ఆనందతరగల అలరిస్తూ ఉంటుంది. స్పందనలేని మనిషైనా శిష్టకాలంపాటైనా ఆ దృశ్యాన్ని కంటూనే ఆహ్లాదకరమైన అనుభూతికి లోనవుతాడు. పురాతన వైభవానికి ఏ మాత్రమూ తక్కువ కాకుండా ఇటీవలి శిల్ప సంపదను కూడ అక్కడ చూడవచ్చు. కాళహస్తీశుని గుడి ఆవరణలో తీర్చిదిద్దబడిన శివశిల్పం ఉంది. ఇది ఆధునిక కట్టడం. ఫౌంటెన్‌లా రూపొందించినారు. చూపరుల దృష్టిని విశేషంగా ఆకర్షిస్తూ ఉంటుంది.

శ్రీ కాళహస్తీశ్వరుని సమీపంలోనే పంచముఖేశ్వరుడున్నాడు ఈ దేవుడు వెలసిన

శ్రీ కాళహస్తీశుని గోపురం
అపురూపమైన శిల్ప సంపదని చిత్రంలో చూడవచ్చు




అర్ధ నగ్న, పూర్తి నగ్న శిల్పాలతో
కనపడే సారంగధరుని భిక్షాటన దృశ్యం



కైలాసగిరిపై చక్కటి కుడ్య చిత్రాలు ఉన్నాయి. వాటిలో కొన్ని దిగంబర చిత్రాలు శాస్త్ర జ్ఞానాన్ని కూడ ఆపోసన పట్టినట్లు కనిపిస్తాయి. రాతిపై ఇంత చక్కగా ఉలి ఉరవడి జీవం కాళహస్తి పోసుకోవడం గొప్ప విషయమే. దేవుని గాలిగోపురంమీది శిల్పాలు కూడ ఎంతో విలువైన కళాత్మక సోపానాన్ని అధిరోహించి ఉన్నాయనడంలో సందేహం లేదు. చివరి గోపురం వద్ద సారంగధరుని భిక్షాటన దృశ్యం ఉంది. అర్ధనగ్న, పూర్తినగ్న శిల్పాలతో ఆ గోపురం అయిహికాముష్మిక ధర్మసారాన్ని తెలియజేస్తున్నట్లు గోచరిస్తుంది. శిల్పపరమైన పరిణితి కొట్టొచ్చినట్లు భాసిస్తుంది.

భక్త కన్నప్ప వెలిసిన కొండపై నుంచి శ్రీకాళహస్తి పట్టణ వైభవం ద్యోతకమవుతుంది. భక్తుడైన తిన్నని ఆలయం ఎంతో చక్కగా ఉంది. రసవత్తరంగా నిర్మించిన భక్త తిన్నడు ఈశ్వరునికి నేత్రదానం చేసే దృశ్యం మరపురానివిధంగా మనస్సుకుహత్తుకొనిపోతుంది. స్థానిక కొండపై శివకుమారుడైన సుబ్రహ్మణ్యేశ్వరుని దేవళం కూడా ఉన్నది. కట్టడాలు, శిల్ప పరమైన నిర్మాణాలు ఆ దేవాలయానికి ఎంతో వన్నెను తెస్తూ కళాసక్తులగా రస స్ఫూర్తి నందించే స్థాయికి ఆ గుడిని తీసుకెళతాయి. శంకరముని మఠంలోని మునీశ్వరుని విగ్రహం చోళ, పల్లవ, కాకతీయుల కాలంనాటిదని చెబుతారు. మునీశ్వరుడు శంకరముని యని కొందరు, కాదు భరద్వాజుడని కొందరు అభిప్రాయపడతారు. కాళహస్తిలో ఉన్న వీరభద్రుని ఆలయం, మణికంఠేశ్వరుని నిలయం కూడ కళకు హారతులు పడుతూ ఉంటాయి. ఇలా చెప్పుకొంటూపోతే కాళహస్తిలో మన చారిత్రిక కళాత్మక వైభవాన్ని చాటిచెప్పే



శ్రీ జ్ఞానప్రసూనా, శ్రీకాళహస్తీశుల ఆలయ దృశ్యం

ఎన్నో దర్శనీయ స్థలాలుంటాయి. శివరాత్రి పర్వదినంనాడు శ్రీకాళహస్తి సాక్షాత్తూ కైలాసమేమో అనిపిస్తుంది.

ఇంత చెప్పాక ఒక్క విషయం చెప్పకపోతే వ్యాసానికి సమగ్రత ప్రాప్తించకపోవచ్చు. శ్రీకాళహస్తి కళాదీప్తి అయినా నేడా కాంతి కనిపించడంలేదు. దేవస్థానం ఉద్యోగుల అలసత్వం కావచ్చు, పురావస్తుశాఖవార్.నిర్లక్ష్యం కావచ్చు— కారణం ఎవరైతేనేం ఫలితం మాత్రం శ్రీకాళహస్తిని దైన్యస్థితిలో చూడవలసి వస్తోంది. కాశీ విశ్వనాథాలయం పడిపోయే దశకొచ్చినా పట్టించుకోకపోవడం, శంకరముని మఠాన్ని చెత్తచెదారాలపాలు చేయడం, ఎన్నో సిమెంట్ కట్టడాలను మరమ్మత్తులు లేకుండా వదలివేయడం, ఎన్నో ఉత్సవ విగ్రహాలు అంగవైకల్యం చెంది ఉండడం—ఇలాంటివి భరించడం కష్టం. ఈ కళా సామ్రాజ్ఞి కాళహస్తిని పునరుద్ధరించి పరిరక్షించుకోగలిగితే విశ్వజనీన సందర్శన యాత్రా స్థలంగా శ్రీకాళహస్తి పట్టణం ప్రపంచ ప్రజల మన్ననలను పొందగలదు.

— డా॥ గుమ్మనూరు రమేష్‌బాబు



శ్రీకాళహస్తిలోని కొండపై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయం. పట్టణాన్నీ, సువర్ణముఖి నదినీ చూడవచ్చు



పంచముఖేశ్వరస్వామి ఆలయంలో కైలాసగిరిపై కానవచ్చే కుడ్య చిత్రకళ

సీరియల్

కర్మయోగి

డా॥ కె.వి. కృష్ణకుమారి

(గత సంచిక తరువాయి)

"ఈ రోజు వస్తుందని నాకు తెల్సు. ఎప్పుడో రావల్సిందని కూడా తెల్సు. పరవిద్య మీద వ్యామోహం కన్నా–తల్లి కోరిక తీర్చాలన్న తపన నీలో విశేషంగా వుంది. నా పరంగా అమ్మ పొందిన అసంతృప్తిని కొంతైనా తీర్చాలని నీకూ వుంది. అమ్మ ఆశపడుతోంది...అయితే– గమ్యా –గమ్యాల మధ్యన నువ్వు అలసిపోతున్నావు.

... అమ్మతో చెప్పావా ?–

చిన్నగా నవ్వాడు కృష్ణారావు

"చెప్పాను –"

"... ... ..."

కనీసం పెళ్ళైనా చేసుకోమంది. వంశం నిలబెట్టమంది. ఇటువంటి వంశానికి వారసులు లేకుండా చేసి పాపం మూట కట్టుకోవద్దంది మన ఇద్దరితోనే ఈ వంశం ఆగిపోకూడదుట అనామకమై నాశనమైపోకూడదుట. తళతళ లాడుతూ– అందర్లోనూ– అందర్లోకీ గొప్పగా వుండాలిట ...–"

"... ... ..."

"కర్తవ్యాన్ని విస్మరించకూడదుట–సన్యసించటం మహాపాపం –"

మౌనంగా వింటున్నాడు రామకృష్ణయ్య.

"... ..."

ఏదో చెప్పాలని చెప్పలేక తడబాటుతో తల వంచుకున్నాడు కృష్ణారావు.

"చెప్పు తమ్ముడూ– ఆపేశావెందుకూ?– నేనేదైనా అనుకుంటాననా?– అమ్మేమంటుందో నాకు తెలీదనా ? చెప్పూ –"

"... ఉన్నదే ఇద్దరు కొడుకులు .. – అందులో పెద్దవాడెలాగూ– పెళ్ళాం వుండగానే సన్యసించాడు...కనీసం నువ్వైనా– గృహస్థుగా– నీ ధర్మాలు ఆచరించమంది .. –

వంశం క్షీణించకూడదనీ –

దాన్ని నేనే నిలబెట్టాలనీ–అమ్మ ఆరాటం– ఆశ –"

వింటూ వుండిపోయాడు రామకృష్ణయ్య ఆ రెప్పల చాటున ఎటువంటి భావాలూ కన్పించటం లేదు.

"అన్నయ్యా –"

"వింటున్నాను –"

"ఏం చెయ్యమంటావ్ ?"

"విజ్ఞులడిగే ప్రశ్న కాదిది —"

"నువ్వు పెద్దవాడివి అన్నివిధాలా – "

కృష్ణారావు ఆంతర్యాన్నీ, తపననీ గుర్తించాడు రామకృష్ణయ్య.

"కృష్ణా – మన పూర్వజన్మ పుణ్యంవల్ల ఇద్దరం దాదాపు ఒకే బోటులో ప్రయాణం చెయ్యబోతున్నాం లక్ష్మి నన్నర్థం చేసుకుంది అందుకే వివాహం నాకు బలవంతపు బ్రహ్మచర్యాని అంటగట్టలేదు. ఆ రకంగా నేను అదృష్టవంతుడ్ని. కానీ – లక్ష్మికి అన్యాయం జరుగుతోందని, నా విధి నేను చెయ్యటం లేదనీ అమ్మ నన్ను ద్రోహిగానే చూస్తోంది నాకు తెల్సు బంధువులనబడేవాళ్ళు నన్ను చాటుగానూ – ఎదురుగానూ కూడా తిడుతున్నారు. తెల్సు

అయినా – జీవితానికి పరమార్థమూ, ముఖ్య గమ్యము ఆ భగవంతుడి దయవల్ల తెల్సుకున్నాక ... అసలైన పరమపదం మనసులో పీఠం వేసుకున్న తరువాత సర్వం కృష్ణార్పితమయాక – మనసు ఆ పరమాత్మలో నా ఆత్మ అనంతునిలో ఐక్యమైపోయాక – ఈ తట్టలో ఏముంది కృష్ణా – సర్వం నా కృష్ణుడి పరమయాక – కేవలం – ఎముకల గూడూ, కండరాల ప్రోగులతో యంత్రంలా నిర్జీవిలా తిరిగే – ఈ మనిషికి విలువ ఏముందని ? కృష్ణా ... మనిషిగా విలువ లేకపోయినా మనసునైనా విలువైనదిగా మల్చుకోలేకపోయాననే బాధ ఒక్కొక్కప్పుడుంటుంది .. ఒక్కొక్కప్పుడుండటం లేదు.

కర్తవ్యం మరచి బాధ్యతలు విస్మరించి – కర్మలు చెయ్యక– నా జీవితాన్ని నిష్ఫలమూ, దుర్బలమూ చేసుకుంటున్నానన్న భావన నాకు లేదు. తగలటం లేదు కృష్ణతత్వం వంటబట్టి ఆయన కళ్ళముందు ఆడుకుంటుంటే – హెచ్చరిస్తుంటే – శాసిస్తుంటే – లాలిస్తూ కన్నీరు తుడుస్తుంటే – తను తప్ప వేరే ప్రపంచం లేదని నాకు స్పష్టం చేస్తుంటే – చేతులు జాపి – తనలోకి రమ్మని క్షణ క్షణం నన్ను తొందర చేస్తుంటే – నన్ను పిచ్చివాడ్ని చేస్తుంటే

నిగ్రహించుకోలేకపోతున్నాను కృష్ణా –

నాకింకా ఇహంలో బంధాలున్నాయన్న భ్రమతో ఆత్మవంచన చేసుకోలేకపోతున్నాను.

నా ఆయుష్షు అల్పం. నాకు తెల్సు. ఇంకెంతో కాలం బ్రతకను ఈ నిజం నాకెంత సంతోషాన్నిస్తోందో తెలుసా ? మృత్యువు కోసం మనసెంత వేగిర పడుతోందో తెలుసా ? ఇటువంటి స్థితి రావటం కష్టమంటారు కానీ నాకింత సులభంగా వచ్చేసిందేమిటి ?

కృష్ణా ! జీవుడు భగవదాంశ అందుకే అతను పొందవల్సిందీ జగన్నాథుడ్నే అదీ – విరహంతో, తాపంతో – విడిచి వుండలేనంత ప్రేమను ఆ కృష్ణుడే పెంచుకున్నాడు కృష్ణా ! ఇప్పుడు నేనే స్థితిలో వున్నానో తెలుసా ? ఆ మాధవుడి విరహం భరించలేని స్థితిలో – ఆ జగన్నాథుడ్ని విడిచి క్షణమైనా బ్రతుకలేని స్థితిలో – ఆ నల్లనయ్య లేని అంధకారంలో – అంధుడనై – కేవలం ఒక కీటకంలా బ్రతకలేక– ఆ అఖండ జ్యోతిలోపడి ఈ తుచ్ఛ జీవితాన్ని ఆహుతి చేసుకుని ఆ జ్యోతిలో జ్యోతిగా – ఆత్మలో ఆత్మగా– అనంతంలో అనంతంగా — ఆ కృష్ణుడిలోనే కల్సిపోవాలని .."

రామకృష్ణయ్య శరీరం వశం తప్పుతోంది

శుష్కించిన ఆ శరీరాన్ని అఖండ జ్యోతేదో అలముతున్నట్టుంది కృష్ణారావు కళ్ళు చెమర్చాయి అన్నయ్యని వొళ్ళోకి తీసుకుని ఆపేక్షగా చూసుకున్నాయి


ఆనాడు కృష్ణ చైతన్యుడు పొందిన విరహం ఎటువంటిదో – ఎంతటి బలవత్తరమైనదో ఇప్పుడు స్పష్టంగా తెలుస్తోంది. శ్రీకృష్ణ చైతన్యుని ఉనికి అబద్ధమనే ప్రబుద్ధులు లేకపోలేదు –

జరిగిన కథ—1 : తులసమ్మ కుమారులు రామకృష్ణయ్య, కృష్ణారావు. రామకృష్ణయ్య కృష్ణ భక్తుడు. భార్య కళ్ళలోకూడ ఆయనకు నీలమేఘశ్యాముని దివ్యరూపమే కన్పిస్తుంది. కృష్ణారావుకి సంగీతం అంటే ప్రాణం వీరిద్దరి ప్రవర్తన చూసి తల్లి తులసమ్మ తనువారిపై పెంచుకొన్న ఆశలు తీరవేమో అని భయపడింది.

మరి ఇప్పటి రామకృష్ణయ్య స్థితిని వాళ్ళే కళ్ళారా చూస్తే –

అటువంటి పాత్ర కల్పితమంటారా ? – అనగలరా ?

భగవంతుడు వున్నాడనీ, లేడనీ – వాద ప్రతివాదాలతో – నాస్తికత్వం కూడా బలంగా వేళ్ళు నాటుకుపోతున్న ఈ రోజుల్లో – ఉన్నాడో లేడోననే ఆ జగన్నాధుడి కోసం కన్నీరు పెడుతూ – ఆయన వియోగాన్ని తట్టుకోలేని



దుర్బల స్థితిలో — తన గమ్యం కోసం పరితపించి పోతున్న ఈయన దెంత ధన్యజీవితం –

శ్రీకృష్ణుడి నిజమైన భక్తులలో – రాధ అంశ వుంటుందంటారు. ఆ గోపాలుడి కోసం విరహంతో పరితపిస్తూనే – మోక్షాన్ని మించిన ఉన్నత స్థానాన్ని జేరుకుంటారంటారు. నిజమే–

అడుగడుగునా ప్రాణభయం మనిషిని కృంగదీస్తుంది. మృత్యుభీతితో లక్ష అనుమానాలతో – ఎన్నో సందేహాలతో – నిత్యం చస్తూ – చావలేక బ్రతుకుతూ ఈ నికృష్ట శరీరంమీద మమతా మమకారాలను పెంచుకుని – అర్థరహితంగా, నిరర్ధకంగా స్వార్థాన్నే ఊపిరిగా చేసుకు బ్రతుకుతున్న వారందరి దృష్టిలో – రామకృష్ణయ్య పిచ్చివాడు. ఉన్మాది. బ్రతకటం చేతకానివాడు. సుఖానికి అర్థం తెలియనివాడు –

వాళ్ళ దృష్టిలో కావచ్చు –

కానీ, సర్వ సుఖాలనూ తుచ్ఛంగా – ఈ శరీరాన్ని అల్పంగా, జీవితాన్ని క్షణికంగా భావించి – ఆ జగన్నాథుని సన్నిధిని జేరుకోవాలని – మృత్యువునే ఆహ్వానిస్తూ మృత్యుదేవి దర్శనం కోసం ఆరాటపడుతున్న ఈయన ఎవరికి అర్థమౌతాడు ?...

''కృష్ణ !!!''

కృష్ణారావు ఉలిక్కిపడ్డాడు.

రామకృష్ణయ్య తెలివి తెచ్చుకున్నాడు. ఐనా ఆ కళ్ళలో దైన్యం కన్పిస్తోంది.

''చెప్పన్నయ్యా –''

''...నేను ద్రోహం చేస్తున్నానేమో కృష్ణ –''

ఆయన కళ్ళల్లో నీటి పొరలు మెరుస్తున్నాయి.

అన్నయ్య చెప్పే ద్రోహం అతని దృష్టిలో ఎవరికో చూచాయగా అర్థమైంది.

''ఎవరికి ?...''

తెల్సినా తెలియనట్టడుగుతున్నాడు. అలా అడిగినప్పుడుగానీ – అన్నయ్య అనుకున్నది చెప్పలేదు. ఆ గుండె బరువు తగ్గదు.

''ఇంకెవరికి ? – నీ కృష్ణయ్యకి...''

అన్నయ్యమొహంలో పసితనం కన్పిస్తోంది.

''ఎందుకనుకుంటున్నావలా ?''

''నా స్వార్థంకోసమేనేమో ..''

ఆ పసితనంలో దైవత్వం కన్పిస్తోంది.

''నువ్వు కృష్ణుడికి ద్రోహం చెయ్యటమా? అదీ – నీ స్వార్థంకోసమా ? –''అమాయకంగా తల ఊపాడు రామకృష్ణయ్య.

''లేదా ? – నాకున్న కొద్దిపాటి కాలంలో నేను సాధించాలనుకున్న లక్ష్యం ఏమిటి ? – కేవలం మోక్షం. అది స్వార్థం లదా? మాతృకతీతంగా నేనెక్కడ ఎదిగాను? నా కృష్ణయ్యని నాతోబాటే నాలుగ్గోడలమధ్యా బంధించుతున్నాను. ఆయన ఆటపాటలు చూశాను. రాసక్రీడలు చూశాను. కృష్ణభక్తిలోని మహాత్మ్యన్ని తెల్సుకున్నాను. ఆ దివ్య మురళికి పులకించిపోయాను. ఆ దివ్య మంగళస్వరూపాన్ని నా గుండెల్లోనే దాచుకున్నాను. ఆయన నాకందించిన సందేశాలను అమృత గుళికల్లా నేనే మింగేస్తున్నాను. పదిమందికీ పంచటంలేదు. దైవద్రోహం చేస్తున్నాను.

ఈనాడు నాకు మృత్యుభయంలేదు – అటువంటి స్థితిని ప్రయత్నిస్తే – అందరికీ లేకపోయినా కొందరికైనా కలిగించేవాడినే.

అత్యద్భుతమైన శ్రీకృష్ణ విరహాన్ని నేనే... నేనే తనివితీరా అనుభవిస్తున్నాను...

ఆ నల్లనయ్య నాకు జీవితాన్నిచ్చిందెందుకు?

ఆయన నాకందించింది పదిమందికీ పంచమని కదూ –

ఆయన లీలామృతాన్నీ – అనూహ్యతత్వాన్నీ గుప్తంగా దాచుకోటం ఎంత నేరం – విషయ సుఖాలనితప్ప – ఇంతటి సుఖప్రదమైన భక్తి భావాన్ని గడపదాటనివ్వటంలేదు నేను.''

మరి మాటలు రావటంలేదు.

చెయ్యరాని తప్పు చేసినట్టు కుమిలిపోతున్నాడు రామకృష్ణయ్య.

కృష్ణారావు విచిత్రంగా చూస్తూ వుండిపోయాడు.

శివరాత్రి

శర్వ ! శర్వా ! యంచు గర్వమ్ము విడనాడి
జరుపుచున్నారు జాగరణదీక్ష —
భవ ! భవా ! యంచు నిర్భరనిష్ఠ నెలుగెత్తి
పాడుచున్నారు నీ భద్ర కథలు —
హర ! హరా ! యంచు సుస్థిరభక్తి చలిలోన
మునుగుచున్నార లంబువులలోన —
శివ ! శివా ! యంచు నీ భవనమ్ము చుట్టును
తిరుగుచున్నారు తితిక్షమీర —

పల్లెపల్లెలలోపల పట్టణాల
వాడవాడలలో నుపవాసనియతి
భక్తవర్యులు శివరాత్రి పర్వవేళ
తరుణ శశిమౌళి ! ధాత్రికి తరలిరమ్మ !

— శనగన నరసింహస్వామి

కర్మయోగి

ఇంకెవరైనా అన్నయ్యనీస్థితిలో చూసుంటే తప్పకుండా మతి స్థిమితం లేని వాడనే అనుకుంటారు

రామకృష్ణయ్య కళ్లు వర్షిస్తూనే వున్నాయి

అసలైన జ్ఞానిలా తన కళ్ల ముందు కన్పిస్తుంటే కృష్ణారావు కళ్లలో తడబాటు తొంగి చూసింది.

"అన్నయ్యా — నువ్వు తెలియక అడుగు తున్నావని ఎలా అనుకోను. తెల్సి అడుగుతున్నా వనుకున్నా నీ బాధను అర్థం చేసుకోటానికి నాకు శక్తి సరిపోవటంలేదు నీ స్వార్థాన్ని మాత్రమే నువ్వు చూసుకున్నావా ? ఎప్పుడు ? నీ గురించి నువ్వెప్పుడైనా ఆలోచించుకున్నావా ? స్వార్థపరులు సంపదల కోసం—సమాజంలో పేరు ప్రతిష్టల కోసం— పదిమందిలో మెప్పుకోసం— సన్మానాలకోసం — ఉన్నత పదవుల కోసం — ఐశ్వర్యంకోసం, భార్యాబిడ్డల కోసం, వారి వున్నతికోసం, వారి బాగోగులకోసం, తుచ్ఛమైన ఐహిక బంధాల కోసం, అశాస్వతమైన పేరు ప్రతిష్టలకోసం — విలువైన తమ జీవితాల్నే ఎంతో విలువైన తమ కన్నీటినీ,మూర్ఖత్వంతో ధారపోస్తారు వాళ్లూ స్వార్థపరులు. నీలా — సాటివారి కోసం — కంటి ముందు కన్పించని భగవంతుని కోసం .. ఎంత మంది కన్నీరు పెట్టగలుగుతున్నారు ? ఎంత మంది తమ జన్మను సార్థకం చేసుకుంటున్నారు ?

నీ పూర్వపుణ్యంకొద్దీ—సాధనా రహితంగానే ఇంతటి జ్ఞానం నీ పరమైంది. నిన్నమితంగా ప్రేమించే ఆ కృష్ణుడే దాన్ని నీ పరం చేశాడు. పరమాత్మను తెలుసుకున్న మహానుభావుడివి నీ కర్మలకు నువ్వు కర్తవెలా అవుతావు ? జ్ఞానికీ—భగవంతునికీ మధ్య భేద ముంటుందా ?

భేదమే లేని ఇంతటి యోగం అందరికీ సులభ సాధ్యమౌతుందా ? సర్వం బ్రహ్మమయ మని తెలుసుకున్న బ్రహ్మజ్ఞానివి.

జ్ఞాన స్వరూపమైన యజ్ఞం ఉత్తమోత్తమమైందని ఆ గీతా చార్యుడే చెప్పలేదా ?

మానసికంగా కూడా సన్యాసివైన నువ్వు, భగవత్ సాన్నిధ్యం కోసం, ఆ విరహంలో పడి, ఇంతలా శుష్కించి పోయావే—చివరికి మృత్యువు కూడా పరమాత్మ స్వరూపమేనని తెలుసుకుని—ఆ పరమాత్మలో ఐక్యం అవటానికీ, అతడ్ని త్వరగా చేరుకోటానికీ— చివరికి కన్నీటిని కూడా సద్వినియోగం చేస్తున్న నువ్వా స్వార్థ పరుడివి ?

నిన్నొక పిచ్చివాడిలా చూస్తూ— రాధా కృష్ణుల పవిత్ర అనుబంధాన్ని వ్యభిచారంగా భావించే అజ్ఞానులకోసమా నువ్వు కన్నీరు కారుస్తున్నావు???"

తుడిచినా ఆగటంలేదు కన్నీళ్ళు.

మరింత బేలగా చూశాడు రామకృష్ణయ్య.

"కృష్ణా— అదేరా నా బాధ. ప్రకృతి పురుషులైన— రాధాకృష్ణుల తత్వాన్ని అర్థం చేసుకున్నానని సంతోషించానేగానీ—చాలామందిలో వారిమీదున్న అపోహను శక్తివుండీ తుడపలేక పోయానే... ఈ స్థితిలోకి రాకముందే— నా కోసం నేను బాధపడేకన్నా.. ఇందులో వెయ్యో వంతైనా ఇతరుల కోసం బాధపడుంటే ఎంత బావుండేది—

భగవంతుడే లేడనే వాళ్ళకి— వున్నాడని నిరూపించి వొప్పించగలిగితే ఎంత బావుండేది . వాళ్ళకోసం కన్నీళ్ళు పెడుతున్నాను. చేతకాని వాడిలా..."

ఆదరంగా అన్న తల నిమిరాడు కృష్ణారావు.

"చాలన్నయ్యా—నిన్నూ—నీకృష్ణయ్యనూ— దూషించేవారి గురించి కన్నీరు పెట్టుకుం టున్నావు నువ్వంటుకుంటుందనుకున్న పాప మేదైనా వుంటె అది పవిత్రమైన నీ కన్నీటి తోనే కడుక్కుపోయుంటుంది. . కర్మలననుస రించేకదా బుద్ధులు పుట్టేవి . ఎవరి కర్మలకు ఎవరు కర్తలు ?—"

కృష్ణని వాత్సల్యంగా చూశాడు రామ కృష్ణయ్య

మరో క్షణంలోనే ఆ వాత్సల్యంమీద కన్నీరు పొరలు పొరలుగా మెరిశాయి

". మనసులో నన్ను మించి ఎదిగావు కృష్ణా . అందుకే నన్ను ఓదార్చగలుగు తున్నావు . కృష్ణా నిన్నొక్కటి అడగాలని వుంది. అడగనా ?"

అన్నయ్య చేతిని ఆప్యాయంగా నొక్కాడు కృష్ణారావు.

"చూశావా నేనెంతగా శుష్కించి పోయానో .. నా గుండెకూడా బలహీనమై పోయింది కేవలం మృత్యువు రాకకోసమే తెచ్చి పెట్టినట్టు కొట్టుకుంటోంది... మనసు కృష్ణార్పితమైనా . ఏదో చెయ్యాలని చెయ్యలేక పోయిన ఈ ఎముకలగూడు ఏదో రోజున బూడిదగా మారిపోతుంది. ."

కృష్ణారావు కళ్ళు అన్నయ్య కళ్ళలో దేని కోసమో వెతుకుతున్నాయి.

"అందుకే నా బాధ్యత నీకప్పగిస్తున్నాను కృష్ణా నువ్వు చెయ్యగలవు సమర్థుడివి . . చూడూ — చాలా మందికి రాధా మాధవుల తత్వం తెలియదు తెలియనందువల్ల నష్టమేమిటని నువ్వడగవు. అయినా అలా అడిగిన వాళ్లకు నువ్వు చెప్పాలి. ఆ తత్వాన్ని తెల్సుకుంటే అలౌకికానందం కలుగుతుందని. తెలుసుకోకుండా దూషిస్తే. . ఆ భగవంతుడికి అపకారం జరుగుతుందని రాగద్వేషాలతో నిండి పోయిన ఈ సమాజంలో ప్రేమ మొలకెత్త టానికీ— అమరప్రేమకు అర్థం తెల్సుకోటానికీ— రాధామాధవుల అనుబంధం గురించి తెల్సుకోటం అవసరం కాదా కృష్ణా

కృష్ణా ... కృష్ణ ప్రేమను అందరూ తెల్సుకుని ఆనందించగలిగితే ఎంత బావుంటుంది అంతకుమించిన ధనం, ఐశ్వర్యం మరొకటుం టుందా ? సర్వం కృష్ణమయమన్న భావనను పరిష్టం చెయ్యలేవా కృష్ణా . .—

చేస్తావా ?— నా కోసం చెయ్యగలవా !


కృష్ణా — చేస్తాననవూ —"



సఫారీ వారి కొత్త సూపర్ లగేజ్

గెలాక్సీని ఎంత కష్టపడి శ్రద్ధగా డిజైను చేసారంటే, మరి దాన్లో యిక ఏ కొరతా లేదిక. దీని బకిల్-డౌన్ ఫ్లోటింగ్ ప్లేట్ వలన మీ బట్టలు మడత నలగకుండా అట్టే వుంటాయిక. సఫారీ యొక్క పేరెన్నికగన్న 6 లీవర్ల వాల్ట్ లాక్ దీనికి వున్నదెందుకంటే, పూర్తియైన రక్షణకోసం. ఎంతో వీలైన, వేరుచెయ్యగలిగేలాంటి చక్రాలు. ఏ ఉపరితలంపైనైనా అలా అలా నడిచేస్తాయి. దృఢమైన, తేలికైన దీని ఆకారం ఎలాంటి ఒడుదుడుకులకైనా తట్టుకుంటుంది .. అయితే దీని సంగతి యింతేకాదు, యింకా మరెంతో వుందిక.


గెలాక్సీ యొక్క పొదుపైన ధరను గనక చూసారంటే, మీరిక తెగ ఆశ్చర్యపడి పోతారు మరి! ప్రతి రంగూ మీ మనసును దోచేదే. కొత్తగా చేరిన రంగుల్లో, మెరుపుగల బూడిద రంగు, బాదం రంగు, పుట్టగొడుగుల రంగు, భూమీ, ఆకాశపు రంగూ, ప్రకృతి సహజమైన రంగుల్లోనూ, మరి యివి అనేక ఛాయల్లోనూ ఉన్నాయి. ఇక యివన్నీ అయిదు మనోహరమైన సైజుల్లో 18, 21, 24, 26 మరియు 28.



అద్వితీయమైన బకిల్-డౌన్ ఫ్లోటింగ్ ప్లేట్.



మరింత సురక్షితమైన 6 లీవర్ల వాల్ట్ లాక్.



వీలైన, వేరుచెయ్యగలిగే చక్రాలు.

సఫారీ వారి గెలాక్సీ—మీరు కావాలనుకున్నది safari

ULKA-SIG-1A-84 Tel

తనవల్లే జరగరానిదేదో జరిగిపోయినట్టు — అందుకు నిష్కృతి వుండి తీరాలన్నట్టూ కుమిలి పోతున్నాడు అన్నయ్య.

ఆప్యాయంగా ఆయన చేతినందుకుని తన చేతితో దృఢంగా నొక్కాడు.

రామకృష్ణయ్య కళ్ళలో తృప్తి వెలిగింది.

*　　*　　*

"కృష్ణయ్యా ... ఇదేమిటిరా ... ఏ ఇంట్లోనైనా ఇలా జరుగుతుందా ? ఎంత భక్తులైనా సంసారాలు వొదిలిపెట్టుకుంటారా? కావాలని మొండితనంతో ఇలా క్షీణించిపోతారా ? ఆ మొండితనమేమిటిరా— దేనికోసంరా—కావాలని చావుని కొని తెచ్చుకుంటున్నాడే... ఆ తరువాత ఏం మిగులుతుందిరా ... కృష్ణుడి ధ్యాస తప్ప, లక్ష్మికి జరగబోయే అన్యాయం గురించి ఆలోచించాడా రాముడు...ఆలోచిస్తే ఇలా చేస్తాడా... ఇలా ఐపోతాడా ...—"

కన్నప్రేమ తల్లిని ఉన్మాదిని చేస్తోంది. అది సహజం

కృష్ణారావు చలనంలేనట్టు కూర్చున్నాడు. లక్ష్మి దాదాపు అదే స్థితిలో వుంది.

రాత్రినుంచీ రామకృష్ణయ్య పరిస్థితి ప్రమాదంగానే వుంది. తెలివున్నంతవరకూ డాక్టర్లని తన గదిలోకి రానివ్వలేదు. ఇప్పుడా ఆటంకమేమీ లేదు.

డాక్టర్ పెదవి విరిచాడు.

"పూర్తిగా అశ్రద్ధ చేశారు ... ఈరోజు గడవటం కష్టం."

వచ్చినందుకేవో రెండు ఇంజక్షన్లిచ్చి చేతులు దులుపుకున్నాడు డాక్టర్.

"డాక్టర్‌గారూ ... మళ్ళా ఒకసారొచ్చి వెడితే బావుంటుందేమో —"

తులసమ్మని చూస్తే మనసు చివుక్కుమంది.

దుఃఖాన్ని అతి ప్రయత్నంమీద ఆపుకుంటోందావిడ.

"రావటానికి నాకేం అభ్యంతరంలేదమ్మా.. అయితే వచ్చినందువల్ల లాభం వుండకపోవచ్చు."

దుఃఖం వెన్నంటుతోంది. తిరిగి చూసే ధైర్యంలేదు డాక్టర్‌కి.

రామకృష్ణయ్య చావుబ్రతుకులమీద వున్నాడన్న వార్త క్షణాలమీద ఊరంతా పాకిపోయింది.

ఐశ్వర్యానికీ, మంచిమనసుకీ, మాట మంచితనానికీ, దానధర్మాలకీ పెట్టింది పేరైన ఆ పెద్దింటి గుమ్మం ముందు జనం ఇసకేస్తే రాలకుండా వున్నారు. ఆ ఇంటి పెద్ద వీరరాఘవయ్యగారు ఇల్లు వొదిలి వెళ్ళిపోయాక— మళ్ళా సానుభూతి పేరిట ఇంతమంది రావటం ఇదే.

లక్ష్మి తాలూకు బంధువులూ జేరుకున్నారు.

నట్టిల్లు గందరగోళంగా వుంది.

సానుభూతంతా లక్ష్మి వైపే.

"ముక్కుపచ్చలారాయూ దానికి — ఏం ద్రోహం చేసిందనీ ఇంత శిక్ష ? గడపదాటి బైటకు రావటంగానీ ... ఒక్క పొల్లుమాట అమ్మాయి నోట వినటంగానీ చూశామా, విన్నమా ? ఈవిడ స్థానంలోనే మరొకరుండుంటే — బాగా అయుండేది. నిజానికెంత రాద్ధాంతం అయేదీ, ఎన్నెన్ని గొడవలు లేవదీసే వాళ్ళూ ..."

"అవదుటమ్మా మరి ... ఆడదానికి పసుపూ కుంకుమేగా జీవితం ... అది పోయిందంటే ... నా రాత చూడరాదూ ... చిన్నప్పుడే

ముండమోసిన నాకూ — గుమ్మంలో వున్న మోదుకూ తేడా ఏమైనా వుందా ?''

''ఎలావుంటుందీ — వుండకూడదు. మన సాంప్రదాయం అటువంటిది మరి. ముక్కు మూసుకున్న మునికీ—ముండమోసిన ఆడదానికీ— కోరికలనేవే వుండకూడదు కదా !''

''అయ్యో రాత మన లక్ష్మికి ఆ రాత రాకుండానే కోరికలన్నీ చచ్చాయికదా సాంప్రదాయ బద్ధంగా ఐతే ... ముం ... మొయ్యలేదుగానీ—''

''పాపం పండంటి జీవితం — భళ్ళున పగిలిపోయింది. ఒక అచ్చటా ముచ్చటా — ముద్దూ మురిపెమూ ఏముంది ఇంట్లో ? ఈ కొంపలో ఏమైనా జరిగాయా అని.. ఇరవైలోనే అరవైయేళ్ళదాన్లా ఆ బట్టలూ — బొట్టూ—''

''ఐనా చిరునవ్వూ — ఆ మొహాన కళా తరగలేదండీ... ఆ మొహంలో చూస్తున్నారా?''

''నారాయణ్ణారాయణ. ఎంత ఘోరం. అనుభవించాల్సిన వయసెంతుంది ముందర... ఇంతకీ ఆ పెద్దావిడ్నననాలి. ఈ కొంపలో వంశ పారంపర్యంగా వస్తూన్నదేగా సన్యాసం — వైరాగ్యమూనూ — కొడుకు సంగతి తెల్సుకదా... అసలు పెళ్ళి వద్దంటే వద్దన్నాట్ట.. ఐనాకూడా తగుదునమ్మా అంటూ ఈ పెళ్ళి చేసింది...''

''పాపం ఆ పెద్దావిడమటుకేం జేస్తుందిలే. ఆవిడ కడుపాత్రం ఆవిడదీ. పిల్లాడేమైనా కుంటాడా, గుడ్డాడా— లక్షణంగా వుంటాడు. పోతే భక్తి పాలెక్కువే మరి. ఏదో పెళ్ళి చేస్తేనైనా మనుష్యుల్లో పడతాడనుకుంటుందేగానీ — ఇలా జరుగుతుందని కలగంటుందా ?... పాపం ఆవిడమటుకూ... ఎంత కుళ్ళిపోతోందీ—''

''...ఎంత కుళ్ళితే ఏం లాభంలే—''

ఎవరో చటుక్కున మాట విరిచేశారు.

రామకృష్ణయ్యలో కాస్త కదలికవచ్చిందట.

హాల్లో కలకలం రేగింది.

''ఆఁ... చావు తెలివిలే—''

ఎవరో పుటుక్కున అన్నారు.

కొంతమంది తోసుకుంటూ గుమ్మం ముందుకొచ్చి నిలబడ్డారు.

''నారాయణ... ఎలా వున్నాడో—''

అపస్మారక స్థితి కరిగిపోతున్నట్టుగానే వుంది.

నిశ్చలత్వంలాంటిదేదో చోటు చేసుకుంటోంది.

రెప్పలు కదిలాయి.

కొత్త ఊపిరి నిండుతున్నట్టనిపిస్తోంది.

కృష్ణారావు మొహంలో వెలుగొచ్చింది.

''వదినా—''

గది దగ్గరకు వెళ్ళి పిల్చాడు.

లక్ష్మి పిచ్చిదాన్లా ఎటో చూస్తోంది.

''అన్నయ్య చూస్తున్నట్టున్నాడు...''

లక్ష్మి ఇటు చూట్టంలేదు.

''అమ్మా... అన్నయ్య ఇంకెంతోసేపు మనమధ్యన వుండడమ్మా...''

ఇవేమన పద్యాలు



ఇంద్రలోక మవగ నింద్రజాలమవగ
నింద్ర విద్యలవగ నన్నియొకటె
కలియుగమున నరులు కానరు భ్రమచేత
విశ్వదాభిరామ వినుర వేమ.

కృష్ణారావు గొంతు వొణికింది.

చివ్వున తల తిప్పి చూసింది తులసమ్మ.

కళ్ళనిండుగా నీళ్ళు...

తల దించుకున్నాడు కృష్ణారావు.

''అవునమ్మా...''

అన్నయ్య గదిలోకి వెళ్ళబోతుంటేమేనమామ ఛీత్కారం చేశాడు.

''అందరూ ఎందుకూ నీ వెనకాలా...తులసి తీర్థం తీసకు వెడుతున్నావుగా వెళ్ళూ... మొదట్నుంచీ మీ ఇద్దరిదీ ఒకే మాటా — ఒకే చేతా... అన్నయ్యకి అన్నివిధాలా మద్దతునిచ్చిన అప్పుడివి నువ్వు. చివరిదాకా అతన్తో వుండి — చివరి క్షణాలదాకా తీసుకువచ్చావుగా... ఈ క్షణంలో మరొకరుకూడా ఎందుకూ నీ వెంట ? ఆ తులసితీర్థమేదో నువ్వే వాడి నోట్లోపోసి — వాడికి పుణ్యమూ—నీకు పురుషార్థమూ రెండూ దక్కించుకోండి... ఇప్పుడు భార్యా తల్లీ కంట బడితే — ఆ వచ్చే పుణ్యంకూడా పోతుందేమో..''

(ఇంకా వుంది)

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎం. పి. కె. ఆర్. — వెకరెకల్

ప్రేమ అంటే మండే దీపంలాంటిది— అది నా ఉద్దేశ్యం.

★ అయినా చాలామంది దాన్ని వెలుగను కుంటారు!

స్త్రీ నైతిక విలువలు కృంగతీస్తున్నది, బానిసలుగా తీర్చి దిద్దుతున్నది, అస్వతంత్రురాలిగా చేస్తున్నది— ఈనాటి నవలా సాహిత్యమేనని నా ఉద్దేశ్యం.

★ చదివి — చెడిపోయేమాటైతే— ఈ జనం ఎప్పుడో చెడిపోయి వుండేవారు; బాగుపడేవారు— కాని మంత్రాలకి చింతకాయలు రాలవు. నవలలు కాలక్షేపం బటాణీలు. సాహిత్యం కాదు.

టి. ఎమ్. — మారంపల్లి

డాక్టర్లు తెల్లకోట్లు, లాయర్లు నల్లకోట్లు ధరిస్తారెందుకు?

★ తెలియదయ్యా, కాని, కోట్లు మార్చినంతమాత్రాన వారు వీరు, వీరు వారూ అవరు! అంత మాత్రం తెలుసు.

కె. ఎస్. ఆర్. — గుంటూరు

నేను మీ అభిమాన శ్రీనివాసుమ అయితే — మరి మీరు నా...

★ ప్రశ్నావళి పతితవే! కొంపతీసి కాదా ?!

కె. డి. బి. — మచిలీపట్నం

పవిత్రతతో మనో వేదన భరించనా? అపవిత్రతతో అనుభవం సంపాదించ మంటారా?

★ ఏం అనుభవం చిట్టితల్లీ అది— ఇంత పవిత్రత—అపవిత్రతల మధ్య పోటీ పెడుతోంది?! ఈ పదాలకి మీరిచ్చుకొనే విలువని పట్టి వుంటుంది మీ నిర్ణయం.

మనిషి నైతిక పతనానికి ముఖ్యకారణం?

★ ఒకటంటూ వుండదు.

'నీకు అందరినీ ప్రేమించే హృదయం కావాలంటే నీ ప్రేమ ఎందరిచేతో హత్య చెయ్యబడాలి' అంటాన్నేను...

తమరున్నది బందరేనా? లేక ఏ పారిస్ నగరమోనా?! పిచ్చి సినిమా డైలాగులు మననం చేసుకుంటూ కూర్చుంటే ఇలాగే మాట్లాడతారు. కాస్త నేలూని యీ లోకంలో నడవడం ప్రారంభించమని నా సలహా.

ఎస్. వి. ఆర్. — గుడివాడ

మంచి— చెడు అని తెలిసి కూడా మనిషి సమాజంలో చెడునే ప్రోత్సహిస్తున్నాడు ఎందుచేత?

★ చెడు ఎప్పుడూ అందమైన ప్యాకేజీలో వస్తుంది. ఆకర్షణీయంగా వుంటుంది...విస్తార ప్రకటన వుంటుంది—ఈ యుగంలో అదే కద కావలసినది. అందుకే—దాన్ని ప్రోత్సహిస్తున్నట్టు కన్పిస్తుంది. మంచిని ప్రోత్సహించే వాళ్లూ వున్నారు. వాళ్ల నోరెట్టుకు అరవరు. అందుకే వారి గొంతుక — బలహీనంగా వినవస్తూ వుంటుంది.

పి. ఎస్. — గుడివాడ

అడగాలని వుంది. ఒకటడగాలని వుంది. అడిగినదానికి బదులిస్తే...

★ ఒద్దు నాయనా... ఇంకొకటి అడుగుతావు!

నాకు, మీ స్థానంలోకి రావాలని వుంది...

★ తప్పకుండా రాగలవయ్యా — పాతికేళ్ల కృషి తరువాత!

టి. ఎం. — మారంపల్లి

నిజం నిప్పులాంటి దంటారు. మరిఅబద్ధం?

★ పిల్ల తెమ్మెర లాంటిది పవనపుత్రా మారుతీ, ఆ మాత్రం గ్రహించకపోతే ఎలా? ●

నిజాయితీ! నీ విలువెంత?



ఆర్వీ రమణ ప్రసాద్

సీతాపతిగారి చేతుల సన్నగా వణుకుతున్నాయ్.

నమ్మలేనట్టు మరోమారు చేతిలోని కాయితం వంక చూసారు. అనుమానం లేదు... అది తనకి ఎడ్రస్ చెయ్యబడ్డ మెమోనే. మరొక్కమారు చదివారు.

"మీరు ఈనెల రెండోతేదీన సబ్మిట్ చేసిన మెడికల్‌బిల్లు తప్పుడు బిల్లని తెలిసింది. కాబట్టి మీమీద ఎందుకు చర్య తీసుకోకూడదో వివరిస్తూ సకారణమైన సమాధానాన్ని ఈ నోటీసు అందిన ఇరవైనాలుగు గంటల్లోగా తెలుపగలరు."

సీతాపతిగారు ఓమారు చుట్టూ పరికించి చూసారు. మిగిలిన గుమస్తాలందరూ తలవంచుకుని దీక్షగా పనిచేసుకుంటున్నారు.

వాళ్ళు నిజంగా పనిచేసుకుంటున్నారా లేక తననే చాటుగా గమనిస్తున్నారా ? అనుకున్నారాయన. మామూలు పరిస్థితులలో అయితే ఎవరూ అంత దీక్షగా తలకూడ పైకెత్తకుండా పనిచేసుకోరు. మధ్య మధ్య పక్కవాళ్ళతో మాట్లాడుతూనో లేక ఏవో జోకులేసుకుంటూనో పనిచేసుకుంటూరు. ఇది రోజూ కనిపించే సాధారణ దృశ్యం. ఈ రోజుకూడ పది నిమిషాల కిందటి వరకు అలానేవుంది...ఆఫీస్ ప్యూన్ లోకల్ టపా రిజిస్టరులో తన సంతకం తీసుకుని మెమో యిచ్చేదాక.

సంతకం చేస్తూ ఆశ్చర్యపోయారాయన. తనకా సమయంలో యివ్వబోతున్న మెమో ఏమై వుంటుందా అని ! ఎందుకంటే తన సర్వీసులో అప్పటిదాక యింక్రిమెంటు మెమోలుతప్ప మరే మెమోలు తీసుకోలేదు. కాని తన యింక్రిమెంటు ఈ నెలలో కాదే ! అదే తన ఆశ్చర్యానికి కారణం. దానికి తోడు అప్పటిదాక సందడిగా వున్న ఆఫీసు

హాలంతా ఒక్కసారి శ్మశాన నిశ్శబ్దం ఆవహించింది.

తనకి మెమో యివ్వబోతున్న సంగతి అందరికీ తెలుసా ? తనమీద సానుభూతిగా అందరూ మౌనం వహించేరా లేక తనకి మంచి శాస్తే జరిగిందని లోపల్లోపల మురిసిపోతున్నారా ?

సీతాపతిగారి తల పగిలిపోతోంది.

అసలిదెలా సంభవం! తను ఫాల్స్ బిల్లు పెట్టడమా !!

తనమీద అంతటి అభియోగం వెయ్యగలిగేటంత ధైర్యమెలా వచ్చింది ఈ ఆఫీసుకి.

తన ముప్పై ఏళ్ళ సర్వీసులో తనతో కలసి పనిచేసిన వాళ్ళెవరూ యిలాంటి అభియోగం వెయ్యలేదు తనమీద. కనీసం మనస్సులో కూడ అలాంటి విషయాన్ని స్మరించనైనా స్మరించలేరు.

దానిక్కారణం !

ఈ ముప్పై ఏళ్ళలో తను నెలకొల్పిన రికార్డే !

తనంత నిజాయితీపరుడు వుండబోడని పేరుపడ్డ రికార్డది.

'నిప్పులాంటి మనిషి సీతాపతిగారు'' అన్నాడొకసారి ఒక కుర్ర గుమాస్తా. మొదట్లో వెటకారంగా అనేవాడు. తర్వాత మనస్ఫూర్తిగానే అన్నాడు. ఆ కుర్రగుమాస్తా అప్పట్లో కొత్తగా చేరాడు. సీతాపతిగార్ని కూడ కొత్తగా మెడికల్ బిల్సు చూసే సెక్షనులో వేశారప్పుడే. కొత్త సంవత్సరం రావడంతోనే వచ్చిపడతాయి మెడికల్ బిల్లులు. అందరూ మొదటి నెలలోనే జబ్బుపడిలేస్తారు. అందరికీ ఒకే డాక్టరు. అందరూ ఒకే షాపులో మందుల కయిన బిల్లులు తెస్తారు. సీతాపతిగారు ఈ బిల్సుకి తీవ్ర అభ్యంతరం తెలిపారు.

''ఈ బిల్సు నేను పాస్ చెయ్యను'' నిరసనగా అన్నారు.

''ఎందుకు చెయ్యరేమిటి ?'' మిగిలిన గుమాస్తాలు ఎదురుప్రశ్న వేశారు.

నిజాయితీ ! నీ విలువెంత?

''అందరూ ఒకే నెలలో జబ్బు పడడమేమిటి. అందరూ ఒకే డాక్టరు దగ్గర ట్రీట్‌మెంటేమిటి ?''

''అందరూ ఒకేసారి జబ్బుపడకూడదని ఏమైనా రూలుందా ? సీజను మారింది... అందరం సిక్ అయ్యాం.''

''సీజను మారినప్పుడు వచ్చే జబ్బులు ఒకేరకంగా వుంటాయి. కాని యిలా రకరకాలుగా వుండవు.''

''పోనీ వచ్చే యేడు అందరం ఒకే జబ్బు పడ్డట్టు పెడతాం కాని ఈసారికి పాస్ చెయ్యండి'' అన్నాడా కుర్రగుమస్తా.

అందరూ గొల్లున నవ్వేరు. తిరిగి సీతాపతి గారి గాంభీర్యం చూసి ఠక్కున ఆగిపోయారు.

''చూడు బాబూ... నువ్వీ ఉద్యోగానికి కొత్త.. ఇలాంటి బిల్స్ పాస్ చేస్తే కొన్ని యిబ్బందులొస్తాయ్. ముందు ముందు నీకే తెలుస్తుంది.''

''ఏం యిబ్బందులు సార్... మన జేబులోని సొమ్మేమైనా యిస్తున్నామా. గవర్నమెంటు సొమ్మివ్వడానికి అంత బాధపడిపోతారేమిటీ ?'' ఆ కుర్ర గుమాస్తా రెట్టించి మరీ అడిగాడు.

ఒక సీనియర్ గుమాస్తా ఆ కుర్రాణ్ణి చేయి పట్టి పక్కకిలాగి కళ్ళతోనే సౌంజ్ఞ చేసాడు... తొందరపడి నోరు జారొద్దన్నట్టుగా. సీతాపతిగారి నిజాయతీ గురించి ఆ సీనియర్ గుమాస్తాకి బాగా తెలుసు. అందుకే ఆతనేం మాట్లాడలేదు.

సీతాపతిగారికి మాత్రం కుర్ర గుమాస్తా తేలిగ్గా అనేసిన మాటలు సూటిగా తగిలాయి. గవర్నమెంటు సొమ్మేకదా అని అతి తేలిగ్గా అనేశాడా కుర్రాడు. అసలా గవర్నమెంటుకి సొమ్మెక్కణ్ణించి వస్తుందో అతనాలోచించడం లేదా ? పరోక్షంగా యిది మనం కట్టిన సొమ్మేనని అతను మరచిపోతున్నాడా ? ఏమైనా ఈ కాలం కుర్రాళ్ళతో వాదన పెంచుకోవడం అనవసర కాలయాపన. వాళ్ళు మెడకేస్తే కాళ్ళకి, కాళ్ళకేస్తే మెడకి వెయ్యగల సమర్థులు.

''మీరెన్ననుకున్నా సరే నేను మాత్రం ఇవి పాస్ చెయ్యమని రాయలేను. రేపు ప్రొద్దున్న ఆడిట్‌లో అడిగితే సమాధానం చెప్పాల్సింది నేను కాని మీరు కాదుకదా !'' అని నిక్కచ్చిగా తేల్చి చెప్పేశారు చివరికి.

అయినా వాళ్ళూరుకోలేదు. యూనియన్ ద్వారా ఈ విషయాన్ని ఆఫీసరు దగ్గరికి తీసుకెళ్ళారు. నాలుగైదు గంటలు తర్జనభర్జన లయ్యాక ఆఫీసరుచేతే డైరెక్టుగా పాస్ చేయించుకున్నారు బిల్సన్నీ. అంతేకాదు మర్నాడే సీతాపతిగార్ని ఆ సీట్లోంచి మరో సీటుకి బదిలీ చేయించారు.

పీడాపోయింది అనుకున్నారు సీతాపతిగారు. అలాంటి సీట్లోవుండి అందరికీ చెడ్డయ్యేకన్నా ఏ డిస్పాచ్‌లోనో ఎవరికి కనబడకుండా ఓ మూల కూర్చుని పని చేసుకోవడం ఉత్తమం.

''నిప్పులాంటి మనిషికదూ ... పాపం'' అన్నాడా కుర్రగుమాస్తా తనకి వినీ వినబడనట్టుగా. అసలే యువక రక్తమే మో యూనియన్ డిమాండ్‌చేసి తనని సీటు మార్పించడం మహా సరదాగా వుందతనికి. తానేదో వర్గశత్రువునని అతని భావన కాబోలు. కొంతకాలం పోయేక అతనే అన్నీ తెలుసుకుంటాడు అనుకుని సమాధాన పరుచుకున్నారు సీతాపతిగారు. ఆయననుకున్నట్టే ఒకరోజు జరిగిన సంఘటన తర్వాత ఆ కుర్రాడు కూడ పూర్తిగా మారిపోయాడు.

ఆ రోజు శ్రీమతికి కొద్దిగా ఒంట్లో బాగులేకపోతే మెడికల్ షాపుకెళ్ళి ఏవో మందులు కొన్నారు సీతాపతిగారు. అన్నీ చిన్న చిన్న మందులే కాబట్టి బిల్లు తీసుకోకుండానే వెనక్కి తిరిగారు.

''అదేమిటి సార్ బిల్లు తీసుకోకుండానే వెళ్ళిపోతున్నారు'' పలకరించిందో గొంతు వెనకనించి.

వెనక్కి తిరిగి చూసారాయన. కుర్ర గుమాస్తా ! తన వెనకే వచ్చుంటాడు షాపులోకి. షాపురద్దీగా వుండడం వల్ల తనతన్ని

అందుకు కావలసిందల్లా, నిశ్చింతగా ఉండే మనసు, నియమితమైన ఆహారం!



అవును, పాపకు స్తన్యపానం చేయించడానికి యోగ్యంగా అవడానికోసం కావల్సింది సూటిగా చెప్పాలంటే అది. వీలైనంత వరకు ప్రశాంతమైన మనస్సుతో ఉండండి. మరి మీరు తీసుకునే ఆహారంలో ఎటువంటి పదార్థాలుండాలంటే, దాంతో మీ శరీరంలో, పాపకోసం ఎక్కువగా పాలు పడేలా ఉండాలి.

చితీ-చింతా రెండు ఒక్కటే

చింత అన్నది మీకే కాదు, మీ పాపకి కూడా హానికరం కావచ్చు. చింతించడం వలన మీలో ఉదాసీనత, ఆవేదన, అస్వస్థతగా ఉండనిపించడం—అంతేకాదు మీలోని పాలు ఎండిపోవచ్చు.

మీకే గనక ఆరోగ్య విషయంలో ఏదైనా సమస్య గనక వుంటే, దిగులుపడి చతికిలబడి పోవద్దు. కొంచెం ధైర్యంగా మెలగండి. మీ డాక్టరు దగరికి వెళ్ళి మీ సమస్య ఏమిటో చెప్పండి. ఆయన మీ సమస్యని తప్పకుండా అర్థం చేసుకుంటారు. ఎందువల్లనంటే ఆయన మీ డాక్టరు గనక—ఆయనపైన పూర్తిగా నమ్మకాన్ని ఉంచవచ్చును.

పుష్టికరమైన ఆహారాన్ని తీసుకోవడం మొదలెట్టండి

పుష్టికరమైన ఆహారాన్ని గూర్చి తెలుసుకోవడానికి గ్రంథాలేవీ చదవనూ అక్కర్లేదు. కేలరీ చార్టులు చూడనూ అక్కర్లేదు. మీ పాపయొక్క వృద్ధి వికాసాల కోసం ఎక్కువగా ప్రోటీన్లు కావాలనుకుందాం. ప్రోటీన్లు శరీర నిర్మాణం చేసే ద్రవ్యం, అవి పాలు, కోడిగుడ్లు, మాంసం వీటిలో వుంటాయి. మరైతే మీరు ప్రోటీన్లు సమృద్ధిగా వున్న పదార్థాలను తినాలి. మీకు అటువంటి పదార్థాలలో ఎంత ఎక్కువలో ప్రోటీన్లు లభిస్తే, మీ పాపకు మీ పాలలోంచి అంత ఎక్కువగా ప్రోటీన్లు లభ్యమవుతాయి. మరి ఒక్క విషయం గుర్తుంచుకోండి మీ ఆహారంలో కార్బోహైడ్రేట్లు అవసరమైన దాని కన్న ఎక్కువగా ఉండకూడదు. ఎందుకంటే అందువల్ల మీ పాల యొక్క ప్రమాణంపై దాని గుణాలపైనా దుష్ప్రభావం పడవచ్చు. ఆ రకమైన జాగ్రత్త, అటువంటి చిన్నదైన, సూటియైన ఉపాయాలు మీ పాపకు సరియైన ప్రకారంగా స్తన్యపానం చేయించడానికి సహాయకరంగా ఉంటాయి.

అయితే దైవవశాత్తు మీ ఆరోగ్యం విషయంలో పెద్ద సమస్య గనక వస్తే, అటువంటి పరిస్థితిలో చాలా బాగా ఆలోచించి, మీ పాపకు ఎటువంటి ఆహారం యివ్వాలంటే మరి తల్లిపాల తర్వాత అన్నిటికన్న ఉత్తమంగా ఎంచబడుతూన్న దాన్ని

స్ప్రే డ్రయిడ్ అమూల్ స్ప్రే

అమూల్‌స్ప్రే, పుష్టినిచ్చే దృష్టితో చూస్తే మహత్తరంగా సంతులితమైన ఆహారం ఎందుకంటే దీన్లో చాలా ఎక్కువైన తీరులో ప్రోటీన్లు, దాంతో బాటే, తేలికగా అరగగలిగే కార్బోహైడ్రేట్లు, సరియైన సంతులిత రూపంలో అత్యావశ్యమైన విటమిన్లూ, ఖనిజ పదార్థాలు ఉన్నాయి ఇది అంతకు ముందే మరగబెట్టిన నీటిలో టక్కున కరిగిపోతుంది మొదటిగానే పేస్టులా తయారు చేయవలసిన అవసరం ఉండదు.

పొదుపు

అమూల్‌స్ప్రే డబ్బాలలో దొరికే శిశుఆహారాలన్నిటికన్న పొదుపైనది. ఎందుకంటే యిది ఆధునికమైన పాల సంఘం యొక్క ఉత్పాదన— "శ్వేత విప్లవం" తెసుకురావడంలో అందరికన్న ముందడుగు వేసాప

జాగ్రత్త పడటం

పాప ఆహారానికి ఉపయోగించే అన్ని వస్తువుల్నీ, సీసాని, ఎప్పుడూ ఆరోగ్యరీత్యా బాగా శుభ్రంగా కడిగి నీటిలో మరగబెట్టాలి. పాప ఆహారాన్ని తయారు చేయడానికి కూడా మరిగిన నీటినే వాడండి. పాప సరియైన పోషణకోసం, డబ్బాపైన యివ్వబడిన అమూల్‌స్ప్రే మోతాదుల ప్రకారమే ఖచ్చితంగా పాప ఆహారాన్ని తయారు చెయ్యండి.

ఉచితం! అమూల్ బేబీ పుస్తకంలో

ఉపయోగకరమైన విషయాలు యీ అధ్యాయాల్లో ఉన్నాయి అవి గర్భధారణ, ప్రసవానికి ముందర జాగ్రత్త, ప్రసవము, తల్లిపాలు, ఇతర ఆహారములు, మిశ్రమ ఆహారమును అలవాటు చేయుట, పిల్లవాని దినచర్య, పిల్లవాని అభివృద్ధి, జబ్బులను అరికట్టుట, ప్రథమ చికిత్స, సాధారణ రోగములు, జబ్బుతోనున్న పిల్లవాని సంరక్షణ, జ్ఞాపకముంచుకోవలసిన విషయములు. ఈ పుస్తకం తెలుగు, ఇంగ్లీషు, హిందీ, తమిళం, మలయాళం, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ భాషల్లో దొరుకుతుంది దానికోసం పోస్ట్ బాక్స్ 10124, బొంబాయి 400 001 అడ్రసుకు మీ పేరూ, పూర్తి అడ్రసు యిస్తూ రూ 1 25 స్టాంపుల్ని జతపర్చండి.




ఆమూల్‌స్ప్రే

తల్లిపాల తరవాతనే ఇది

అమ్మకం చేయించువారు:
గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్, పోస్ట్ బాక్స్ 10, ఆనంద్ 388 001, గుజరాత్

ASP/AS TEL7/83



ఆంధ్రప్రదేశ్ తెలుగు చిన్న పత్రికల ద్వితీయ సభ ముగింపు సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తున్న న్యాయమూర్తి శ్రీ కె. పున్నయ్య, సర్వశ్రీ సుబ్బారావు, గజ్జెల మల్లారెడ్డి, దామోదరం మునుస్వామి, కె. కేశవరావు, పి వి.ఆర్.కె. ప్రసాద్, పోతుకూచి సాంబశివరావు, వెంకట మునిరెడ్డి, పాణ్యం చంద్రమౌళి గార్లని చిత్రంలో చూడవచ్చు.

గమనించలేదు. సీతాపతిగారు చిన్నగా నవ్వేరతన్ని చూసి.

''ఇంత చిన్న మొత్తానికి బిల్లెందుకని తీసుకోలేదు'' అన్నారు.

''అదేం... మెడికల్ బిల్లు పెట్టుకోవచ్చుగా. అన్నిట్లో స్ట్రిక్టుగా వుండే మీరే యిల్లా వదిలేసుకుంటే ఎట్లా'' అతని గొంతులో చిన్న ఎత్తిపొడుపు.

సీతాపతిగారు గాఢంగా నిట్టూర్చారు. ''చూడు నాయినా... మెడికల్ ఫెసిలిటీ వున్నంత మాత్రాన్న ప్రతి బిల్లు పెట్టాలని రూల్ లేదు. బిల్లు పెట్టడమూ మానడమూ అన్నది మన యిష్టాయిష్టాలమీద ఆధారపడి వుంది. నేనిప్పుడు బిల్లు పెట్టక పోవడానికి కారణం మరొకటి వుంది. ఇవి మామూలుగా రెండు రోజుల్లో తగ్గిపోయే జలుబు, దగ్గులకి సంబంధించిన మందులు. నలభై ఎనిమిది గంటల్లో తగ్గిపోయే ట్రీట్‌మెంటుకి మనం బిల్లు పెట్టినా యివ్వరు. అందుకే తీసుకోలేదు'' అతనికి అర్థమయ్యేలా చెప్పడానికి ప్రయత్నించారు.

ఆ కుర్రాడు నిర్లక్ష్యంగా నవ్వేడు.

''మీది మరీ చాదస్తం సార్. నలభై ఎనిమిది గంటల రూలుంది కదాని బిల్లే పెట్టుకోమా? మొన్న ఉదయం అయిదు గంటలకి జ్వరం తగిలిందని చెప్పండి. ఇవాళ సాయంత్రం ఏడు గంటలకి తగ్గిందని చెప్పండి సరిపోలా? ట్రీట్‌మెంటు రెండ్రోజులకన్నా ఎక్కువ తీసుకున్నది కదా? మనకి తెలివితేటలుండాలే కాని ప్రతి సమస్యకి ఏదో పరిష్కారం ఉండనే ఉంటుంది.''

ఆ కుర్రాడివేపు చిత్రంగా చూసారు సీతాపతిగారు. 'ఈ కాలం కుర్రాళ్ళ ఆలోచనల ధోరణి ఎలా వుంటుందో ఇతని మాటల్లో స్పష్టంగా కనిపిస్తున్నది' అని అనుకున్నారు. తనకాపాటి తెలివితేటలు లేవని కాబోలు యితని ఆలోచన.

నిజాయితీ! నీ విలువెంత?

''చూడు బాబూ నేనో విషయం చెప్తాను వింటావా?'' అని నెమ్మదిగా అడిగారు. అతని కంఠంలో వచ్చిన మార్పుకి ఆ కుర్రాడు కొద్దిగా భయపడ్డాడు.

''చెప్పండి'' అన్నాడు బుద్ధిమంతుడిలా.

''నువ్విచ్చిన సలహా చాల బాగుంది. అయితే అలాంటి అడ్డదారులున్నాయన్న సంగతి ఆ మాత్రం నాకు తెలీదనుకోకు. కాని యివన్నీ మన అతి తెలివిని ప్రదర్శించి ఏదో సాధించామనే అల్ప సంతోషం తప్ప నిజాయితీగా జీవించడంలో వున్న తృప్తినీ, సౌఖ్యాన్ని అందివ్వలేవు. ఇలా అయినదానికీ, కాని దానికీ తాపత్రయపడుతూ జీవితాంతం మనశ్శాంతికి దూరమయి బతికే బతుక్కన్నా జీవితాన్ని జీవితంలా బ్రతకడం నేర్చుకున్నప్పుడే అసలైన హాయి సిసలైన శాంతి లభిస్తాయి. అర్థమయిందనుకుంటాను'' అని విసురుగా అనేసి ఆ కుర్రాడి సమాధానంకోసమైనా ఎదురు చూడకుండా వడివడిగా అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయారు.

ఆ తర్వాతెప్పుడూ ఆ కుర్రాడు తన జోలికి రాలేదు. అంతేకాదు. అతనుకూడ రెగ్యులర్‌గా కొత్త సంవత్సరం రాగానే బిల్లులు పెట్టే పద్ధతికి స్వస్తి చెప్పాడు.

మొత్తంమీద స్టాఫ్ అందరికీ సీతాపతిగారంటే కల్తీలేని సదభిప్రాయం ఏర్పడింది.

అటు సూర్యుడు యిటు ఉదయించవచ్చు. సముద్రాలింకి పోవచ్చు. హిమాలయాలకి రెక్కలొచ్చి ఎగిరిపోవచ్చు. కాని సీతాపతిగారు మాత్రం నీతి బాహ్యమైన పనిచేయరు అనే నమ్మకం అందరి మనసుల్లోనూ ఏర్పడిపోయింది.

అంతటి మంచి అభిప్రాయం అందరి మనసుల్లో ముద్రవేసుకున్న తరుణంలో యిలాంటి మెమో రావడమంటే అది ఎలాంటి పరిణామాలకి దారితీసుందో వూహించుకోవచ్చు.

సీతాపతిగారి మనస్సు అణుబాంబుపడ్డ మహా సముద్రంలా అల్లకల్లోలమైంది.

ఇది తన నిజాయితీకే పరీక్ష!

తన వ్యక్తిత్వానికి అగ్నిపరీక్ష!!

మెమో కింద సంతకం చూసారు. కొత్తగా వచ్చిన కుర్రాఫీసరు!

ఆ ఆఫీసరు గురించి మిగిలిన వాళ్ళందరికీ ఎలాంటి అభిప్రాయంవున్నా తనకి మాత్రం సదభిప్రాయమే వుంది. అతనికీ వూరు ట్రాన్స్‌ఫర్ అయిందని తెలీగానే ఆఫీసంతా గగ్గోలయింది.

''చాల స్ట్రిక్ట్ ఆఫీసరు.''

''చండశాసనుట్ట.''

''ఆఫీసు ఫోన్‌ద్వారా పెర్సనల్ కాల్స్‌కూడ చేసుకోట్ట.''

''ఒక నిమిషం ఆలస్యంగా వచ్చినా ఆ రోజుకి శలవేనుట.'' అతని గురించి తాము విన్నదంతా ఒకరికొకరు చెప్పుకోసాగారు.

''కనీసం మూడేళ్ళయినా వుంటాడిక్కడ. ఈ మూడేళ్ళలో ఎవరికి మూడుతుందో ఏమో! ఇంతకు పూర్వం పనిచేసిన ఆఫీసులో ముగ్గుర్ని సస్పెండు చేసాట్ట. ఇక మెమోల సంగతి చెప్పనక్కర్లేదు. అందరూ ఏదో సందర్భంలో తీసుకున్నవాళ్ళే.''

ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకున్నవాళ్ళలా వున్నారు వాళ్ళ మాటలు వింటూంటే. అప్పుడే కొత్తాఫీసరుకి రకరకాల పేర్లు పెట్టేశారు. యముడు! మొగుడు! గ్రహం! దరిద్రుడు!

''వాడు రాకుండా వుంటే బావుండును'' అని కొందరు.

''వాడొస్తున్న ట్రెయిన్ యాక్సిడెంటయిపోతే దేముడికి వంద కొబ్బరికాయలు కొడతాం'' అని మరికొందరు.

ఎందుకో యింత భయం అనుకున్నారు సీతాపతిగారు. ఆఫ్టరాల్ ఒక ఆఫీసరు స్ట్రిక్టుగా వున్నంతమాత్రాన్న అభినందించాల్సింది పోయి ఇలా భయపడ్డం, పరోక్షంగా అపహాస్యం చెయ్యడం ఎందుకు అనిపించిందతనికి.

''ఈ మూడేళ్ళు ఎలా గడుపుతామో ఏమిటో'' సీతాపతిగారు ఏదో పని చేసుకుంటూంటే వచ్చి పక్కనే కూర్చుంటూ అన్నాడొక గుమాస్తా.

''ఎందుకు?'' సీతాపతిగారి భృకుటి ముడిపడింది.

''మీకింకా మన కొత్తాఫీసరు గురించి తెలీదులా వుంది, ఆఫీసంతా గోలెత్తిపోతూంటే.''

''ఏం... కొత్తాఫీసరు మనుషుల్ని నమిలి మింగేస్తాడా?'' సూటిగా అడిగారు సీతాపతిగారు.

గుమాస్తా నీళ్ళు నమలసాగాడు. ''అది కాదనుకోండి... బాగా స్ట్రిక్టుగా వుంటాట్ట...''

''వుండనీండి... మనదేంపోయింది... మన పని మనం సక్రమంగా చేసుకుంటున్నంత కాలం ఎవరూ మనల్ని ఏం చెయ్యలేరు.''




వాడాంమేం దిగుమతిచేసిన 6-12 కొసల్ని-మా టూత్ బ్రష్‌లోని ఆ కొసలు తాకిన ప్రతిసారీ మీ చిగుళ్ళకూ పళ్ళకూ యిక ఆరోగ్య చికిత్స

మాయాలు కొసలైతే, మీ చిగుళ్ళను గాయపరుస్తాయి మి పళ్ళ తాలూకు జీవిత కాలాన్ని తగ్గించేస్తాయి.
అందుకే మరి ఒజెట్ సూపర్ డీలక్స్ టూత్ బ్రష్‌ను తయారు చేసేందుకోసం కేవలం దిగుమతిచేసిన 6-12 కొసలనే వాడతాం అంటే, ప్రపంచమంతటా సున్నితమైన నాణ్యతగల టూత్ బ్రష్‌లను తయారుచేసే వారు వాడే వాటినే వాడతాం మరి


ఒజెట్ టూత్ బ్రష్ కొసలు తాకిన ప్రతిసారీ, అవి మీ చిగుళ్ళను మర్దనచేసి, వాటిని ఆరోగ్యవంతంగా, దృఢంగా తీర్చిదిద్దుతాయి ఆరోగ్యవంతమైన చిగుళ్ళంటే, దృఢమైన గట్టిపళ్ళన్నమాట
ఒజెట్ కేవలం టూత్ బ్రష్ మాత్రమేకాదు- అది మీ చిగుళ్ళూ, పళ్ళూ-వీటి ఆరోగ్య చికిత్స.

ఇది **వోల్టాస్** ఉత్పాదన.



ముట్టుకు చూడండిక ఆ అనుభవం పొందండిక. నొక్కి చూడండిక. అలా వొదిలెయండిక. చూడండిక. ఆ టూత్ బ్రష్ కొసలు యిక నెలల తరబడి ఎలా పనిచేస్తాయో ముచ్చటగా.

ఒజెట్ సూపర్ డీలక్స్ పళ్ళకీ, చిగుళ్ళకీ పూర్తిగా పనికొచ్చే బ్రష్



ozette®

SPEER 88/83 TEL

ఇంక అక్కడ కూర్చుంటే యిబ్బందని గుమాస్తా నెమ్మదిగా జారుకున్నాడు. ఇలా కుండ బద్దలు కొట్టినట్లు మాట్లాడేవాళ్ళ దగ్గర కూర్చొని కాలక్షేపం కబుర్లు చెప్పాలంటే ఎవరికైనా యిబ్బందే.

మొత్తానికి ఆ ఆఫీసరు రానేవచ్చాడు ... ఏ ఏక్సిడెంటూ అవకుండానే. టెర్లిన్ ప్యాంటులో తెల్లని పాలియెస్టర్ షర్టు టక్ చేసి... నిగనిగలాడుతున్న బూట్లతో, నున్నగా దువ్వుకున్న ఉంగరాల క్రాపుతో నీట్‌గా షేవ్ చేసుకున్న నున్నటి గడ్డంతో... మనిషి చాల స్మార్ట్‌గా వున్నాడు. సరిగ్గా పది గంటలు కొట్టేసరికి క్యాబిన్‌లో అడుగుపెడతాడు. అతను క్యాబిన్‌లో ప్రవేశించగానే ఫ్యాన్ ఎటెన్‌డెన్స్ రిజిస్టర్ తీసుకెళ్ళి యివ్వాలి. అప్పటికింకా ఆఫీసుకి ఎవరైనా రాకపోతే వాళ్ళకింక అబ్సెంటే. సాధారణంగా క్యాబిన్ వదలి పైకిరాడు. కాని ఎవరిపనిలో ఏ చిన్న పొరపాటు జరిగినా యిట్టే పసిగట్టేస్తాడు. సాయంత్రం అయిదయే సరికల్లా క్యాబిన్‌లో మరివుండడు. తనేకాదు. ఆఫీసులో అయిదుతర్వాత ఎవరూ ఉండకూడదని ఆజ్ఞలు జారీ చేసాడు. మనిషి సరదాగానే మాట్లాడతాడుకాని ఎక్కువసేపు హస్కు కొట్టనివ్వడు.

ఎప్పుడో బ్రిటిష్‌వాళ్ళ కాలంలో యిలాంటి ఆఫీసర్లు ఉండేవారట అనుకున్నారు సీతాపతి గారు.

అలాంటి ఆఫీసరు ఎందుకింత తొందరపడి తనకి మెమో యిచ్చేడో అర్థంకాలేదాయనకి. డైరీతీసి చూసేరు సీతాపతిగారు. అందులో అన్ని బిల్లు నంబర్లు, తారీఖులు నోట్‌చేసుకుని ఉంచుకున్నారు. అన్నీ సక్రమంగానే వున్నాయ్.

బాగా ఆలోచించి ఏదో నిర్ణయానికి వచ్చారాయన. తెల్లకాయితం ఒకటి తీసుకుని సమాధానం రాసేరు.

"డియర్ సర్ ... మీరిచ్చిన ఆరోపణల పత్రం అందింది. మీరూహిస్తున్న విధంగా నా బిల్లు తప్పుడు బిల్లు కాదు. కాబట్టి మీరిచ్చిన నోటీసుని ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను."

రిప్లై రాసి యిన్‌వర్డ్ మెయిల్ సెక్షనులో యిచ్చేసి హాయిగా ఊపిరి పీల్చుకున్నారు సీతాపతి గారు. బహుశా తనెక్కడో తారీఖు వెయ్యడం తప్పు చేసుంటాడు. అంత మాత్రానికే మెమో యివ్వాల్సిన అవసరం లేదు.

సీతాపతిగారి సమాధానం చాటుగా చూసి తెలుసుకున్న ఆఫీసు స్టాఫంతా ఏదో సస్పెన్సు సినిమా చూడబోతున్నంత ఉత్సాహంగా వున్నారు. ఒక ప్రక్క స్ట్రిక్టుమనిషిగా పేరుపడ్డ ఆఫీసరూ, మరోపక్క అంతకంటే స్ట్రిక్టుగా జీవితాన్ని గడిపే సీతాపతిగారు.

నిజాయితీ ! నీ విలువెంత?

"గురూ స్ట్రిక్టూ, స్ట్రిక్టూ ఢీకొంటే ఏమౌతుంది" ఒక గుమాస్తా అడిగాడు మరో గుమాస్తానిలంచ్ అవర్‌లో.

"డిస్ట్రిక్ట్ అవుతుంది." టక్కున సమాధానమిచ్చాడతను. అతనేసిన జోక్‌కి అందరూ గొల్లున నవ్వేరు.

"కాని ఆ ఆఫీసరుగాడికి జిగ్గుమనిపించేలా వుందా రిప్లై. ఈ దెబ్బకి యింకెప్పుడూ యిష్టమొచ్చినట్లు మెమోలు యివ్వడు." కసితీరా అన్నాడో క్లర్కు.

"జానెను. ఎత్తెత్తి ఎంగిలాకు మీద కాలేసినట్టు యిస్తూ యిస్తూ మన సీతాపతిగారికే యివ్వాలా ఆ మెమో. మెమో యిచ్చేముందైనా అవతలి వ్యక్తి ఎలాంటివాడో తెలుసుకోవద్దా" అంటూ తన అభిప్రాయం వెలిబుచ్చాడు మరో క్లర్కు.

దూరంగా కూర్చునివున్న సీతాపతిగారికి వీళ్ళందరి మాటలు వినబడుతూనే వున్నాయ్. కాని ఆయనేమీ పట్టించుకోకుండా దీర్ఘాలోచనలో మునిగిపోయివున్నారు.

* * *

సీతాపతిగారు గమనించలేదు కాని ఆయన్ని చూసిన మొదటిరోజే మొహం చిట్లించాడా కుర్రాఫీసరు. లూజుగా వున్న కాటను ప్యాంటూ, ఖద్దరు చొక్కా, కాళ్ళకి అరిగిపోయిన చెప్పులూ, మధ్యకి విరిగి తిరిగి వైరుతో కలపబడిన కళ్ళజోడు, దాని వెనక నీరసంగా కనిపించే కళ్ళూ...ఈ వేషంతో దర్శనమిచ్చినసీతాపతిగార్ని చూడగానే అతని మనస్సులో ఏదో కసిలాంటిది పుట్టింది. ఇలా పైపై నిరాడంబరతలు ఒలికించేవాళ్ళే అన్ని రకాల అవినీతులకి పాల్పడుతుంటారని అతని ఉద్దేశం. అందుకే ఆయన్నొక కంట కనిపెట్టాలని ఆ రోజే అనుకున్నాడు. అతనూహించినట్టుగానే సీతాపతిగారు మెడికల్ బిల్లు పెట్టారు. బిల్సన్నీ పట్టుకుని మందుల షాపుకెళ్ళి ఎంక్వయిరీ చేసాడు. షాపు ప్రొప్రయిటర్ అసలీ బిల్స్ తమిచ్చినవికావన్నాడు. బహుశా ఎవరో దొంగతనంగా అలాంటి బిల్సు ప్రింటు చేయించి వుండొచ్చనే అనుమానం వెలిబుచ్చాడు. దొరికాడు దొంగ అనుకున్నాడా ఆఫీసరు. సీతాపతిగారికి **షోకాజ్** నోటీసు యిచ్చేడు.

కాని అతనూహించినట్టు సీతాపతిగారు ఏం గాభరాపడలేదు. పైగా నోటీసు విత్‌డ్రా చేసుకోమంటూ ఒక కాయితం ముక్క రాసి పడేశారు. ఇది సహించలేని విషయం. యూనియన్ వుందికదాని అతని ధైర్యమై వుంటుంది. చూపిస్తాను నా తడాకా అనుకున్నాడు. మర్నాడు సీతాపతిగారు ఆఫీసుకి వచ్చేసరికి ఆయన టేబిల్‌మీద సస్పెన్షన్ ఆర్డర్సున్నాయ్. సీతాపతిగారు ఆ ఆర్డర్సు చదివారు :

"మీరిచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదు. డొమెస్టిక్ ఎంక్వయిరీ జరపదలుచుకున్నాం. అంతవరకూ మిమ్మల్ని సస్పెన్షన్‌లో వుంచుతున్నాం."

సీతాపతిగారి హృదయంలో అగ్నిపర్వతాలు బద్దలవుతున్నాయ్. గుమాస్తాలందరి హృదయాల్లో ఉద్రేకం కట్టలు తెంచుకుంది.

"మీరేం భయపడకండి. వీడంతు చూస్తాం. మన యూనియన్ సెక్రటరీని స్వయంగా రమ్మని ట్రంకాల్ చేస్తున్నాం" అంటూ ధైర్యం చెప్పబోయారు. కాని ఆయన్ని కుంగదీస్తున్నది భయంకాదు, అవమానం అన్న సంగతి వాళ్ళు గ్రహించలేకపోయారు.

సీతాపతిగారేం మాట్లాడలేదు. మౌనంగా ఆఫీసు బయటికి నడిచారు. తిన్నగా తను మందులు కొన్న షాపుకి వెళ్ళేరు. తను డైరీలో రాసుకున్న బిల్లు నెంబర్లు, తారీఖులు షాపులో కుర్రాడికి చూపించారు. అతను బిల్లు పుస్తకాలన్నీ తిరగేసి పెదవి విరిచాడు.

"ప్చ్... లేవుసార్... మీరు తీసుకున్న బిల్సేవీ యిక్కడ లేవు."


నాలుగువందల ఓల్టుల షాక్ తిన్నట్టు చూసారు సీతాపతిగారు.


"సరిగ్గా చూడు బాబూ... ఆ రోజు ఒక ఎర్రటి తను వుండాలిక్కడ అతనిచ్చేడు."

"అతనా... అతను మా ప్రొప్రయిటరు సార్... పిలుచుకొస్తానుండండి" అంటూ లోపలికెళ్ళాడు ఆ కుర్రాడు.

పొగమంచుకి విరుగుడు

పశ్చిమ జర్మనీలో శీతాకాలంలో రోడ్లన్నీ మంచుతో నిండి ఉంటాయి. పొగమంచు కూడా దట్టంగా వ్యాపించి ఉండటంతో ముందు దారి కనిపించదు. దీని వలన తరచూ రోడ్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ పొగ మంచును కరిగించి రోడ్డు ప్రమాదాలను తగ్గించటానికి ఒక కొత్త పథకాన్ని చేపట్టారు. మంచు దట్టంగా వుండే ప్రాంతాలలో హెచ్చరిక పరికరాలను అమరుస్తారు. మంచుతీవులు ఎక్కువగా ఉన్నపుడు విమానాల ద్వారా కాల్షియం క్లోరైడు ద్రవాన్ని చల్లుతారు. ఇది — 24 డిగ్రీల సెల్షియస్ వద్దకూడా పొగమంచును కరిగిస్తుంది. దీనికోసం 22 విమానాలను సిద్ధంగా ఉంచుతారు. దీనిని మొదట మ్యూనిచ్ సాల్జ్‌బర్గ్ రహదారిపై ప్రయోగాత్మకంగా చేపట్టారు. ఈ ప్రయోగం విజయవంతమైతే ఇతర ప్రాంతాలలో కూడా దీనిని అమలుచేస్తారు.





రెండు నిమిషాల తర్వాత ప్రొప్రయిటర్ బయటికివచ్చాడు. అతన్ని చూడగానే గుర్తు పట్టారు సీతాపతిగారు.

"వాట్ డు యు వాంట్?" ప్రొప్రయిటర్ గొంతులో విసుగు గోచరించింది.

"చూడండి... ఈ బిల్లు మీ దగ్గరే తీసుకున్నాన్నేను... వాటి డూప్లికేట్సు ఉన్నా యేమోనని."

బిల్ నెంబర్లు చూడగానే గుర్తుపట్టాడు ప్రొప్రయిటర్. రెండ్రోజులక్రితం ఎవరో ఆఫీసరు వీటిగురించే ఎంక్వయిరీ చేసారు. అతనే మళ్ళీ ఈ వ్యక్తినికూడ పంపించాడా? బిల్సన్నీ ఓమారు వెతికినట్టు నటించాడు. చివరికి అతను కూడ పెదవి విరిచాడు.

"సారీసార్... మీరేవో తప్పు నెంబర్లు నోటు చేసుకుని వుంటారు."

సీతాపతిగారు తప్పించి మరెవరన్నా ఆ స్థలంలో వుంటే ఆ ప్రొప్రయిటర్ మీదకి అమాంతం ఉరికి చంపేసేవారు. కనీసం చెడా మడా తిట్టేసేవారు. లేదా మరోమారు చూడ మని అభ్యర్థించేవారు. కాని సీతాపతిగారు మాత్రం యివేమీ చెయ్యలేకపోయారు. నిస్సహాయంగా అతనివంక చూస్తూ వుండిపోయారు. ఆయనప్పటికే జరిగిన సంఘటనలతో మూడు వంతులు క్రుంగిపోయారు. కాబట్టి ఏం జరిగి వుంటుందో వూహించగల శక్తి ఆయనలో నశించింది. ఆ రోజు తనిక్కడే మందులు కొన్నారు. బిల్లు కావాలని కూడ అడిగారు.

"రీయింబర్స్‌మెంటుందా?" అడిగాడు ప్రొప్రయిటర్.

ఔనన్నట్టు తలూపాడాయన.

"ఉండండి అయితే యిప్పుడే వస్తా" నని లోపలికెళ్ళి రెండు నిమిషాల్లో బిల్లు బుక్కు పట్టుకొచ్చి తను బిల్లు చింపి యిచ్చాడు. ఇవాళ అదే బుక్ చూస్తే తన బిల్లు లేదు. అంతా కలయో, వైష్ణవమాయో అన్నట్టుంది. లేకపోతే ఏమిటీ వింత? అనుకున్నారు. బహుశా దేముడు తనమీద పగబట్టి వుంటాడు. అంత కంటె ఏంలేదు. ఆ దేముడే తనని రక్షించాలి.

* * *

ఎంక్వయిరీ మొదలయింది.

ఢిల్లీ నుంచి విమానంలో వచ్చేడు యూనియన్ జనరల్ సెక్రటరీ. వస్తూనే మెడికల్ షాపు కెళ్ళి ఎంక్వయిరీ చేసి వచ్చాడు. మిగిలినవాళ్ళ కిచ్చిన సమాధానమే యిచ్చాడు షాపు ప్రొప్రయిటర్. కావాలంటే బిల్సుకూడ చూసుకోమని అతనిముందు పడేశాడుకూడ.

యూనియన్ సెక్రటరీ బుర్ర చురుగ్గా పనిచెయ్య నారంభించింది. స్టాఫ్ చెప్పినదాన్ని బట్టి సీతాపతిగారిలాంటి నిజాయితీ మనిషి ఈ శతాబ్దంలోనే వుండడు. ఎంతటి నిజాయితీపరు లైనా ఒక్కొక్కప్పుడు పరిస్థితుల ఒత్తిడికి తల ఒగ్గక తప్పదని తన అనుభవంలో చాలాసార్లు గ్రహించాడు. సీతాపతిగారు దీనికేం అతీతులు కారు. బహుశా సంసార బాధ్యతలు ఎక్కువవడం వలనో, ఏమో యిలాంటి కక్కుర్తిపని చేసి వుండవచ్చు. అంతమాత్రానికే ఆయనేం ఘోర మైన నేరం చేసినట్టుకాదు. తన సర్వీసులో యింతకంటె పెద్ద పెద్ద ఘోరాలు చేసినవాళ్ళనే చూసాడు. వాళ్ళందరికీ పడాల్సిన శిక్షలు తన వాక్చాతుర్యం ఉపయోగించి తక్కువ శిక్షలుగా మార్పించేడు. డిస్మిస్ అవాల్సినవాళ్ళకి యింక్రిమెంటు పోస్టుపోను చేయించడమో, యింక్రిమెంటు పోస్టుపోను అవాల్సినవాళ్ళకి సెన్స్యూర్ లెటర్‌తో సరిపెట్టించాడు. ఆఫ్టరాల్ వాటన్నిటితో పోలిస్తే సీతాపతిగారు చేసింది చాల మైనర్ అఫెన్స్. పాపం! ఈ ముప్పై ఏళ్ళలో అతను యూనియన్‌నించిఒక్కనాడూ ఏ సహాయం అర్థించలేదుట. చందామాత్రం ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఒకటో తారీఖ్కల్లా చెల్లిం చేస్తాట! అలాంటి సిన్సియర్ మెంబర్‌కి ఈ మాత్రం చెయ్యలేకపోతే ఎలా!

సీతాపతిగారి మీది ఛార్జెస్ చదివి విని పించారు యాజమాన్యం తరఫువాళ్ళు. దీనికి మీ సమాధానమేమిటి అని ప్రశ్నించాడు ఎంక్వ యిరీ ఆఫీసరు.

సెక్రటరీ అందుకున్నాడు:

"అసలు స్టాఫ్‌మీద యిలాంటి ఎంక్వ యిరీ లేమిటి? స్టాఫ్‌ని యిలా ప్రతి చిన్న విషయానికి ట్రబుల్ చేస్తుంటే ఆఫీసులో పనెలా జరుగుతుంది? ఆఫీసు డిగ్నిటీని దిగ జార్చినట్టుకాదా? ఇలాంటి చిన్న విషయానికి ప్రాధాన్యత యిస్తే యాజమాన్యానికి ఒరిగే దేమిటి? అనవసరపు శ్రమ, ఖర్చు తప్పిస్తే... సంసారులన్నాక వారానికో? పది రోజులకో ఎవరో ఒకరికి ఒంట్లో బాగుండక పోవచ్చు. అవన్నీ బిల్సుకింద పెడితే సంవత్సరానికి ముప్పై మూడు బిల్సు పెట్టాల్సొస్తుంది...ఆఫీసు స్టాఫ్‌నంతా మెడికల్ బిల్సు చూడ్డానికే నియమించాల్సి వస్తుంది..."

ప్రవాహంలా సాగిపోతున్నది అతని ధోరణి సీతాపతిగారిక్కూడా అర్థమయిపోయింది. యూనియన్ సెక్రటరీకూడ తనది తప్పుడు బిల్లనే ఉద్దేశ్యంలో వున్నాడు. అందుకే అసలు పాయింటొదిలేసి మరోపక్కనించి నరుక్కొస్తు న్నాడు. అసలు తనకి యూనియన్ సహాయం అవుసరంలేదు. ఏం చెయ్యాలో ముందే నిర్ణ యించుకున్నాడు తను.

పావుగంట నాన్‌స్టాప్‌గా మాట్లాడిన తర్వాత యూనియన్ సెక్రటరీ చెప్పినదాంట్లో సారాంశం...ఇది చాల మైనర్ అఫెన్స్ కాబట్టి సస్పెన్షన్ విత్‌డ్రా చెయ్యమని.

ఎంక్వయిరీ ఆఫీసరు బుర్రగోక్కున్నాడు. అతనికి మహా చిరాగ్గా వుంది. ఈ ఎంక్వయిరీకి రావడం. అతను కూడ సీతాపతిగారి నిజాయితీ గురించి విన్నాడు. కాని తాను మాత్రం ఏం చెయ్యగలడు. కుర్రాఫీసరు చాల పట్టుదలగా వున్నాడు. ఓమారు సీతాపతిగారి వంకా, సెక్ర టరీ వంకా, కుర్రాఫీసరు వంకా చూసాడు. చివరికి తన నిర్ణయం తెలియజేసాడు.

"సరే సస్పెన్షన్ విత్‌డ్రా చేయిస్తాను. కాని మళ్ళీ యిలాంటి పొరబాటు జరగబోదని అతను హామీ యివ్వాలి."

అందరి కళ్ళూ సీతాపతిగారివంక తిరిగాయ్. ఆదర్శాలకోసం పోరాడి పోరాడి అలసిపోయిన వృద్ధవీరుడిలా వున్నారాయన.

"ఒక్క సహాయం చెయ్యండి చాలు" కళ్ళలో నీళ్ళు తిరుగుతూంటే గాద్గదికంగా అన్నారు.

"చెప్పండి" సానుభూతిగా అన్నాడు ఎంక్వయిరీ ఆఫీసరు. సీతాపతిగారు రెండు చేతులూ ఎత్తి అతనికి నమస్కరించేరు. అతని చేతులు సన్నగా వణుకుతున్నాయ్.

"నన్ను రాజీనామా చెయ్యనివ్వండి."

అందరూ ఒక్కసారి తుళ్ళిపడ్డారు...అతని నిర్ణయం తెలిసి.

"ఆ వే శ ప డ క ం డి... ఇందులో..." అనబోయాడు ఎంక్వయిరీ ఆఫీసరు.

"క్షమించండి నేనేమీ ఆవేశంలో అనడం లేదు. బాగా నిర్ణయించుకునే వచ్చానిక్కడికి" ఆయన మాటల్ని మధ్యలోనే తుంచివేస్తూ అన్నారు సీతాపతిగారు.

ఎంక్వయిరీ ఆఫీసరు చాలాసేపు దీర్ఘంగా ఆలోచించాడు. తొందరపడి నిర్ణయాలు తీసుకునేంత పసిపిల్లాడేమీ కాదు సీతాపతిగారు. ఆయన అహం బాగా దెబ్బతిన్నట్టుంది. ఇక చెప్పినా లాభం లేదనే సంగతి గ్రహించాడు.

"సరే అలానే చేద్దాం... నిన్నటి తారీఖుతో

నిజాయితీ ! నీ విలువెంత?

రాజీనామా పత్రం యివ్వండి... మీకిచ్చిన మెమోలు కూడ వాపసివ్వండి."

రెడీగా రాసిపెట్టుకున్న రాజీనామా పత్రాన్ని, మిగిలిన మెమోల్ని జేబులోంచి తీసి టేబిల్‌మీదుంచేరు సీతాపతిగారు. లేచి నించుని అందరికీ ఓ మారు నమస్కారం చేసి మారు మాట్లాడకుండా క్యాబిన్ తలుపు దీసుకుని బయటికి నడిచారు. అందరి హృదయాలు చ లి ం చి పో యా యి. ఎంక్వయిరీ యింత విషాదంగా పరిణమిస్తుందని వాళ్ళు కలలోకూడ వూహించలేదు.

*   *   *

ఆఫీస్ స్టాఫంతా క్యాబిన్ బయట గుమిగూడి వున్నారు. సీతాపతిగారు వాళ్ళవంకైనా చూడలేదు. కనీసం తన టేబిల్ దగ్గరికైనా వెళ్ళలేదు. భారమైన అడుగులతో ఆఫీసు బయటికి నడిచారు. ఆయన్ని పలకరించడానికి ఎవరికీ ధైర్యం లేకపోయింది.

"అయిపోయింది ! ఈ ఆఫీసుతో తనకి రుణం తీ రి పో యి ం ది. కాని ఈ విధంగా ముగుస్తుందని తనేనాడూ అనుకోలేదు. అయినా తనిందులో బాధ పడాల్సిందేమీలేదు. తనకి మహా అయితే మరో అయిదేళ్ళ సర్వీసుంటుంది. దిక్కుమాలిన ఆ అయిదేళ్ళ సర్వీసు కోసం తన ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టి బ్రతకలేదు."

"సీతాపతిగారూ ..."

వెనక్కి తిరిగి చూసారు సీతాపతిగారు. కుర్రగుమాస్తా ఒగర్చుకుంటూ పరిగెత్తుకొచ్చాడు తన దగ్గరికి.

"సార్ ... రిజైన్ చేసేసారుట కదసార్... నా దొక్కమాట విని వెళిపోండి సార్" అతను సీతాపతిగారి రెండు చేతుల్నీ తన చేతుల్లోకి తీసుకుంటూ అన్నాడు. అతని కళ్ళు డైరెక్టుగా ఆయన మనస్సులోకి చూస్తున్నట్టుగావున్నాయ్. "మిగిలినవాళ్ళ సంగతేమో కాని...నేను మాత్రం మిమ్మల్ని పూర్తిగా నమ్ముతున్నాను సార్."


సీతాపతిగారు మాట్లాడలేదు.

"చాలు ! అమృతంలాంటి ఈ ఒక్కమాట చాలు బాబూ. ఈ ప్రాపంచిక విలువలన్నిటికంటె అతీతమైన నీ అభిమానం ఒక్కటి చాలు నేను ధైర్యంగా బ్రతకడానికి" అని మనస్సులోనే ఆ కుర్రాడికి కృతజ్ఞతలు తెలిపారు.

నెమ్మదిగా అతని భుజంతట్టి ముందుకి సాగిపోయారు. ఆయన వైఖరి అర్థంకాక అలా నిర్విణ్ణుడై చూస్తూ ని ల బ డి పో యా డా యువకుడు.

*   *   *

బజార్లోంచీ వెళుతున్నారు సీతాపతిగారు



ఎవరయినా కుక్కకి తమ రచనని అంకితం ఇస్తారా? ఇవ్వరూ? అయితే, వినండి! మరాఠీలో అటువంటి పుస్తకమే ఉంది. సుప్రసిద్ధ మహారాష్ట్ర రచయిత గడ్కారా తన నాటకాన్ని ఒకదానిని ఒక కుక్కకి అంకితం ఇచ్చారు. ఆ కుక్క కథే గనుక మీరు వింటే గడ్కారా అంకితంలో ఎంత ఔచిత్యం ఉందో మీకు తెలుస్తుంది.

ఆ కుక్క ఛత్రపతి శివాజీది. ఆయనకి అదంటే ప్రాణం. కోటకి వెళ్లినా, యుద్ధానికి వెళ్లినా, చివరికి రాజభవనంలో ఎక్కడ ఉన్నా ఆయనతో ఉండవలసిందే.

ఒకనాడు శివాజీ రాయఘర్ కోటలో మరణించాడు. దేశం మారుమూలలనుంచి ఎందరో ప్రజలు తమ ప్రియతమ ఛత్రపతికి ఆఖరిసారిగా తమ అంజలి అర్పించటానికని వచ్చారు.

చితి చుట్టూ వేలాది సైనికులు కళ్ల నీళ్లతో, వినమ్రులై తమ నాయకునికి సెలవు చెప్తున్నారు. భేరీలు మోగాయి. ఫిరంగులు పేలాయి. చందనపు చెక్కలతో పేర్చిన చితి మంటలు పైకి లేస్తున్నాయి. ఒక నిముషం గడిచింది. ఇంతలో శివాజీ కుక్క పరిగెత్తుకుంటూ వచ్చి జ్వాలలోకి దూకింది. ఈ దృశ్యాన్ని చూసిన ప్రజలంతా చకితులయ్యారు.

కొన్ని దినాల తర్వాత శివాజీ సమాధి నిర్మించారు. ఆయన సమాధి పక్కనే ఆయన కుక్కకికూడా ఒక సమాధి కట్టారు.

రాయఘర్ కోటలో నేటికీ ఈ రెండు సమాధులని చూడవచ్చు. మానవుడికీ మూగ జంతువుకీ మధ్య స్నేహం ఎంత ప్రగాఢమయినదో ఇవి తెలుపుతాయి. ●

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
1966 ఆగస్టు 19
సంచిక నుంచి

ఉన్నట్టుండి ఏదో బంధం వేసినట్టు కాళ్ళు రెండూ ఆగిపోయాయ్. రోడ్డుకి అవతల పక్క కనిపిస్తున్న బోర్డువంక చూసారు.

"ఆదర్శ్ మెడికల్ స్టోర్సు."

ఇదే షాపులో తాను మెడిసిన్స్ కొన్నాడు! లేదు— కొన్నట్టు భ్రమించాడు! అదే చిత్రం. మళ్ళీ తల వంచుకుని నడకసాగించారు.

అంత రష్‌లోనూ సీతాపతిగారు షాపు దగ్గర ఆగి వెళ్ళడం గమనించాడు షాపులోని కుర్రాడు. గబగబా షాపులోంచి బయటికి పరిగెత్తి రోడ్డు క్రాస్‌చేసి ఆయన్ని చేరుకున్నాడు.

"సార్ ... సార్."

సీతాపతిగారు వెనక్కి తిరిగారు.

"సార్... సార్... ఆ రోజు బిల్సు గురించి అడిగింది మీరేకద సార్" ఆ కుర్రాడు గొంతులో ఏదో చెప్పాలన్న ఆత్రుత!

ఔనన్నట్టు తలూపారు సీతాపతిగారు.

"సార్... మీరెవ్వరికీ చెప్పనంటే మీకో రహస్యం చెప్తాను సార్" అటూ యిటూ చూసి అన్నాడా కుర్రాడు.

"ఏమిటి?" నిర్లిప్తంగా అన్నారు సీతాపతిగారు.

"సార్... ఆ రోజు బిల్సు గురించి మీరడుగుతే తనకేం తెలీదన్నట్టు నటించాడు కద సార్ మా ప్రొప్రయిటరు. అతనలా నటించడానికో కారణంవుంది సార్. మా షాపులో నకిలీ మందులమ్ముతున్నట్టు ఓసారి ఎవరో కంప్లైంటిచ్చారు సార్... అప్పుడెవరెవరో వచ్చి ఎంక్వయిరీలు చేసి చివరికి షాపు లైసెన్సు కాన్సిల్ చేసేశారు సార్... మళ్ళీ ఏదో తంటాలు పడి మారుపేరుతో మరో లైసెన్సు సంపాదించేడు సార్ మా ప్రొప్రయిటరు. అయినా నకిలీ మందులు అమ్మడం మాత్రం మానలేదు సార్.. బిల్లడగరన్న ధైర్యం వున్నవాళ్ళందరికీ అవమ్ముతూంటాడు సార్... మొన్న మీకూ అవే అమ్మేడు సార్... తీరా మీరు బిల్లు కావాలని అడిగేసరికి ఏం చెయ్యాలో తోచక లోపలికెళ్ళి ఓ పాత బిల్లు పుస్తకంలో వాళ్ళబ్బాయి చేత బిల్లు రాయించి మీకిచ్చేశాడు సార్... కాని తర్వాత్తర్వాత ఎవరెవరో వచ్చి ఈ బిల్సు గురించి ఎంక్వయిరీలు చెయ్యడం మొదలుపెట్టేసరికి భయపడి అవన్నీ కాల్చేశాడు సార్... సార్.. మళ్ళీ లైసెన్సు కాని కాన్సిల్ చేస్తారా సార్."

సీతాపతిగారికి మరేం వినపడ్డంలేదు. జరిగిందంతా యిప్పుడే అర్థమవుతున్న దాయనకి. "ఒక పొరబాటు కప్పిపుచ్చుకోవడంకోసం మరో పొరబాటు చెయ్యడానికి ఏ మాత్రం సంకోచించని ఈ వ్యవస్థ ఒక విషవలయం లాంటిది. అందులో పడ్డ నిజాయితీకి లభించే విలువెంత?" ఆలోచిస్తూ ముందుకి సాగిపోయారాయన. ★

వింధ్యవాసిని సీరియల్: గోరంత దీపం

31 **(గత సంచిక తరువాయి)**

పాఠకుల్లో రాజకీయ, ఆర్థిక చైతన్యం కలిగించటమూ, కొంత కాలక్షేపాన్ని అందివ్వటమూ మాత్రమే ఒక పత్రిక బాధ్యత కాదు అంతకుమించినదేదో ఉంది అని విశ్వమూర్తి నమ్మాడు మొదట్నించీ.

స్వాతంత్ర్య పోరాటంలో దేశప్రజలని ఏకం చేసి కలిసికట్టుగా నడిపించటంలో, భారతీయ వార్తా పత్రికలు వహించిన పాత్ర ఎంతటిదో ఆతనికి తెలుసు. కానీ బాల్య వివాహాలు, సతీసహగమనం లాంటి మూఢనమ్మకాలను పత్రికా ముఖంగా ఖండించిన రాజారాం మోహనరాయ్ వంటి నాయకుల ధైర్యమూ, మనస్థైర్యాలే,అతనికి ఎప్పుడూ గుర్తుంటాయి.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, పత్రికా రచన వ్యాపారంగానూ, పత్రికల ప్రచురణ పరిశ్రమగానూ మారిపోయాయి. ప్రజాస్వామ్య పరిరక్షణే మా ధ్యేయం అని చెప్పుకుంటున్నాయి నేటి వార్తా పత్రికలు. అటువంటి లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని కలిగించటానికే ప్రాముఖ్యత నివ్వటం, పెద్ద పెద్ద జాతీయ పత్రికలకే తగును.

తన 'గోరంత దీపం' ఒక చిన్న పత్రిక. అది చదవబడే ప్రాంతమూ పరిమితమే. ప్రాంతీయ, జిల్లా, గ్రామ రాజకీయాలని వదిలివేస్తే, తన పత్రికలో సాంఘిక సమస్యలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వచ్చాడు విశ్వం. మత వర్ణవిభేదం, సాంఘిక ఆర్థిక అసమానతలు, మత కలహాలు — ఇటువంటి సమస్యలు వాటివల్ల జరిగే నష్టాలు, ప్రజలకి బోధపరచి, ఆలోచింప జేయగలిగితే తన పత్రిక ధ్యేయం పూర్తి అయినట్లే అనుకున్నాడు. ఇందుకు ఆయా విషయాలని గురించి రచయితలు కల్పించి రాసే కథలు, కబుర్లకన్నా, నిజజీవితంలో అలాంటి సాంఘిక సమస్యలకి బలి అయి కష్టనష్టాలు అనుభవిస్తున్న వ్యక్తులని గూర్చి వ్రాయబడిన జరిగిన కథలే, పాఠకుల్లో సులభంగా మానవత్వాన్ని మేల్కొల్పుతాయి అన్నది అనుభవ పూర్వకంగా అర్థం అయింది విశ్వమూర్తికి. జరిగిన కథలని, చక్కని భాషలో మనసుకో హత్తుకునే విధంగా వ్రాయగల శక్తి హరిప్రసాద్‌లో ఉందని, అతను తమ ఆఫీసులో చేరిన మొదటి రోజుల్లోనే గుర్తించాడు విశ్వం.

రాయలసీమ మొత్తంలో, ఎక్కువమంది మహమ్మదీయులు నివసించే వూరు కర్నూలే. కాని తెలంగాణాజిల్లాలకి భిన్నంగా, ఇక్కడ హిందువులు, మహమ్మదీయులు కలిసికట్టుగా, విభేదాలు లేకుండా ఉంటారు. చక్కని ఉర్దూ మాట్లాడే ఎందరో హిందువుల్లాగే, మంచి తెలుగు మాటలాడే ముస్లింలూ ఉన్నారు. ఈ శాంతి యుత సహజీవనాన్నే ప్రోత్సహించే విధంగా, తన భావాలని తెలియజేసేందుకు విశ్వం, రావ్, రహీమ్ అనే ఇద్దరు స్నేహితుల పాత్రలని సృష్టించాడు. వారు ఇద్దరూ ప్రతీనెలా, మొదటి వారంలో పాఠకులని పలుకరించి వెళతారు.

ఎన్నో అనాథ ఆశ్రమాలకి, వరదబాధితులు, క్షామ బాధితుల సహాయ సంఘాలకీ, భికుకులు కుష్టురోగుల పునరుద్ధరణ గృహాలకీ స్వయంగా ఎక్కువ ధన సహాయం చేయలేకపోయినా, పత్రిక ద్వారా, పాఠకులకి విజ్ఞప్తిచేసి, చందాలు సేకరించటానికి వెనుదీసేవాడు కాదు. అందుకోసం ఎంత అడ్వర్టయిజ్‌మెంట్ స్పేస్ అయినా కేటాయించటం తప్పనిసరిగా చేస్తాడు విశ్వమూర్తి.

ఇలా తన ఆలోచనలనీ, ధ్యేయాలనీ, అనుభవాలనీ లేఖారూపకంగా హరికోసం వ్రాస్తూ ఉంటే, ఒకటి వెనక ఒకటిగా ఎన్నో సంఘటనలు గుర్తొస్తున్నాయి విశ్వమూర్తికి. అలా అన్నీ వ్రాసుకుంటూ పోవాలంటే, ఆ రాత్రి కాదు కదా, మరో వారం రోజులు కూర్చుని వ్రాసినా వ్రాయలేనేమో అనిపించింది.

కానీ దాదాపు పది సంవత్సరాల క్రితం జరిగిన ఒక సంఘటనని మాత్రం అతను ఎప్పుడూ మరచిపోలేదు.

మామూలుగా ఆఫీసుకి విశ్వమూర్తిని చూసేందుకు ఎవరొచ్చినా ఒక అటెండరో, జర్నలిస్టో వచ్చి వారి వివరాలు, వారి అవసరమూ తెలుసుకోవటానికి ప్రయత్నిస్తారు. ఆ వచ్చిన వ్యక్తి ఒకవేళ విశ్వంతో తప్ప మరెవరితోనూ మాట్లాడేందుకు ఇష్టపడక పోయినట్లయితే విషయం విశ్వం దగ్గరికి వస్తుంది. తన వీలును బట్టి, తనకోసం వచ్చిన ఎవరినీ తిరగ్గొట్టకుండా ఉండేందుకే ప్రయత్నిస్తాడు విశ్వం.

ఆవేళ సోమవారం. అప్పుడే ఆఫీసుకు వచ్చి రాబోయే సంచిక ప్రూఫుల్లో ముఖ్యమయినవి చూస్తూ కూర్చుని ఉన్నాడు విశ్వమూర్తి.

జరిగిన కథ — 13: హరి పుస్తకం 'కదిలే బొమ్మల చరిత్ర'కి నవ్య సాహితి అవార్డు వచ్చింది. ఈ విషయం విని పరశురాం, విశ్వమూర్తిగార్లు సంతోషపడతారు. హరి పుస్తకాన్ని పబ్లిసైజ్ చేసేందుకు టూర్‌కు వెళితే బాగుంటుందని అతనికి సూచిస్తుంది రమణ. పరశురాం హరిని తన కూతురు అరుణని పెళ్లి చేసుకోమని కోరగా హరి తను, రమణ వివాహం చేసుకోడానికి నిశ్చయించుకున్నట్లు చెప్పేస్తాడు. తను రమణ పెళ్లి విషయం ఆలోచించనందుకు చింతిస్తాడు పరశురాం. పరశురాం తమ్ముడు ప్రకాశం కూతురు రమణ. ఆ పిల్లను చేరతీసి పెంచుతాడు విశ్వమూర్తి. విశ్వం తన కూతురు రమణ పెళ్లి విషయం హరితో మాట్లాడను వెళ్లి రమణ తన స్వంత కూతురు కాదని చెపుతాడు. హరి తను పరశురాం మేనల్లుడనని, రాజ్యలక్ష్మి కొడుకునని విశ్వం మూర్తితో చెపుతాడు, 'గోరంత దీపం' పత్రిక స్థాపించిన వైనం, అది పైకి వచ్చిన తీరు గురించి తలపోస్తాడు విశ్వమూర్తి. 'గోరంత దీపం' పత్రిక దినదినాభివృద్ధి చెందుతోంది. పరశురాం కట్టించిన బిల్డింగ్‌లోకి పరశురాం అండ్ కం., 'గోరంత దీపం' పత్రిక ఆఫీసు మారిపోయాయి. అనంతపురంలో తన స్నేహితుని కూతురి పెళ్లికి రమణని వెంటపెట్టుకొని వెళుతాడు విశ్వమూర్తి. విక్టోరియా నర్సింగ్ హోమ్‌లో ఒక అస్తమా పేషంటు నర్సు మేరీ నిర్లక్ష్యానికి బలైపోయాడనే వార్త 'గోరంత దీపం' పత్రిక మొదటి పేజీలో ప్రచురిస్తాడు విశ్వమూర్తి, ఆ సిస్టర్‌ని ఆ వార్త చదివిన వారంతా యాగీ చేయగా ఆమె నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంగతి తెలిసి ఆమె మరణానికి పరోక్షంగా తను కారణమయ్యానని కుమిలిపోతాడు విశ్వమూర్తి.

ఇంతలో రామ్మూర్తి వచ్చాడు లోపలికి.

ఏమిటన్నట్లు తలెత్తి చూశాడు విశ్వం.

"సార్ ! మిమ్మల్ని చూడాలని ఒకతను వచ్చాడు. రెండు కాళ్ళూ లేవు. చక్రాల బండిలో వచ్చాడు ఒక్కడే. మీతో తప్ప ఎవర్తోనూ ఏమీ చెప్పనంటున్నాడు."

"ఉహూ ... సరే... మీరిద్దరూ వెళ్ళి సహాయం పట్టి తీసుకొస్తారా ఇక్కడికి ?"

మరో రెండు నిముషాల్లో విశ్వం ఎదురుగా ఉన్న కుర్చీలో ఆసీనుడయ్యాడు ఆ కుంటి అతను.

"ఏమయ్యా నీ పేరేమిటి ?"

విశ్వం పలకరించితేనే చాలు అని కాచుకుని ఉన్నవాడిలా చెప్పాడు అతను, "నా పేరు పార్థసారధి సార్ ! ఉదయం బస్టాండు దగ్గిర ఒక పెద్దమనిషి, నా కథ విని, మీ దగ్గరికి వెళితే నాకు సహాయం లభిస్తుందని చెప్పారు సార్... అందుకే మీతోనే మాట్లాడాలని వచ్చాను."

ఇతను చూడబోతే కుంటివాడయినా, భిక్షం అడుక్కునేవాడిలా మాత్రం లేదు. ఇతను తన నుండీ ఎటువంటి సహాయం కోరుకుంటున్నాడో అర్థం కాలేదు విశ్వానికి.

"నా దగ్గరికి వెళ్ళమని చెప్పిన ఆయన ఎవరోయ్ ?"

"ఆయనెవరో మీకు తెలిసి ఉండదని ఆయనే చెప్పాడు సార్.. ఆయన ఎన్నో ఏళ్ళుగా మీ 'గోరంత దీపాన్ని' చదువుతున్నాడట. నన్ను గురించి మీకు చెప్పుకుంటే, నా కథని మీ పత్రికలో వేసి నాకు సహాయం చేస్తారని కూడా ఆయనే అన్నారండి."

"చెప్పమంటారా ?" అన్నట్లుగా చూసాడతను విశ్వం ముఖంలోకి. తల పంకించాడు విశ్వమూర్తి, చెప్పమన్నట్లు.

"మా స్వంత ఊరు ఇదేనండి కానీ ఎప్పుడో పదేళ్ళక్రితం ఇంట్లో నించీ పారిపోయి, బొంబాయి వెళ్ళేనండి. ఇంతకీ ఎందుకు వెళ్ళిందీ చెప్పలేదు కదూ ? నాకు చదువు సరిగ్గా అంట లేదండి. అందుకని వ్యాపారం చేయాలని ఇష్టంగా వుండేవాణ్ణి. మా నాయనకది ఏమాత్రమూ ఇష్టంలేదు. ఎన్నిసార్లు ఫెయిల్ అయినా సరే చదువే సాగించాల్సిందే అని ఒత్తిడి తెచ్చాడండి.

"ఏమయితే అయిందని నాకు ఇరవయి ఏళ్ల వయసున్నప్పుడు, ఇంట్లోనించి రెండువేలు తీసుకుని బొంబాయి వెళ్ళిపోయాను. అంత పెద్ద ఊరు ఎప్పుడూ చూసిన వాణ్ణి కాదు కద ! అసలే అక్కడ మోసం ఎక్కువ. ఒకరిద్దరు బ్రోకర్లమని చెప్పి, చిన్న వ్యాపారం పెట్టుకుందుకు సహాయం చేస్తామని నమ్మించి నా దగ్గర సగం డబ్బు కొట్టేసారు. ఇంకెవర్నీ నమ్మి లాభం లేదనుకుని, కొన్నిరోజులపాటు వూరంతా తిరిగి చూసాను. పనేమీ చేయకుండా తిని కూర్చుంటే, దగ్గర డబ్బు ఎంతసేపు నిలుస్తుంది ? మెల్లిగా అదీ తరిగిపోతోంది. నా అదృష్టం కొలదీ ఒక చిన్న బట్టల కొట్టులో సేల్స్‌మాన్‌గా ఉద్యోగం దొరికింది. పగలు, సాయంకాలం షాపులో పని చేయటం, రాత్రిళ్ళు, రైల్వేస్టేషన్లలో, బస్టాండ్లలో చిన్న చిన్న వ్యాపారాలు చేయటం ఇలా కొన్నాళ్ళు జరిగింది.

"ఒకసారి మా యజమాని, కొన్ని బట్టల పార్సిళ్లు వచ్చినప్పుడు విడిపించుకునేందుకు తగినంత సొమ్ము లేక అవస్థ పడుతోంటే నేను వడ్డీ లేకుండా అప్పు ఇచ్చాను. ఈ మేలు ఆయన మరచిపోలేదు. తర్వాత ఒకటిరెండుసార్లు అలాగే జరిగింది. నా మీద మంచి అభిప్రాయం మరింత బలపడింది.

'వ్యాపారంలో పార్ట్‌నర్‌గా చేరతావా ?' అనడిగాడొకరోజు.

"బొంబాయి చేరిన కొన్ని రోజులలోపలే, ఇక్కడ ఏ విధంగా జీవితం సాగిస్తే తక్కువ ఖర్చులో జరిగిపోతుందో తెలుసుకున్నాను. నా దగ్గర బాగానే డబ్బు మిగిలింది. చేరాను పార్ట్‌నర్‌గా. నా అదృష్టంఏమో, నేను చేరిన తర్వాత వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి చెందింది.

"పెళ్ళి చేసుకుందామనుకున్నాను. మా యజమాని మరణించాడు అకస్మాత్తుగా. అప్పటికి, ఇద్దరమూ సమాన భాగస్తులుగా ఉన్నాము. బ్రతికుండగా అతనికి మాట ఇచ్చిన ప్రకారం, తన భాగానికి సమానం అయ్యే క్యాష్ అతని కుటుంబానికి ఇచ్చి, షాపు నా స్వంతం చేసుకున్నాను. అతనికి కొడుకులు లేరు వ్యాపారం





గుడివాడ కళావాహినివారు ఇటీవల డా. సి. నారాయణరెడ్డిగారికి సన్మానం చేసిన సందర్భంగా తీసిన చిత్రం. సన్మానిస్తున్న సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. ఆర్. దాస్, సంస్థ అధ్యక్షుడు శ్రీ మల్లెల మల్లిక్‌లని చిత్రంలో చూడవచ్చు.

చూసుకుందుకు. అందుకే ఈ ఏర్పాటు చేసుకున్నాడు.

''షాపు మరొక కొత్త కొట్టులోకి కొంచెం జనసమ్మర్దం ఉన్నచోటికి మార్చాను. మంచి షో కేసులు తయారుచేయించి రంగు రంగుల బొమ్మలతో నింపేను. నిజానికి నాకు బొంబాయి లోనే స్థిరపడిపోవాలనే ఇష్టంలేదు. బాగా డబ్బు సంపాదించిన తర్వాత, షాపు అమ్మేసి కర్నూలుకి మా అమ్మ నాన్నలదగ్గరికొచ్చి, ఇక్కడే ఏదయినా వ్యాపారం చేసుకోవాలని వుండేది నా మనసులో.

''అంతా నేను అనుకున్నట్లుగానే జరిగితే, నా గతి ఇలా ఎందుకుండేది ? ఒక ఏక్సిడెంట్‌లో రెండు కాళ్ళూ తెగిపోయినాయి. ఆరు నెలలు ఆసుపత్రిలో పడి, చక్రాలబండిలో బయటి కొచ్చాను. అన్ని రోజులు షాపు మూతపడింది. తిరిగొచ్చి చూసుకుంటే షాపు మొత్తం ఖాళీ అయింది. దొంగలుపడ్డారని ఒకరూ, నా దగ్గర పనిచేసే సేల్స్‌మన్ ఇద్దరూ కలిసే ఈ పని చేశారని ఒకరూ అన్నారు. ఎవరయితేనేం, సర్వం దోచుకుని వెళ్ళిపోయారు.

''ఆస్పత్రి ఖర్చులకి పోగా మిగిలిన డబ్బు పుచ్చుకుని కర్నూలు వచ్చేశాను. నా ఖర్మమేమో, నేను వచ్చేసరికి, మా అమ్మా, నాన్నా చనిపోయి ఏడాది అయింది. నా అన్నవాళ్ళు,నన్ను ఆదరించే వాళ్ళు లేకుండా పోయారు. కాళ్ళు లేనివాడి నయినా నా బ్రతుకుతెరువు నేను చూసుకోవల సిందే. తప్పదు, అని తెలిసింతర్వాత ఈ మూడు చక్రాల సైకిలు కొనుక్కున్నాను. ఇందులో కూర్చునే వూరంతా తిరుగుతాను. జంగిడిలో సిగిరెట్లు, పల్లీలు, చెరుకు ముక్కలు, మిఠాయిలు లాంటివి బస్టాండులో, సినిమాహాళ్ళ దగ్గరా అమ్ముకుంటాను. ఏదో నా బ్రతుకు ఇలా జరిగిపోతోంది. ఇప్పటికిది చాలు.

గోరంత దీపం

''కానీ నాకు మాత్రం ఎప్పుడో ఒకరోజు నా అదృష్టం మళ్ళీ బాగుపడుతుందనీ, తిరిగి ఓ పెద్ద వ్యాపారాన్నే చేయలేకపోననీ నమ్మకమే.'' చెప్పటం ముగించాడు పార్థసారథి.

ఆ కథ విశ్వం మనసుని బాగా కదిలించి వేసింది. 'ఆశ' అన్నది ఇంత గొప్పగా పని చేస్తుందా ? అని ఆశ్చర్యం కలిగింది. ఎంత చిత్రమయిన వ్యక్తి ఇతను ? ఏళ్ళతరబడి కష్టపడి సంపాదించిన సొమ్ము అంతా పోయినా, రెండు కాళ్ళు పోయినా, నా అన్న వాళ్ళులేని ఒంటరి తనానికి గురి అయినా, అతను ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదు. అదే అతన్ని ముందుకి నడిపిస్తోంది. చిన్నచిన్న కష్టాలకీ, భయపడి ఆత్మహత్యకి పాల్పడే వారికీ, ఏలోపం లేకున్నా పని చేయలేని సోమరితనపు జబ్బుతో అడుక్కు తినేవాళ్ళకీ, ఇతని కథ ఆదర్శం కావాలి— అని అనుకున్నాడు.

కొన్ని ప్రశ్నలు వేసి, ఇంకా తనక్కావలసిన వివరాలు రాబట్టుకున్నాడు. తరువాత అతన్ని బయటున్న అతని బండిలో కూర్చోబెట్టి, రెండు ఫోటోలు తీయించి, పంపించేశాడు.

పార్థసారథి కథ 'గోరంత దీపం'లో వచ్చిన నెలరోజులకి, ఊళ్ళో ఒక పెద్ద హోటల్లో బిల్స్ వ్రాసే ఉద్యోగం అతనికి ఇచ్చారని తెలిసి సంతోషించాడు విశ్వమూర్తి. కానీ అతనా ఉద్యోగం ఎక్కువ రోజులు చేయలేదు. ఆరునెలల తర్వాత మళ్ళీ విశ్వాన్ని కలిసాడు. వీళ్ళ ఆఫీసు ఉన్న వీధి చివర్లో, బడ్డీకొట్టు పెట్టుకుంటున్నానని చెప్పేడు.

అదీ రెండేళ్ళే. 'గోరంత దీపం' ఆఫీసు కొత్తగా కట్టించిన బిల్డింగులోకి మారిన తర్వాత, పరశురాం అనుమతితో ఆఫీస్ ఆవరణలో క్యాంటీను ఒకటి ప్రారంభించాడు పార్థసారథి.

32

విశ్వమూర్తి కూతురు పెళ్ళి సుధామయి హోటల్లో చేశాడు. పెళ్ళికి హరిప్రసాద్ స్నేహితుడు రావు వచ్చాడు హైదరాబాదునుంచీ. అతడిమీద పరశురాం, విశ్వాలకి వేరువేరుగా అభిప్రాయాలు ఏర్పడినాయి. ''మంచి డాషింగ్ టైప్'' అనుకున్నాడు విశ్వం.

పరశురాంకి మాత్రం రావుని చూడగానే అంత మంచి అభిప్రాయం ఏర్పడలేదు. అసలే అతివాగుడు మనుషులు అతనికి నచ్చరు. మరి రావేమో, పదిమంది గుంపులో ఉన్నా, తను ఏకధాటిగా మాట్లాడుతూ వుంటే, మిగతా తొమ్మండుగురు చెవులప్పగించి వినాల్సిందే తప్ప మాట్లాడే ఛాన్సు ఇవ్వడు.

రిసెప్షన్ సాయంత్రం పరశురాం ఇంట్లో ఏర్పాటు చేశారు. సరికొత్త సూటు, కోటు బటన్ హోల్‌లో గులాబీ పువ్వు, తళతళలాడు తున్న బూటుతో పెళ్ళికొడుకు కంటే గ్రాండ్‌గా కనిపిస్తున్నాడు రావు. మాటలలో తన ఉనికిని అందరికీ తెలియజేయటమూ అతనికి అలవా టయిన విద్యే.

గార్డెన్ అంతా షామియానా వేసారు. చిన్న రౌండ్ టేబిల్స్, కుర్చీలు వేసి ఉన్నాయి అక్కడక్కడా. మల్లె పందిర్లు, రోజా గుబుర్ల నిండుగా రంగురంగుల లయిట్లు, ఉండి ఉండి ఆరిపోతూ వెలుగుతూ ఉన్నాయి. మెల్లిగా రికార్డు సంగీతం వినవస్తోంది.

వస్తున్న అతిథులొక్కొక్కర్నీ ఆహ్వానించే పని కరుణదే. ఆమె ఈ మధ్య పరికిణీలు, మాక్సీలు మానేసి చీరలు కట్టుకుంటోంది. స్కైబ్లూకలర్ షిఫాన్ జార్జెట్ చీర కట్టుకుం దివాళ.

నెల రోజులుగా కాలేజీకి సెలవులు, కరుణకి. ఇంట్లోనే వుండి కొద్దిగా లావెక్కింది. అంత పొడగరీ కాదు. తల్లో పెట్టుకున్న ఒకే రోజా పువ్వుతో పోటీ పడుతున్నాయి గుండ్రటి గులాబీ రంగు బుగ్గలు. మొత్తంమీద అసలు వయసుకన్నా, చిన్న పిల్లలాగా కనిపిస్తుంది. అసలా అమ్మాయిచీరలో కనిపిస్తుంటే, ఒకప్పుడు తను ట్యూషను చెప్పిన అల్లరి కరుణ అప్పుడే పెద్దదయిపోయిందా అనిపిస్తుంది హరిప్రసాద్‌కి.

ఎంట్రెన్స్ దగ్గిర నిలుచుని, పూగుచ్ఛా లతో అతిథులకి స్వాగతం చెబుతూ మధ్యమధ్యలో, దూరంగా ఓ టేబిల్ దగ్గిర నిలుచుని ఎవరితోనో మాట్లాడుతున్న హరి వంక చూస్తోంది కరుణ.


ఊళ్ళో బెస్ట్ టెయిలర్ కుట్టిన తెల్లని తెలుపు టెరీవూల్ సూట్‌కి, నలుపు చుక్కలున్న క్రీమ్ కలర్ జోడియక్ టై చక్కగా అమిరింది హరికి. ఆ తుమ్మెద రెక్క మీసాలు తప్పిస్తే, అచ్చం రాజేష్‌ఖన్నాలా ఉన్నారు మాస్టారు అనుకుంది కరుణ. మామూలుకన్నా పొడవుగా



శరీర సౌష్ఠవం వికసిస్తుంది-అన్నీ సమకూర్చుకున్నట్టు.

ఒయాసిస్ సోప్.

ఇది మీ జీవితంలో విశ్వాసాన్ని నింపుతుంది. పాల తెలుపు, స్వచ్ఛమైన ఆకుపచ్చ, లైట్ పింక్ రంగుల్లో.



భారతదేశపు ఒకే ఒక ప్రసిద్ధి చెందిన సోప్ పాల తెలుపు రంగులో.

టాయ్‌లెట్ సబ్బు.

ప్రతి క్షణంలో జీవితాన్ని అనుభవిస్తున్నట్టు, మీలో విశ్వాసాన్ని రేకెత్తిస్తుంది.

ఓస్వాల్ ఆగ్రో మిల్స్ లిమిటెడ్, న్యూ ఢిల్లీ వారి నాణ్యమైన ఉత్పాదన.

గోరంత దీపం

కనిపిస్తున్నారు కదూ అనుకుంది. అసలు సంగతి ఆమెకి తెలీదు.

పెళ్ళి కోసం అతని బట్టలన్నీ తనే సెలక్ట్ చేసి, అప్ టు డేట్ ఫ్యాషన్‌లో కుట్టించింది రమణ. తాను కొంచెం పొట్టి అనే ఫీలింగ్ అతన్లో ఉందని గ్రహించింది. అందుకనే ప్రత్యేకంగా ఆర్డర్ చేసి, రెండంచీల స్ప్రింగ్ సోల్స్‌తో షూ తెప్పించింది. అవి వేసుకుని రమణ పక్కన నిలుచుని, అద్దంలో చూసుకుని, "ఊ! ఇప్పుడు 'మేడ్ ఫర్ ఈచదర్' జంటలా వున్నాం. భేష్" అని సంతోషించాడు హరి.

"ఏం రావ్? నీ పెళ్ళి కెప్పుడు పిలుస్తావ్?" అడిగాడు హరి, స్నేహితుణ్ణి.

"ఏదీ నాకు నచ్చిన అమ్మాయి అసలు ఇంతవరకూ కనిపిస్తేగా పెళ్ళి చేసుకునేందుకు? నీ అంత అదృష్టం అందరికీ ఉంటుందేం? అని జవాబు చెబుతూన్న రావు దృష్టి, అప్పుడే బయటికొచ్చి చెల్లెలితో ఏదో మాట్లాడుతున్న అరుణ మీద పడింది.

ఫంక్షన్ కోసమని స్పెషల్‌గా ఫ్యాషన్ పార్లర్‌లో హేర్‌స్టయిల్ చేయించుకుంది. పసుపుపచ్చని ఉల్లిపొర చీర, అదే రంగు స్లీవ్‌లెస్ బ్లవుజు వేసుకుంది. మెడలో ఉన్న నెక్లెస్‌లో పసుపురాళ్ళు మేనిరంగులో కలిసిపోయి, అప్పుడప్పుడు తళుక్కుమంటున్నాయి లయిట్ల వెలుతురులో.

"మార్వెలస్. అప్సరసలా ఉంది" అనుకున్నాడు రావు.

కరుణతో మాట్లాడటం అయింది. ఇటుగా వచ్చింది అరుణ. "ఆ అమ్మాయిని పరిచయం చెయ్యి నాకు" అని రహస్యంగా అడిగాడు హరి చేయి పట్టుకుని నొక్కుతూ. రావు తత్వం తనకి బాగా తెలుసు. అయినా తప్పేదేముంది అనుకుని అరుణని రమ్మని పిలిచాడు.

"ఇతను నా ఫ్రెండ్ రావు. హైదరాబాదులో వర్క్ చేస్తాడు. ఈవిడ పరశురాంగారమ్మాయి అరుణ," అని పరిచయాలు చేసాడు.

ఈ లోపల ఎందుకో విశ్వమూర్తి పిలిస్తే అక్కడ్నించీ వెళ్ళిపోవలసి వచ్చింది హరిప్రసాద్‌కి.

"గ్లాడ్ టు మీట్‌యు" అన్నాడు రావు, అరుణతో సంతోషంగా.

నిజానికరుణకీ ఫంక్షన్‌లో పాల్గొనటమే ఇష్టంలేదు. హరి, రమణలకి పెళ్ళి అవుతోంటే, ఎందుకో బాధగా, కసిగా అనిపించింది. కానీ లోపలున్న ఫీలింగ్స్ బయటపెట్టుకోవటం అసహ్యంగా ఉంటుంది. అందుకని, తప్పనిసరిగా ఉత్సాహాన్ని నటిస్తూ అటూ ఇటూ తిరుగుతోంది.

సరిగ్గా అటువంటి సమయంలో రావుతో అయిన పరిచయం సహజంగా, ఆమె సమనసులో గట్టిగా ముద్ర వేసుకోవటంలో ఆశ్చర్యం ఏమీ లేదు. అచ్చం సినిమా స్టారులా, ఆరడుగుల ఎత్తూ, క్రాఫు దువ్వటం మొదలు, కాలిబాటు వరకూ అన్నిట్లో కనిపించే స్పెషల్ టేస్టు, నడవటం, చేతులు కదిలించి మాట్లాడటంలో ఉన్న ఒక ప్రత్యేకమయిన స్టైలూ — అన్నీ ఉన్న రావు, ఒక అందమయిన ఆడపిల్లకి నచ్చటంలో వింత ఏమీలేదు.

దానికి తోడు అతను, "జస్టె మినిట్" అని ఆమెని అటుగా ఓ గులాబీ పొద పక్కకి తీసుకెళ్ళి, పసుపురంగు గులాబీ కోసి, స్టైల్‌గా ఆమెకి అందించాడు, "మీరెంత బ్యూటిఫుల్‌గా ఉన్నారో వర్ణించేందుకు మాటలు చాలటంలేదు నాకు" అంటూ. ఆ మాట తీరులోఉన్న రొమాన్స్‌కి సిగ్గుపడిపోయింది అరుణ. పెదవులమీద స్వచ్ఛమయిన చిరునవ్వు ఒకటి వెలిగింది.

"థాంక్స్" అన్నది మెల్లిగా.

మళ్ళీ అయిదు నిముషాలు అక్కడ్నుంచీ ఆమెని కదిలివెళ్ళనివ్వలేదు రావు.

33

ఆ వేళ దీపావళి పండుగ. ఆఫీసుకి సెలవు. హరి ఇంట్లోనే ఉన్నాడు. పెళ్లి అయిన వెంటనే రమణని తీసుకుని తన ఇంటికి వెళ్లాడు అతను. కానీ అది కొన్ని నెలలు మాత్రమే. విశ్వమూర్తి కూతుర్ని వదిలి ఒంటరిగా ఉండలేక ఇద్దరూ తన దగ్గరికే వచ్చేయమని బ్రతిమాలి అల్లుణ్ణి ఒప్పించాడు.

సరిగ్గా పది రోజుల క్రితమే, విశ్వం కొన్ని రోజులు విశ్రాంతిగా ఉత్తర దేశ యాత్ర చేయాలని బయలుదేరాడు. వెళ్లాలని నిర్ణయం చేసుకున్న రోజే పరశురాంతో మాట్లాడాడు. "నువ్విలా నన్నొదిలేసి వెళ్లిపోతే ఎలా విశ్వం? ఇద్దరంకలిసి వెళితే బాగుండేది" అన్నాడు అతను.

"నాకేంరా, నా బాధ్యత నా అల్లుడు తీసుకుంటాడు; బయలుదేరుతున్నాను. నీ కింకా ఆ అదృష్టం పట్టలేదు. త్వరలో అరుణకి పెళ్లి చేసెయ్, మంచి కుర్రాడిని చూసి — అప్పుడు నువ్వూ వెళ్లవచ్చు" అన్నాడు విశ్వం నవ్వుతూ.

"చూస్తూనే వున్నా. ఏమిటో ఒకటీ కుదరటం లేదు విశ్వం" అసహాయంగా అన్నాడు పరశురాం.

"నీకు ఏ ప్రాంతపు వాడయినా అభ్యంతరం లేదంటే చెప్పు, నా యాత్ర మొత్తంలో వరాన్వేషణ చేసి ఎవరో ఒక అబ్బాయిని పట్టుకొస్తాను..." హాస్యంగా అన్నాడు విశ్వం.

"అన్నట్లు, అసలు విషయం ఒకటి చెప్పాలి, నేను వెళితే ఎలాగూ నా వర్క్, బాధ్యత అంతా హరి మీద పడుతుంది. పూర్తిగా అతన్నే ఎడిటర్‌గా అపాయింట్ చేసేందుకు నీ కిష్టమేనా?"

ఆలోచనలో పడ్డాడు పరశురాం.

"అంటే..." ఆగిపోయాడు.

"తిరిగి రాకుండా వెళ్ళిపోతానేమో అని బెదిరిపోవద్దు. ఎప్పటికయినా రిటయిరవటం అనేది తప్పదు కదా! అయినా బ్రతికున్నన్నాళ్ళు, నా 'గోరంత దీపా'న్ని నేను విడవలేనులే. వెనక ఉండి హరికి సహాయం, సలహాఇస్తూ వుంటాను."

ఈ మాట నచ్చింది పరశురాంకి. "సరే నీ ఇష్టం. రేపే ఆర్డర్ తయారుచేసి ఇస్తాను. హరికివ్వు" అన్నాడు, తన అంగీకారాన్ని తెలుపుతూ.

అలా 'గోరంత దీపం' ఎడిటర్‌షిప్ విశ్వమూర్తినుండి, హరిప్రసాద్ చేతుల్లోకి వచ్చింది. మొదట విషయం చెప్పినప్పుడు కొంచెం బెదిరాడు హరి. "ఇప్పుడే వద్దు, ఇంకొన్నాళ్ళు కానివ్వండి" అని చెప్పుకున్నాడు. విశ్వం, ఫరవాలేదు నేను ఎప్పుడూ నీకు సహాయంగావుంటానని ధైర్యంచెప్పటంతో అంగీకరించ తప్పలేదు హరికి.

విశ్వం వెళ్ళిపోయాడు. పని ఎక్కువగా ఉంటే ఒక ఎక్స్‌ట్రా హాండ్‌ని అపాయింట్ చేసుకొమ్మని పరశురాం చెప్పినా హరి ఆ మాట చెవిని పెట్టకుండా, అంతా తానే నెత్తిన వేసుకుని చేస్తున్నాడు.

ఇది చాలా బాధగా వుంది రమణకి. బాబాయి సలహా వినిపించుకోకుండా ఉన్నాడని భర్తమీద కోపంగానూ ఉంది. హరి ఇంట్లో తనతో గడిపే సమయం బాగా తక్కువయిపోయింది.

ఉదయం ఏడు గంటలకి హడావిడిగా ఇల్లు వదిలి వెళ్ళాడంటే, మళ్ళీ రాత్రి ఏ పదకొండు, పన్నెండు గంటలకో ఇల్లు చేరటం. టిఫినూ, రెండు పూటలా భోజనం అన్నీ ఆఫీసుకి పంపిస్తుంది పని పిల్లవాడు రాముతో.

దీపావళికి రెండు రోజులు ముందుగా విడుదల అయిన 'గోరంత దీపం' ప్రత్యేక సంచిక కోసం, రాత్రిం బగళ్ళు శ్రమించాడు హరి. మొదటిసారిగా ఇరవయి పేజీల పత్రికని వెలువరించాడు. రీడర్ రెస్పాన్స్ ఎలా వుంటుందోనన్న టెన్షన్ ఒకటి మనసులో.

కాపీలు అన్నీ డిస్పాచి అయిన తర్వాత కొంచెం తేలిగ్గా ఊపిరిపీల్చుకున్నాడు. ఆ రాత్రి విశ్రాంతిగా నిద్ర పోయాడు.

(ఇంకా వుంది)



డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

ఐ. పి. ఆర్. — తాడికొండ

ఫిట్స్ రాకుండా వుండాలంటే ఏమి మందులు వాడాలి? ఎంతకాలం వాడాలి? అసలు ఇవి శరీరంలో ఏ లోపమువలన వస్తాయో తెలియజేయండి. ఇవి వంశ పారంపర్యముగా వస్తాయా?

★ మామూలుగా మెదడు భాగంలో కొన్ని మార్పుల వల్ల వస్తాయని మాత్రమే ప్రస్తుత అంచనా. ఈ రోగానికి గార్డినాల్, డైలాన్టిన్, ఫెనిటాయిన్ మొదలయిన మందులు వైద్యుల సలహా ప్రకారం, వైద్యుల పర్యవేక్షణలో వాడవలసి ఉంటుంది.

సాధారణంగా ఈ ఫిట్స్ వంశపారంపర్యంగా వచ్చేవి కావు.

ఎవ్. — వినుకొండ

సుమారు 1 సం.గా రెండు రొమ్ములకి మధ్య జిలగా ఉంటున్నది. అక్కడ చెమట పోస్తున్నది. మర్మస్థానం వద్దనున్న వెంట్రుకల వద్ద జిలగా ఉంటుంది. ఎలా పోగొట్టుకోవాలి?

★ దీనికి బెంజైల్ బెంజొయేట్ మందుని ఆ భాగాలలో బాగా రుద్దడం శ్రేష్ఠం. ఈ మందులని పూసేముందు ఆ భాగాలను శుభ్ర పరచటం అవసరం.

జె. ఎస్. ఎమ్. ఆర్. — పామూరు

గత 1½ సం॥లుగా కడుపులో మంట, ఎడమప్రక్క గుండె క్రింద భాగంలో కొంచెం నెప్పిగా ఉంటే డాక్టర్లకి చూపించాను. డాక్టర్లు ఎక్స్‌—రే తీసి పేగు పూత అని కొన్ని మందులు వ్రాసిచ్చారు. ఇంకా మంటగానే ఉంది.

★ మీకు పెప్టిక్ అల్సర్ అనే రోగం ఉందని అనుమానం. ఈ రోగం ఉన్నవారు ఆహార నియమాలు పాటించవలసి ఉంటుంది. సిగరెట్ కాల్చటం, మధుపానీయాలను సేవించటం, ఊరగాయలవాడకం పూర్తిగా మానవలసి ఉంటుంది. ఆహారాన్ని నిర్ణీత సమయాలలో తీసుకోవటం అవసరం. కడుపులో ఉత్పత్తి అయ్యే ఆమ్లాన్ని కట్టుదిట్టం చేయటానికి యాంటాసిడ్ మందులు వాడవలసి ఉంటుంది. ఈ యాంటాసిడ్ మందులు రకరకాల పేర్లతో లభ్యమవుతాయి. అలవాట్లు మార్పు ద్వారా క్రమేపీ నయమయ్యే అవకాశం ఉంటుంది.

జి. ఎస్. — అచ్చంపేట

నా భార్యకి సుమారుగా 10 సం॥లుగా బహిష్టు సమయంలో అధికంగా రక్తస్రావం జరుగుచున్నది. మందులు వాడితే 5,6 రోజులలో కంట్రోలు అవుతుంది. మనిషి చాలా బలహీనంగా ఉంటుంది. ఇటీవల లేడీ డాక్టరుకి చూపించగా గర్భసంచి పెద్దదయింది ఆపరేషన్ చేసి తొలగించాలని చెప్పారు.

★ లేడీ డాక్టరు చెప్పినట్లుగా మీ భార్యకు గర్భసంచిని తొలగించటం ఉత్తమమైన చికిత్సా మార్గం.

పి. కె. ఆర్. — శ్రీకాకుళం

నా వయస్సు 25 సంవత్సరములు. నేను మల విసర్జన చేసేటప్పుడు మలద్వారమునుండి ఏదో ఒక మాంసపు వస్తువు బయటికివస్తున్నది. ఇది మూల వ్యాధికి నిదర్శనమా?

మీకు ఉన్నది ప్రోలాప్స్ రెక్టం. శస్త్ర వైద్యులకి చూపించి చికిత్స చేయించుకోవటం అవసరం. సర్జరీ డిపార్ట్‌మెంట్‌లో ప్రస్తుతం ఈ భాగానికి చికిత్సచేసే విభాగాన్ని ప్రాక్టాలజీ అని అనటం జరుగుతున్నది.

యన్. ఎ. ఆర్. — భీమవరం

నా వయస్సు 17 సంవత్సరములు. నాకు కుడి కంటిపైన మాత్రమే నెలకు ఒకమారు నెప్పి వస్తుంది. కుడి కన్ను మసకగా కనిపిస్తూ మెరుపులు కదలాడినట్లుంటుంది. ఈ తలపోటు సుమారు 24 గంటలు వుంటుంది. ఆ సమయంలో వాంతులుకూడా అవుతాయి. తలపోటు విపరీతంగా వుంటుంది.


★ మీకు ఉన్నది మైగ్రైన్. ఈ రోగం ఎక్కువగా మానసిక చికాకులవల్ల, డిప్రెషన్ వల్ల ఏర్పడుతుంది. న్యూరాలజిస్టులు, సైకియాట్రిస్టులు పరిశీలించి మందులు వాడటం జరుగుతుంది.

ఎం. ఎన్. కె. ఆర్. — లోలుగు

బ్లడ్ కేన్సర్ ఎలా వస్తుంది? కారణాలేమిటి? దీనికి మందులు లేవా?

★ ఈ రోగం ఎలా వస్తుందనేది ఇంత వరకూ ఖచ్చితంగా తెలియదు. కొందరు మాత్రం వైరస్‌లనబడే సూక్ష్మక్రిముల వల్ల వస్తుందని అంటారు. దీనికి నిదర్శనాలు లేవు.

ప్రతి కేన్సర్ చికిత్సకి లాగానే కొన్ని మందులు వాడబడతాయి. బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూషన్, బోన్‌మేరో ట్రాన్స్‌ప్లాన్‌టేషన్ ఇతర చికిత్సా విధానాలు. రోగి పరిస్థితి, వయస్సు మొదలయిన వాటిని అనుసరించి వైద్యులు చికిత్సా విధానాన్ని నిర్ణయించటం జరుగుతుంది. ★




SMACK




ఇంకా, ఇంకా కావాలనే
మారాం చేసే
పిల్లలకు రస్న ఇవ్వండి...
రస్న పిల్లలకు ప్రీతి పాత్రమయింది.
రస్న అంటే వాళ్ళకు ప్రాణం.
మరి ఎంతో రుచికరమైంది రస్న.
రస్న చేయటం ఎంతో సులభం....
పైగా ఎంతో ఆదా కూడా. పంచదార,
నీళ్ళలో రస్నను కలపండి.
నిమిషాల్లో రెండు సీసాల సిరప్, 32 గ్లాసులకు
సరిపడ మధుర పానీయం తయారు.
ధర కూడా ఎంతో కాదు. మిగతా సిరప్,
స్క్వాష్‌లతో పోలిస్తే సగం కన్నా తక్కువ.
8 రకాల రుచులలో రస్న.
రస్న
సాఫ్ట్ డ్రింక్ కాన్‌సెన్‌ట్రేట్
ఎంతో రుచి !
ఎంతో ఆదా !
ఇప్పుడు! సరికొత్త
అంతర్జాతీయ శ్రేణికి చెందిన ప్యాక్‌లో
Rasna
Rasna
soft drink
concentrate
Orange
తయారుచేయువారు : వయోమ ఇండస్ట్రీస్, అసర్వా, అహమదాబాద్-380 016.
Mudra/PI/1525 TE



ఖాండార్

Filmotsav 84



ది డే ఆఫ్టర్

భారతీయ సంచలన దర్శకుడి చిత్రంతో ఆరంభమై అంతర్జాతీయంగా సంచలనం రేపిన చిత్రంతో ఇటీవల బొంబాయిలో ముగిసిన

ఫిల్మోత్సవ్-'84 ఆశించినంత గొప్పగా లేక పోయినా ఆశాభంగం చెందాల్సినంత తప్పుడు స్థాయిలో కూడా లేదు.

ఫిల్మోత్సవ్ నిర్వహణలో గతంకన్నా కొస్త మెరుగుదల కనిపించింది. కొన్ని మంచి చిత్రాలు చూడగలిగామన్న సంతృప్తి ప్రేక్షకులకు కలిగింది. వాణిజ్యపరంగా కొంచెం ఉపకరించిందని సినీ పరిశ్రమ సంతోషపడింది. ఐతే కొత్తగా తలెత్తిన వీడియో విజృంభణ ప్రభావం అన్నట్టు ఫిల్మోత్సవ్ చిత్రాలపట్ల బొంబాయి ప్రేక్షకులకు గానీ సినీ



పరిశ్రమలోని వారికి గానీ పెద్దగా ఆసక్తి కలగలేదని వెల్లడైంది. నిర్వాహకవర్గం తీసుకున్న నిర్ణయాలపట్ల దక్షిణాది సినీ పరిశ్రమ నిరసనవ్యక్తం చేసింది. మొత్తం మీద రకరకాల అనుభూతుల రంగులకలబోతగా ఫిల్మోత్సవ్—'84 భారతీయ చలనచిత్రోత్సవాల చరిత్రలో మరివొక చెరగనిముద్రను వేసింది.


'ఖాండార్‌నుంచి- ది డే ఆఫ్టర్' దాకా..

ఫిల్మోత్సవ్—'84 చిత్రాల సంగ్రహ సమీక్ష

ఫిల్మోత్సవ్–84లో రోజుకి 20 చిత్రాల చొప్పున మొత్తం ఏడు విభాగాల్లో కలిపి దాదాపు 300 చిత్రాల ప్రదర్శన జరిగింది ఐతే రెండు వారాల వ్యవధిలో అన్ని చిత్రాలూ చూడ్డం ఏ ఒక్కరికీ సాధ్యంకాని పని గనుక, ప్రదర్శించిన వాటిలో ప్రత్యేకించి పేర్కొనదగ్గవి బహుకొద్ది మాత్రమే కాబట్టి అటువంటి కొన్ని ఫిల్మోత్సవ్ చిత్రాల సమీక్షను పాఠకుల కందిస్తున్నాం

★ ఖాండార్ : ('శిధిలాలు', దర్శకుడు మృణాల్‌సేన్, 108 నిమిషాలు, ఇండియా / 1983) ఈ చిత్రం ద్వారా మృణాల్‌సేన్ అందించాలనుకున్న సందేశం ఏదీ పెద్దగా లేదు గానీ ఆసక్తిగొలిపే ఈ చిత్ర కథాంశం టూకీగా ఇలా సాగుతుంది ఆధునిక నగర జీవితంలో రణగొణ రభసల సమరంతో విసుగెత్తి ప్రశాంత వాతావరణాన్ని కులాసా కాలక్షేపాన్ని వెతుక్కుంటూ వెళ్లిన ఓ మిత్రత్రయం ఊరవతల శిధిలావస్థలో గత వైభవానికి గురుతుగా నిలబడిన కోటను చేరుకుంటారు ఆటవిడుపుకోసం వెళ్లినవాళ్లకి అక్కడ సజీవ శిధిలాలు కాలం వెళ్లబుచ్చుతున్న ఇద్దరు తల్లీకూతుళ్లు కనబడతారు చిన్ననాడే మాటిచ్చిన తన మేనల్లుడు ఏ రోజైనా వచ్చి తన కూతుర్ని కట్టుకుంటాడన్న కొన ఆశతో చూపు తప్పి పట్టుసడలిన ఆ తల్లి ఎదురు చూస్తూనే వుంటుంది అతగాడు ఎప్పుడో పెళ్లి చేసుకుని కులాసాగా స్థిరపడిపోయాడని తెలిసినా తల్లి మనసు దెబ్బతింటుందని మౌనంగా వుంటూ తల్లికి సాయంగా నిలబడిపోతుందా కూతురు ఈ ఇద్దరి పరిస్థితిపట్ల మిత్రత్రయానికి జాలి కలుగుతుంది వీళ్లలో ఫొటోగ్రాఫరైన యువకుడు ముందుకు వచ్చి 'నువ్వు ఎదురు చూసే మేనల్లుణ్ణి నేనే' నంటూ ఆవిడ తృప్తి కోసం చిన్న అబద్ధం చెప్పి, ఆవిణ్ణి సంతోష పెట్టేందుకు తన ఇద్దరి మిత్రులతో కలిపి చిన్న నాటకం ఆడేందుకు పూనుకుంటాడు అలా మొదలైన ఆ ప్రయోగంతో ఈ ఐదుగురి మధ్య రెండున్నర రోజులపాటు చెలరేగిన విచిత్ర మానసిక సంఘర్షణల కూపంగా మారుతుందా కోట చివరికి ఏమీ చేయలేక, ఏదీ సాధించలేక పొడి మాటలతో తమ సంబంధాన్ని తుడిచిపెట్టుకుంటూ మిత్రులు ముగ్గురూ ఆ కోటనుంచి బయటపడ్డంతో కథ ముగుస్తుంది

కథా గమనంలోను, నేపథ్య శబ్దాశ్రయంలోను మృణాల్‌సేన్ తమ పాత పద్ధతికి విభిన్నంగా, తమ అభిమానులను కన్‌ఫ్యూజ్ చేసేవిధంగా చిత్రాన్ని మలచారు అలా ఎందుకు చేసారని విలేకరులు అడిగినపుడు "మారుతున్న కాలానికి తగ్గట్టు తానుకూడా మారుతున్నానని, వర్తమాన వ్యత్యాసాల కనుగుణంగా మార్పులు చేసుకుంటున్నాన"ని మృణాల్‌దా వివరించారు



* చైనా చిత్రం 'రిక్షాబాయ్'లో ఒక సన్నివేశం.

★ రిక్షాబాయ్ (దర్శకుడు లింగ్ జిఫెంగ్, 123 నిమిషాలు, చైనా / 1982) జియాంజి అనే పేద కుర్రాడి జీవితం చుట్టూ కథ తిరుగుతూ క్రీ శ 192(నాటి చైనా సామాజిక స్థితిగతుల్ని చక్కటి కెమెరా వర్క్‌తో, అక్కడక్కడ మంచి దర్శకత్వపు మెళకువలతో చూపుతూ చిత్రం కొనసాగుతుంది రైతు కూలీగా పల్లెలో బతకలేక బీజింగ్ నగరం చేరుకుంటాడు జియాంజి కాయకష్టంతో కూడబెట్టిన డబ్బు పెట్టి స్వంత రిక్షా కొనుక్కుంటాడు కానీ అతని జీవితంలో సుఖశాంతులు కరువౌతాయి తనకన్నా పదేళ్ల పెద్దదయిన హూన్యూ, రిక్షా కంపెనీ యజమాని కూతురు, తనపట్ల మోహంతో తండ్రిని కాదని వచ్చి పెళ్లి చేసుకుంటుంది ఆ ఆనందం తీరేలోగానే పురిటినొప్పుల్లో కన్నుమూయడంతో జియాంజి ఒంటరి వాడవుతాడు రాజకీయ ప్రత్యర్థుల మధ్య రేగిన కొట్లాటల్లో సైనికుల ఘర్షణకు ఎదురుతిరిగినపుడు తన రిక్షాను కూడా పోగొట్టుకుంటాడు జియాంజి ఏకాకిగా మిగిలిపోయిన జియాంజికి దిక్కుతోచక తిరిగే మూడు ఒంటెలు దొరికితే వాటిని అమ్మి కాలక్షేపం చేసుకోడం తప్ప అతని బ్రతుక్కి మరేం మిగలదు ఇంతకుమించి ఈ చిత్రంలో కథలేదు కానీ జియాంజి పాత్రను మలచిన పద్ధతి మనసుకి హత్తుకి పోయేలా చిత్రీకరించిన కొన్ని సన్నివేశాల కారణంగాను ఎప్పుడూ రాజకీయ ఘోషన్ వినిపించే చైనా దేశపు


చిత్రాలకు భిన్నంగా కథా వస్తువు వుండడంవల్ల ప్రేక్షకులు కొంత ఆహ్లాదం చెంది ఊరట పొందారు.

* వాసా :(దర్శకుడు : గ్లెబ్ పాంఫిలోవ్: 120 నిమిషాలు, యు. యస్. యస్. ఆర్.) మాగ్జిమ్ గోర్కీ రచనలో ఏకవ్యంజికగా రూపొందిన స్టేజినాటకానికి చలనచిత్రానువాదం 'వాసా'. మన తెలుగులో శ్రీమతి భానుమతిగారి చిత్రాల్లో కనిపించే కథానాయకిని గుర్తు చేసే పాత్ర వాసా. లక్షాధికారి వ్యాపార దక్షతలో పోటి మొగాళ్ళని కుదేలు చేయగల దిట్ట. భర్తని పెరటి కుందేలుగా చూస్తూ, తనే తన సంస్థానంలో అధికారం అంతా చెలాయించడం కొత్తగా వచ్చిన కోడలు పిల్లకు నచ్చదు. ఈ అత్తగారి తరవా రోతపుట్టి తన కొడుకుని ఆవిడ సంరక్షణలో వదలడానికి ఇష్టపడదు. అక్కడే కీచులాట మొదలవుతుంది. మున్ముందు కోట్లకు వారసుడు కాబోతున్న తన మనవణ్ని వదులుకోలేక మథనపడుతుంది వాసా. తన ప్రవర్తనతో తన చుట్టూ వున్న వారందరికీ రోతగా తయారై చివరికి తన బాడీగార్డులాంటి పనిగత్తె చేసిన కుట్రలో అంతమైపోతుంది. తను కూడబెట్టిందేదీ తనవారికి మిలవదు. రంగస్థల నాటకంగా ఎంతో ప్రఖ్యాతి పొందిన ఈ గోర్కీ రచన చిత్రానువాదంలో దర్శకుడు తగిన శ్రద్ధ చూపని కారణంగా బిగువు కోల్పోయి సాధారణ కథాచిత్రంగా పేలవంగా కనబడుతుంది.



* థియేటర్ దగ్గర టిక్కెట్లకోసం ప్రేక్షకుల్లో అలజడిరేపిన ఫిన్లాండ్ చిత్రం 'ది బిగ్ బ్లాండ్'లో ఒక సన్నివేశం.

* 'ఫోకస్ ఆన్ ఆఫ్రికా' విభాగంలో 'జిబ్రిల్ దయోప్' చిత్రంనుంచి ఒక దృశ్యం.





* బ్రిటిష్ చిత్రం 'జిగ్‌సామాన్'లో ఒక ఘట్టం.



* ఎఫ్. ఆర్. జి. చిత్రం 'ఏలిక్స్ డైరీ'లో ఒక ఘట్టం.

ఫోర్స్డ్ కేపిట్ :

(దర్శకుడు : ఆలెన్ రెన్ నాయిస్; 111 నిమిషాలు, ఫ్రాన్సు–1983) ఒకేసారి రెండు మూడు కథల్ని జోడించి, ఒకే స్పీడుతో పరిగెత్తించి ప్రేక్షకుల్ని కాసేపు కవ్విస్తూ కాసేపు నవ్విస్తూ, కొండొకచో కలిలిస్తూ కొసదాకా కన్ఫ్యూజ్ చేసి కసరత్తులు చేయడం ఈ చిత్రదర్శకుడు రెన్‌నాయిస్‌కి పాత అలవాటే. ఎక్కడో కొద్దిపాటి తేడా తప్పించి ఈ చిత్రంలో కూడా రెన్‌నాయిస్ పాత అలవాటు మారలేదు. ఈ శతాబ్ద ప్రారంభంలో ఓకౌంట్‌గారు పాడుబడిన ఓ కోట 'టెంపుల్ ఆఫ్ హాపీనెస్'గా తన స్వంత ప్లాన్‌తో మార్చేసి, తన పిలుపు నందుకుని అక్కడికొచ్చిన బంధుమిత్రులందరికీ 'ఆనందో బ్రహ్మ' గురించి వివరించాలనుకుంటాడు. ఇలా ప్రారంభమైన కథ అతగాడు వాళ్ళందరికీ మత్తుమందు డోస్ ఇచ్చి, తన ఉపన్యాసాల హోరు వినిపించడం వగైరా కార్యక్రమాలతో ఒకపక్క కథ సాగుతుంటుంది. అదే సమయాన ఇంటర్ కట్స్‌తో సాగే మరో కథ ఈ కాలానికి చెందింది. ఐతే లొకేషన్ అదే కోట. దాన్నిప్పుడు 'సిటీ ఆఫ్ హాపీనెస్' అని పిలుస్తున్నారు. అక్కడ ఓ ఎక్స్‌పెరిమెంటల్ కాలేజ్ చోటుచేసుకుంది. ఒకసారి ఆ కాలేజీకి సెలవులిచ్చేప్పుడు దేశంలో వుండే పెద్దలంతా కలిసి ఇంకేమీ తోచనట్టు "ఎడ్యుకేషన్ ఆఫ్ ఇమేజినేషన్" మీద సెమినార్ లాంటిది నిర్వహిస్తున్నారు. వాళ్ళదంతా అదో గోల. ఒకటే చర్చలు, వాగ్వివాదాలు వగైరా వగైరా... ఇది ఇంకోవేపు. పోతే మరోవేపు కాలేజీకి శెలవులిచ్చినా ఇళ్ళకెళ్ళకుండా అక్కడే కాలక్షేపం చేస్తూ మిగిలిన విద్యార్థినీ విద్యార్థుల బృందం ఒకటి ఆ కోటలోనే ఓ జానపద నాటకం ఆడతారు. అదొకవేపు. ఇలా మూడింటినీ ఒకేసారి కలిపి కుదేసి, కథ నడిపించటంతో ఒకరిది మరొకరికి అర్థం కాకుండా, అర్థం కాకపోయినా నవ్వాపుకోలేని అవస్థలో అయోమయానందాల్లో ముంచి తేల్చిన ఈ చిత్రం ఈ ఫెస్టివల్‌కి ఓ ప్రత్యేక వెరైటీ అనక తప్పదు.

అన్‌కల్టివేటెడ్ లాండ్ :

(దర్శకత్వం: హాంగ్ సెన్, 105నిమిషాలు, వియత్నాం – 1982) తెలుపు నలుపు చిత్రంగా వచ్చిన ఒకే ఒక వియత్నాం చిత్రం ఐనప్పటికీ ప్రేక్షకులందరి మనసులమీద చెరగని ముద్ర వేసేదిగా నిల్చింది. వియత్నాం యుద్ధ కాలంలో అమెరికన్ పెట్రోలింగ్ దళాలకు ఒక ప్రాంతంలో వియత్నాం గెరిల్లాలున్నారని అనుమానం తగిలి. అసలా ప్రాంతంలో ఒక్క నర పురుగుకూడా మిగల్డానికి వీల్లేదని కసిగా తీర్మానించుకుని ప్రతి క్షణం హెలికాప్టర్లమీద గాలిస్తుంటారు. అదంతా జలమయ ప్రాంతం. అక్కడక్కడ చిన్న చిన్న పడవల్లో కాపురం చేస్తున్న వాళ్ళందరూ ఏ తుప్పలమాటునో, చెట్లచాటునో మాటి మాటికీ తలదాచుకోకపోతే ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందే. అలాంటి ఓ జంట చిన్న పడవలో తను పిల్లాడితో ఏ విధంగా రాత్రి పగలు తేడా లేకుండా గుప్పెట్లో ప్రాణాలు పెట్టుకుని ఎలా బతికారో కళ్ళకి కట్టినట్లు చూపించారు ఈ చిత్రంలో. చివరికి తన భర్తను గ్రెనేడ్ ప్రేలుడికి గురిచేసిన అమెరికన్ పైలట్‌ని తెగింపుతో కాల్చిచంపిన వియత్నాం వనిత, ఆ పైలట్ జేబునుంచి రాలిన అతగాడి పెళ్ళాం బిడ్డల ఫొటో చూసి దుఃఖం ఆపుకోలేక కుప్పగా కూలిపోవడంతో చిత్రం ముగుస్తుంది. అమెరికన్ల పైశాచిక ప్రవృత్తిని, నిర్మాక్షిణ్య ప్రతీకార విధానాలని ఈ చిత్రం చూసిన బయట ప్రపంచం పూర్తిగా నిరసించి గర్హిస్తుందనడంలో సందేహంలేదు.

ది బిగ్ బ్లాండ్ :

(దర్శకత్వం:ఏక్కో కెర్టులా,90 నిమిషాలు, ఫిన్లాండ్ – 1983) గతంలో జరిగిన కలకత్తా ఫిల్మోత్సవ్‌లోను, అంతకుముందు జరిగిన ఫిలిం ఫెస్టివల్స్‌లోకూడా ఫిన్లాండ్ చిత్రాల్లో ఎక్కువగా నగ్న దృశ్యాలు, అశ్లీలత ధ్వనించే సన్నివేశాలు ఎక్కువగా వున్న కారణంగా ఈసారికూడా అదే విధంగా ప్రేక్షకులు అంచనా కట్టారు. ఐతే దర్శకుడు ఏక్కో కెర్టులా ఆ అంచనాలు పూర్తిగా వమ్ముచెయ్యలేదుకానీ అతడు ఈ చిత్రంద్వారా ప్రేక్షకులకు చెప్పాలనుకున్న విషయానికి తను చొప్పించిన సన్నివేశాలు ఎంతవరకు దోహదపడ్డాయన్నది అనుమానమే. ఓ ఇరవై ఏళ్ళ కుర్రాడు తనకన్నా పదేళ్ళ వయసు మించిన బిగ్ బ్లాండ్ అనే అందగత్తెని మోహిస్తాడు. ఏ కళనుందో అతన్ని 'సరే రాత్రికి'రమ్మంటుంది బిగ్ బ్లాండ్. కామోద్రేకంతో కాంక్ష తీర్చుకుంటున్న అతగాణ్ని యాంత్రికంగా అనుభవిస్తుందేగానీ తన మనసు మాట మరోచోట పని చేయిస్తుంది బిగ్‌బ్లాండ్. తనకి మానసికంగా దేనిమీదా నిశ్చితంగా కోరిక లేదు. అలాగని నిశ్చింతగా వుండలేదు. గుండెలో ఏదో తొలిచివేసే బాధ – అసంతృప్తి, శారీరక వాంఛలు తీరినంతమాత్రాన నిజమైన మానసిక తోల్లాసం రాదు. మనసుని ఊరడించే స్వేచ్ఛ ఇదికాదు – మరేదో... అంటూ ఓ ప్రశ్న విసిరినట్లు వుంటుంది చిత్రం.

– శ్రీ ఉషో

* ఫిల్మోత్సవ్–84 సందర్భంగా బొంబాయి ఎయిర్ ఇండియా ఆడిటోరియంలో నిర్వహించబడిన 'వీడియో సినిమాలు -సమాజం' సెమినార్‌లో ప్రముఖ నవలా రచయిత శ్రీ ఆర్. కె. నారాయణ్.



ఇంట్లో అమ్మ చేసే కాఫీ అందించే ఆ తొలి వెలుగుల తాజాదనపు అనుభూతి కోసం.



అమ్మ ఇంట్లో చేసిన కాఫీతో ప్రతీ రోజు దినచర్య ప్రారంభించడం ఎంత చక్కటి శుభారంభం! అందమైన స్టెయిన్‌లెస్ స్టీల్ కప్పులో, నురగల బుడగలతో, పొగలు కక్కుతూ అందే ఆ కాఫీ రుచి, నిజంగానే గొప్ప అదృష్టం!

ఆహాఁ! నోరూరించే ఆ సువాసన, పరిపూర్ణమైన ఆ రుచి, ఆ అనుభవాన్ని "తొలి వెలుగుల తాజాదనం"గా తప్ప మరో విధంగా వర్ణించడానికి వీలు లేదు. అమ్మ ఇంట్లో చేసే కాఫీ, లేవగానే ఒక కప్పుడు త్రాగితే ఉండే ఆ తాజాదనమే, సన్‌రైజ్‌ని సృష్టించేలా మమ్మల్ని ఉత్తేజపరిచింది. ఆ మేళవింపులో అంత పరిపూర్ణత ఉండటం వలనే, దానిని అమ్మ ఉదయమే చేసే కాఫీకి యోగ్యమైన బిరుదుగా మేము పరిగణిస్తున్నాం.

సన్‌రైజ్— అచ్చంగా అమ్మ కాఫీ చేసే పద్ధతిలోనే తయారైంది

అమ్మలాగే, కాఫీ గొప్పదనమంతా సరైన గింజలన ఎంపిక చేయడంలోనే ఉందని మేమూ గుర్తించాము. అందుకే చిక్కదనం, సువాసనా సరైన పాళ్లల్లో యిచ్చే కాఫీ గింజలను ఎంపిక చేయడంలో మా నిపుణులు శిక్షణ పొందారు.

ఇంటిలోలాగే, కాఫీ గింజలను సరిగ్గా, తగినంతగా వేయించి, నాజూగ్గా పొడి కొడతాం. ఆ తరువాత బ్రహ్మాండమైన పర్కొలేటరలో వడపోస్తాం. దానితో, ముదురు రంగు తోటి, ముగ్ధుల్ని చేసే సువాసన తోటి అతి చిక్కటి డికాక్షన్ తయారవుతుంది.

అనుదినం ఉదయం పూట అమ్మ అందించే ఆ మొదటి కప్పు కాఫీ రుచికి నోచుకున్న ప్రతీ కుటుంబానికి ఇది సుపరిచితమైంది.

చిక్కని డికాక్షను నుంచి మళ్ళీ పొడి

ఈ దశలో డికాక్షన్‌ని సుతారంగా ఆరబెట్టడం ద్వారా దాన్ని పొడి రూపంలోకి మార్చడం జరుగుతుంది.

ఈ పద్ధతిని 40 ఏళ్ల పరిశోధన, అనుభవాల ద్వారా పరిపూర్ణంగా రూపొందించారు. బంగారు గోధుమ రంగులో ఉండే ఆ పొడిలో తాజాదనం సువాసన పుష్కలంగా ఉంటాయి.

ఆ తాజాదనాన్ని అలా నిలిపి ఉంచడం కోసం

ఆ పొడిని జార్‌లలోను, ప్యాకెట్ల లోను నింపి, దాని సువాసన, రుచి, చిక్కదనం చెక్కుచెదరకుండా అందులోనే ఉండేలాగ వాటిని సీలు చేయడం జరుగుతుంది.

ఆ తాజాదనాన్ని, సువాసననీ, రుచినీ ఏ వేళలోనైనా సరే ఆస్వాదించ వచ్చును. అమ్మ ఇంట్లో చేసిన కాఫీలాగే అచ్చంగా ఆ తొలి వెలుగుల తాజాదనపు అనుభూతి లభిస్తుంది.



ఇంట్లో అమ్మ చేసిన కాఫీకి యోగ్యమైన బిరుదు.

HTD-FSL-8144

సినిమా విశేషాలు



— జి. వి. జి.

"కోడెత్రాచు"లో కోమలాంగి

హాలు... సోఫాలో లలిత (శ్రీదేవి) కూర్చొనుంది. ఆమె వొళ్ళో తల పెట్టుకుని బాబు (అంజు), పక్కగా పాప (మీనా) కూర్చొని ఉన్నారు. వొయ్యారంగా హాండ్ బ్యాగ్ తిప్పు కుంటూ ప్రవేశించిన ఆశ (అనూరాధ)ను చూసి రోజా "అమ్మా! ఇదేనే... ఆ వేళ నాన్నగారిని ఇంటిదగ్గర దింపిన అమ్మాయి," అంది.

లలిత లేచి నిలుచుంది. ఆమె దగ్గరికి ఆశ వచ్చి, "హల్లో! దొరగారు ఇంట్లోనే ఉన్నారా? ఆశ వచ్చిందని చెప్పి పిలవండి," అంది. లలిత, నౌకర్ ద్వారా కబురంపింది. లలితను నఖశిఖ పర్యంతం పరిశీలిస్తూ, "మీరేనా మిసెస్ గోపాల్? ఈ పిల్లలు గోపాల్‌గారి పిల్లలనుకుంటాను," అడిగింది ఆశ.

"కాదు; మేము మా అమ్మ పిల్లలం," అని పాప, "అసలు మేము నాన్నగారి జట్టు లేనేలేం," అని బాబు బదులు చెప్పారు.

ఆశ విస్తుపోయింది. "నాన్నగారి పేరు చెపితేనే మండిపడుతున్నారే పిల్లలు!"

ఇంతలో టైగర్ (శోభన్‌బాబు) గబగబ మెట్లు దిగి వచ్చినవాడల్లా ఆశను చూసి, "నువ్వా! ఇక్కడెందుకు తయారయ్యావ్?" అన్నాడు.

కనురెప్పలు రెపరెపలాడిస్తూ, "వారం రోజులనుంచి నువ్వు కనిపించకపోయేటప్పటికి నేనుండలేకపోయాను," అంది ఆశ.

"అయితే, ఫోన్‌చేసి ఏడవ్వొచ్చుగా? నువ్విక్కడ దాపరించడం దేనికి?"

"అందుకు కారణం ఉంది, డియర్! సింహంలాంటి నీకు బోనులాఉన్న ఇల్లునీ, గొలుసులేసి కట్టేసిన ఇల్లాల్నీ చూడాలను కున్నాను... నా అందాన్ని మరిపించే అందం ఏముందో తెలుసుకోవాలనుకున్నాను."

"చాలు చాలు. వాగుడాపు. ఎక్కడేం మాట్లాడాలో తెలియకుండాపోతోంది... పద!" అంటూ ఆశను బయటకు లాక్కెళ్ళిపోయాడు టైగర్.

బాబు జాలిగా చూస్తూ, "చూశావా, అమ్మా! ఇప్పటివరకు నాన్న చెడిపోయారే అనుకున్నాం. ఇప్పుడు నాన్న కోసం చెడ్డ అమ్మాయిలు కూడా వస్తున్నారు. ఏమిటో కర్మ!" అన్నాడు.


లలితకు దుఃఖం ముంచుకొచ్చింది. పిల్లలిద్దర్నీ దగ్గరికి తీసుకుంది.


ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో ఎం. అర్జునరాజు సమర్పించే రోజా ఎంటర్ ప్రైసెస్ "కోడెత్రాచు" చిత్రానికి వి. కనకరాజు నిర్మాత.

సెన్సారు చేయబడిన చిత్రాల పేర్లు

శ్రీ విజయ సారథి ఆర్ట్ ఫిలింస్ "మారణ హోమం", హిమ మూవీస్ "దండయాత్ర", రోజా ఆర్ట్ పిక్చర్స్ "కిరాతకుడు", "పందెం", రోజా ఎంటర్ ప్రైసెస్ "కొత్తపేట రాజా", బి. ఆర్. జె. ఫిలింస్ "విఘ్నేశ్వర వాహనం", క్రియేటివ్ కమర్షియల్స్ "ఛాలెంజ్", విజయ సాయి ఫిలింస్ "పిడుగు", సద్గుణా కంబైన్స్ "శుభలగ్నం", శ్రీ అజంతా సినీ ప్రొడక్షన్స్ "అందరికంటే మొనగాడు", ధనలక్ష్మి చిత్ర "సిద్ధలింగేశ్వర మహిమ", వైజయంతి మూవీస్ "టైగర్ కృష్ణ".

'కోడెత్రాచు'లో అనురాధ





జగ్గయ్య, అక్కినేని, సుజాత 'అనుబంధం'

"అనుబంధం"లో ఆవేదన

టీపాయ్‌మీది ట్రేలో కాఫీ కలుపుతూ సుజాత (సుజాత) "నిజంగానే పిల్లలు లేని ఇంటికి, పువ్వులు లేని తోటకి కళాకాంతులు ఉండవు కదండీ ?" అంది.

రాజేష్ (ఎ.ఎన్.ఆర్.) సోఫాలో ఉస్సూరు మని కూర్చుంటూ, "సుజా ! ఎన్నో సార్లు చెప్పాను. పిల్లలు లేరని బాధపడే బదులు నీకు నచ్చిన బిడ్డ ఎవరినైనా చూసి దత్తత చేసుకో వచ్చుగా ?" అన్నాడు.


"అలా చేసినా — అది తెచ్చిపెట్టుకున్న బంధమే అవుతుందిగాని, రక్తసంబంధం కాదుగా ? కనీసం మీకు అన్నదమ్ములు ఉండి, వాళ్ళకి బిడ్డలున్నా బావుండేది; మన పిల్లల్లా చూసుకునేవాళ్ళం."

"వంశ పారంపర్యంగా ఒక బిడ్డే పుట్టాలని మాకేదో శాపం ఉన్నట్టుంది. నేను ఏదో పాపం చేసి ఉండాలి. ఆ ఒక్క బిడ్డకికూడా నోచుకో లేదు."

కాఫీ కప్పు అందిస్తూ, "అయ్యో రామా ! అనవసరంగా మిమ్మల్ని బాధపెట్టేసట్టున్నాను... మీరు పేపర్ చూస్తూండండి. నేను టిఫిన్ రెడీ చెయ్యమని తాతారావుకి చెప్తాను," అంటూ సుజాత పక్క గదిలోకి వెళ్ళింది.

రాజేశ్ బరువుగా నిశ్వాస వదిలాడు.

ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో నంగునూరు శ్రీనివాసరావు సమర్పించే లక్ష్మి ఫిలిమ్స్ కంబైన్స్ "అనుబంధం" చిత్రానికి ఎన్. ఆర్. అనూరాధాదేవి నిర్మాత.



"సినిమా టిక్కెట్ రేట్ల పెంపు గొప్ప విప్లవాత్మకమైన మార్పు తెస్తోంది...!"

లక్ష్మీకళ 'ఈనాటి ఓ అమ్మాయి'



"ఈనాటి ఓ అమ్మాయి"

"అతి సర్వత్ర వర్జయేత్ ... నాగరికత వెర్రితలలు వేస్తున్న ఈ రోజుల్లో పిల్లల్ని విపరీతమైన గారాబంగా పెంచితే ఫలితం ఏమౌతుంది ? స్వస్థలంలో బంగారం లాంటి బ్రతుకును కాదనుకుని, విదేశాలలో అత్యధికంగా ధనమార్జించాలనే అత్యాశతో వెళ్ళిన వారి కుటుంబాలు ఎలాంటి దుస్థితికి దిగజారిపోతున్నాయి ? ఈ అంశాల ఆధారంగా రూపొందించిన చిత్రం" అన్నారు గోన విజయరత్నం. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు, దర్శకత్వంలో తయారైన సత్యనారాయణ ఆర్ట్ మూవీస్ వారి పై చిత్రం షూటింగ్ డిసెంబర్ 9 న ఒంగోలు జిల్లాలోని మేదరమెట్లకు పది కిలో మీటర్ల దూరంలో ఉన్న మణికేశ్వరం గ్రామంలో ప్రారంభమై, డిసెంబర్ 30 కి పూర్తయింది. డాక్టర్ సురేంద్ర, డాక్టర్ సోమారెడ్డి, వినోద్, రజనీకాంతరెడ్డి, భాస్కర్, నాగసుబ్బయ్య,

డాక్టర్ మధు, లక్ష్మీకళ, సుషమ, సుచరిత, సౌజన్య, సుధారాణి, శ్రీవాణి వగైరా నూతన నటీనటులు పాల్గొన్నారు శివారెడ్డి సంగీతం, ఎన్ ఆర్ కె మూర్తి ఛాయ, లీలాకృష్ణ శిల్పం, అంకిరెడ్డి కూర్పు, పాలేటి కోటేశ్వరరావు నిర్వహణ బాధ్యతలు వహించారు "మిగిలిన మూడు పాటలను చిత్రీకరించి ఉగాదికి విడుదల చేయాలనుకుంటున్నాం," అన్నారు నిర్మాత చక్కా సత్యనారాయణ



'పులి జూదం'లో సుమలత

కృష్ణతో మాజీ ముఖ్యమంత్రి పుత్రుడు నిర్మించే "ముఖ్యమంత్రి"

"ఎన్నికల ప్రచార సన్నివేశాలు, బహిరంగ సభలు, ఊరేగింపు దృశ్యాలు, మరికొన్ని సన్నివేశాలు విజయవాడలో ఫిబ్రవరి 21 నుండి నెలాఖరు వరకు చిత్రీకరించబడతాయి," అన్నారు విజయనిర్మల ఈమె స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో మాజీ ముఖ్యమంత్రి టి అంజయ్య కుమారుడు వినయ్ మూవీస్ పతాకంలో నిర్మించే "ముఖ్యమంత్రి" చిత్రంలో కృష్ణ, అంబిక, రావుగోపాలరావు, ప్రభాకరరెడ్డి, సుధాకర్, బాలయ్య, అల్లు రామలింగయ్య, సుదర్శన్, అన్నపూర్ణ, జయమాలిని, జోతిలక్ష్మి పాల్గొంటున్నారు అప్పలాచార్య, చక్రవర్తి, పుష్పాల గోపీకృష్ణ, కోదండం, ఆదుర్తి హరనాథ్, పద్మనాభం, ఓ ఎస్ ఆర్ ఆంజనేయులు, ఎన్ శేషు, జగదీశ్‌రెడ్డి, మాధవరెడ్డి, కాశీ విశ్వనాథ్ ప్రభృత సాంకేతిక వర్గంతో శాఖమూరి సాంబశివరావు సహనిర్మాత కె బి ప్రసాద్‌రెడ్డి నిర్మాణ సారధ్యంలో కె సి ఎస్ చంద్రశేఖర్ సమర్పిస్తారీ చిత్రాన్ని



కృష్ణ 'ముఖ్య మంత్రి'





'నవ్వాలమ్మా నవ్వాలి' రాధ, రజనీకాంత్

అవి - ఇవి

★ 1973 నుంచి ఏటా సగటున 120 తమిళ చిత్రాలు తయారయ్యే తమిళనాడులో 1983లో 116 చిత్రాలే తయారయ్యాయి. వీటిలో డబ్బింగ్ చిత్రాలు 20.

★ బడిపిల్లలకు మధ్యాహ్న పౌష్టికాహార పథకంవల్ల పోలియో వ్యాధిని నివారించడానికి వీలవుతుందని చాటిచెప్పే తమిళనాడు సమాచారశాఖ రూపొందించిన డాకుమెంటరీ చిత్రం అసత్య ప్రచారమంటూ పళనియప్ప అనే వ్యక్తి రిట్ వేశారు.

★ "తంగైక్కొరు గీతం" తమిళ చిత్రాన్ని ఎ. వి. ఎం. సంస్థ తెలుగు, హిందీ భాషల్లో నిర్మిస్తుంది. తెలుగులో చిరంజీవి, హిందీలో అమితాబ్‌బచ్చన్ నాయకులు. రెండింటి లోనూ నళిని నాయిక.

★ సంగీత దర్శకుడు ఇళయరాజా ఇటీవల కావి దుస్తుల్లో కనిపిస్తున్నారు. గ్రహదోష పరిహారార్థం ఆ బట్టలు ధరించాలని జోస్యులు సలహా ఇచ్చారట.

★ మధురై మీనాక్షి దేవాలయం ఎదుట ఒక చిన్నకొట్టులో గత రెండేళ్ళుగా జయమాలిని రేఖా చిత్రాన్ని పచ్చబొట్టుగా వేసేవారు. ఇటీవల అదేచోట ఇలా ఓ కొత్త బోర్డు వెలిసింది: "రసికులకు మహత్తరమైన అవకాశం. ఇచ్చట సెక్సీబాంబ్ అనూరాధ బొమ్మ ఫుల్‌సైజులో పచ్చపొడవడానికి 8 రూపాయలు, గొంతువరకు మాత్రమే అయితే 3 రూపాయలే!"

★ మద్రాసులో తయారయ్యే రెండు హిందీ చిత్రాలలో శక్తికపూర్ స్థానే మజ్హర్‌ఖాన్ బుక్ అయ్యాడు.

★ "నేను సినిమాలలో చాలీచాలని దుస్తులలో కనిపిస్తేనేం – నా కోర్కెతీరా మా ఇంట్లో పదివేల రూపాయలు ఖరీదు చేసే పట్టుచీరను కసిగా కట్టుకుని తృప్తి చెందుతూ ఉంటాను," అంటుంది జయమాలిని.

★ డైరెక్టర్ మీరజ్ రూపొందించే ఓ చిత్రంలో హేమమాలిని గెస్ట్‌గా కనిపిస్తుంది. ఆమెపై ఖయ్యాం సంగీత దర్శకత్వంలో రేఖ ప్లేబాక్ పాడిన ఓ పాట చిత్రీకరింపబడింది. "ఈ ఏడు హిందీ చిత్రాలకు గుడ్‌బై చెప్పి, మద్రాసులో స్థిరనివాస మేర్పరచుకొని, నా శేష జీవితాన్ని నా 'నాట్య శిక్షణాలయం' నిర్వహణతో గడుపుతాను," అందట హేమమాలిని.



అదేం ప్రారబ్ధమోగాని రంగమ్మగారికి మంచి శకునా లేవీ సత్ఫలితాలను ప్రాప్తింప జేయకున్నా, చెడు శకునాలు మాత్రం, శాస్త్రాలు చెప్పిన ప్రకారం చెడ్డ ఫలితాలను కలగ జేస్తుంటాయి.

అంచేత — ఉదయం లేచింది మొదలుకొని, ఆమె ఆ కాకిని నానారకాలుగా తిట్టిపోస్తున్నది. రామాయణంలో సీతమ గాయపర్చి, రాముడి బ్రహ్మాస్త్రానికి గురైన కాకితో మొదలుపెట్టి— పురాణకాలం లగాయతు కాకుల బుద్ధిలాటిదేనవి ఉదాహరణలు చూపుతూనే వుంది.

అయితే — ఆ కాకి గూడా ఆ మాత్రం తీసిపోకుండా — శ్రోతల కష్టసుఖాలు పట్టించుకోక, తన కర్తవ్యాన్ని తను నెరవేర్చ జూసే ఆకాశవాణిలా — తన ప్రోగ్రాంను కంటిన్యూ చేస్తూనేవుంది.

ఇహ తప్పక — రంగమ్మగారే రాజీకొచ్చింది. చుట్టాలు రాబోతున్నారనే ఆ కాకి మెసేజీని స్వీకరించి — ''ఇదీ ఒకందుకు మంచిదేలే! ఈ కాకి కబురైనా లేకుండా బంధువులూడిపడ్తే, అప్పటికప్పుడు కోసం దేవులాడ్డమెంత కష్టం! ఈ పాడుకాకి మూలంగా, యిప్పట్నించే — నిండుకున్న సరుకుల విషయంలో జాగ్రత్తపడే అవకాశముంది'' అని గొణుక్కుంటూ, కాకి తనకు చేస్తున్న అంత చెరుపులోను కొంత మంచిని చూడసాగింది.

ఇంతలో పరంధామయ్యగారు లేచి దొడ్లో కొచ్చాడు. పళ్ళపొడుం పొట్లం అడుగునున్న పొడుం కాస్త చేతిలో వంపుకొని, ఇరవైనాల్గు పళ్ళకు ఆ క్వాంటిటీ చాల్దనే నిర్ణయానికొచ్చాడు. ప్యాకెట్‌ని చింపి కాయితం లోపల్ని అంటుకున్న పొడుంని కూడా గీకి చేతిలో వేసుకుంటూ —

''ఏవిటే! పొద్దుటే కాకి దుష్టుల లిస్టు చదివేస్తున్నావ్'' అనడిగాడాయన హ్యూమరస్‌గా.

''మరే మరె! ఉదయాన్నే కాసేపు అత్తింటి వైపు వార్ని గుర్తుతెచ్చుకొంటేనైనా సిరి పడుతుందేమోనని'' అంది రంగమ్మగారు కసిగా.

''హోసినీ! లేచీ లేవంగానే ఎంత దెబ్బ తిన్నానే'' అన్నవ్వుతూ నీళ్ళతొట్టె వైపు నడిచాడాయన.

ఎప్పట్లాగానే ఆయన స్పోర్టివ్‌నెస్ ఆమె కోపంపై విజయాన్ని సాధించింది. ఆమె చల్లబడింది.

''చూడండి... పొద్దుట్నించి పాడు కాకి ఒకటే అరుపు... ఎన్నిసార్లు కొట్టినా మళ్ళీవచ్చి ఒహాటేగోల... ఎవరో చుట్టాలూడి పడేట్టే వున్నారు'' నిస్పృహగా చెప్పిందామె.

''హోర్నీ! మన టెలెగ్రాఫు డిపార్టుమెంటు కంటె దీనికే ఎక్కువ బాధ్యతల్పులా వుందే! ఉచితంగాను, మిస్సు కొట్టకుండాను మెసేజీ

లందిస్తున్నది ... నాల్గు బియ్యపు గింజలుంటే పడ్డై పాపమా పిచ్చిముండకు !'' అంటూ కాకి వైపు ప్రశంసగా చూసాడాయన.

"నే ననేదేమిటి? మీరు చెప్పున్నదేవిటి ?'' అని రంగమ్మగారు తిరిగి గయ్యిన లేచింది.

''ఎవరో చుట్టాలొస్తారని ఆ కాకి చెబుతున్నదనేగా నువ్వనేది ... ఆ కబురందించి నందుకు దాని రుణ ముంచుకోక నాలుగు గింజలు దాని కెయ్యమన్నేనంటున్నా'' అని దంతధావన కార్యక్రమంలో పడ్డాడాయన.

''ఆ నాలుగ్గింజలే వుంటే యింతిదవడ మెందుకు ? కాఫీపొడుం, పంచదార లేక ఈ పూట కాఫీ కూడా పెట్టలేదు...బియ్యం నిండు కుంది. ఈ సౌభాగ్యానికి తోడు చుట్టాలు గూడా వచ్చిపడితే యికయినట్టే ! మీకేవో ఏదీ పట్టదు. ఎట్లా తెస్తారో, వెళ్లి సరుకులు పట్రండి ! చుట్టపక్కల వాళ్ళందరిద్దగ్గర్నించి పదిహేన్రోజులబట్టీ — బెల్లం, చింతపండుతో సహా ప్రతీదీ అరువు తెస్తున్నాను... ఇహందరూ ముఖానే తలుపేసే పరిస్థితొచ్చింది—'' ఆమెకు సహంలోనే దుఃఖం ముంచుకొచ్చింది, గొంతు పూడుకుపోయింది.

ఆర్థిక యిబ్బందులే లేకపోతే రంగమ్మగారు చాలా మంచి మనిషి. ఆ విషయం ఆయన గ్గూడా తెల్సు. కాకరుస్తుందనీ, చుట్టాలొచ్చి పడతారనీ విసుక్కునే నైజం కాదావిడది.

''ఎందుకే అనవసరంగా మనసు పాడుచేసు కుంటావ్ ! కాకరిచిందని చుట్టాలొస్తారా ! లేకుంటే మనింటికి చుట్టాలొస్తారని ఆ కాక్కేవైనా కలొచ్చిందా ? చాదస్తంగా ఏవో వూహించుకొని బాధపడ్డం దేనికి ?'' అంటూ ఆమెను సముదాయించబోయారు పరంధావయ్యగారు.

''మీకు తెలియదండీ ! యిదివరకు నేనూ మీలాగే వీటి విషయం తేలిగ్గా తీసేసేదాన్నేగానీ, ఈ కాకిముండలు ప్రతిసారీ చుట్టాల్ని తెచ్చి పడేస్తున్నాయి...! మనవెంత కాదనుకున్నా చివరికి వాటి పంతమే నెగ్గుతున్నది—'' అని తిరిగి గొణగడం మొదలుపెట్టి, రాబోయే చుట్టాల ప్రయాణాని క్కారణాలన్నీ ఆ కాకి మీదకే నెట్టసాగిందామె.

ఆమె చెప్పేదాంట్లో లొసుగులు ఆయనకు తెల్సు. అంతకుమించి—

ఈ పూట కాఫీకోసం, కాఫీపొడుం, పంచదార అరువు తెచ్చేందుకు నిన్నరాత్రే ఆమె ఎవరింటికో వెళ్ళుంటుందనీ, వాళ్ళు ఇవ్వకపోగా, ఆమె మనసు బాధపడేట్టు ఏదో అనుంటారనీ కూడా ఆయన అర్థం చేసుకున్నాడు

కనుకనే కాకి విషయంలో ఆయన వాదన పెంచలేదు.

''సర్లే ! చుట్టాలొచ్చినా రాకపోయినా— బియ్యం, పంచదార లేవంటున్నావుగా ! తేవల్సిన వన్నీ ఓ కాగితంమీద రాసియ్యి... ఈ పూట కాస్త డబ్బు రావల్సిందుంది... బజారు కెళ్ళి పట్టుకొస్తా'' అన్నారాయన.

''నిజవేనా ?'' అన్నట్టు చూసింది రంగమ్మగారు.

ఆయన ముఖం తిప్పుకొని టంగ్‌క్లీనర్ సంపాదించుకునేందుకు, తడికవైపు నడిచాడు.

''ఎవర్నేమి లాభం ! పాడురోజులొచ్చి పడ్డై ! తిండిగ్గూడా గతిలేక పోయే కాలం కూడా చూస్తావేమోననిపిస్తున్నది- '' అంటున్న దామె.

పరంధావయ్యగారు చటుక్కున యిటు తిరిగి— ''వెళ్ళి—కావల్సిన సరుకుల లిస్టురాయి. అందులో నాలుగు నాలుక పుల్లలు గూడా చేర్చు, రోజూ తెద్దావనుకొంటూ మర్చిపోతున్నాను'' అన్నారు.

* * *

చొక్కా తొడుక్కుంటున్న పరంధావయ్య గారిచేతికి కాగితాన్నందించింది రంగమ్మగారు.

''పిల్లలు నిద్ర లేచారా ?'' అడిగాడాయన.

''శాంత యిప్పుడే లేచింది. ఇవ్వాళ కాలేజీకి సెలవు గనుక చిత్తూగాడు తొమ్మిదింటిగ్గాని లేవడు. వాడు లేచే లోపులోనైనా మీరు పంచదారా, కాఫీపొడుం తెస్తే కాఫీ పెడతాను'' మెల్లిగా చెప్పిందామె.

పరంధావయ్యగారు తలూపుతూ బైట కొచ్చారు.

చేతిలోని సరుకుల లిస్టును జేబులో పెట్టుకోగానే, ఆయన్జేబులో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. అంతకు ముందు జేబులోవున్న అర్ధరూపాయి కాసున్నూసి, యాభైరూపాయలు డిమాండుజేసే సరుకుల లిస్టు వెక్కిరించింది. దేశ బడ్జెట్‌లోని అవసరాలను జూసి, వనరులు చిన్నబుచ్చుకున్నట్టు, అర్ధరూపాయి ముఖం పైసా అంతైంది.

దాంతో పరంధావయ్యగారి కడుపు వేగంగా కొన్ని సజెషన్ చెయ్యసాగింది — ''ఆ అర్ధ రూపాయి నెందుకలా చిన్నబుచ్చుతావ్ ! దాన్ని జేబులోంచి బైటకు తీసి, ఆ హోటలోడి ముఖాన పడేసి, నా దగ్గరికో కప్పు కాఫీ పంపు ! నీ జేబులోని సరుకుల లిస్టు గర్వమణిచే ఉపాయం చెప్పమని మెదడుకు రికమెండ్ చేస్తా'' అంటూ.

దాంతో పరంధావయ్యగారి వళ్లుమండింది— ''ఏడిశావులేవోయ్ ఓ కడుపా ! నిన్ను చల్లారిస్తే నిద్రపో వేగాని, మెదడుకేవీ రికమెండేషన్లు చేయవన్నాకు తెల్సు ! నిన్ను మాడిస్తేనే, మెదడుకు చురుకెక్కిస్తావ్'' అనుకొని ఆయన్నవ్వుకున్నాడు.

ఎంత కష్టంలోనైనా ఇలా ఓ వెర్రి ఆలోచన్జేసుకొని ఆయన్నవ్వుకోగల్డు ... కనుకనే బతగ్గలడు కూడా !!

పరంధావయ్యగారా హోటల్ను దాటేశాడు.

తర్వాత — గురవయ్య యిల్లు సమీపించి, ఆ యింటి అరుగువైపు చూసాడాయన.

ఆయన వూహ నిజవే అయింది ! పసందైన ఆదివారపుదయం, పేకాట పురాణం పాకాన వుండప్పటికే అక్కడ. గురవయ్యతో పాటు అక్కడ చేరిన మరో నల్గురు మిత్రులకీ గురవయ్య కూతురు కాఫీలు అందిస్తుండడం కనిపించిందాయనకు.

అక్కడి కాఫీ పంపిణీ పథకం పరంధావయ్య గార్ని మనసా వాచా కర్మా ఆకట్టుకున్నది. రెండంగల్లో అక్కడికి జేరాడు.

ఆయనకు ఘనమైన స్వాగతం లభించింది.

గురవయ్య తన కూతురిచ్చిన కాఫీ గ్లాసును పరంధావయ్యగారి కందిస్తు, తనకు మరో గ్లాసు పట్రమ్మని ఆమెకు చెప్పాడు.

''వేస్తావుటోయ్ ఓ చెయ్యి'' అడిగాడో మిత్రుడు.

''ఏవిటీ స్టేకు ?''

''ఆటకి పావలా !''

పరంధావయ్యగారు వెంటనే ఆ సవాలును స్వీకరించారు. ''రెండాటలు వేస్తే, పోతే అర్ధ రూపాయి పోతుంది. తాగిన కాఫీకీ, దానికీ చెల్లు. దశ బాగుందా — మధ్యాహ్నానికల్లా స్టేకు పెంచుతూపోయి, జేబులోని లిస్టు పొగరణిచే సొమ్ము గెలవచ్చు'' అని కుతంత్రం చేసాడాయన.


అయితే— ఇలా ఆశించే జూదగాళ్లకేదైతే సాధారణంగా జరుగుతుందో, అప్పుడూ అదే జరిగింది. రెండాటల్లో అర్ధరూపాయి పోగొట్టు కొని లేచాడాయన.

''అన్నట్టు నేనో పదినిమిషాల్లో వస్తానోయ్ ! ఈ సరుకులు ఇంటికి పంపమని కొట్టువాడికి చెప్పి వచ్చేస్తా ... లేకుంటే మా ఆవిడ నానా రభసా చేస్తుంది'' అంటూ.

ప్రగతి రథం

కదిలే కాలచక్రానికి
పరుగులిడే ప్రగతి రథానికి
నిరంతరం సాగే పరుగు పందెంలో
మానవుడే సారధిగా
మానవత్వమే మహనీయంగా
ప్రగతిరథం సాగిపోతుంది
చెరగని చక్రాల గుర్తులు చిత్రిస్తూ
చరిత్ర పుటల్లో
స్వర్ణయుగాలుగా కీర్తిస్తూ !

— యం. మధు



సదా సరియైన సమయాన్ని
చూపెడుతున్నామన్న విజయగర్వంతో
వాచ్ డివిజన్
hmt
దేశానికి
సమయాన్ని
సూచించువారు
ఫ్యాక్టరీలు
బెంగళూరు(I & II)
శ్రీనగర్ తుంకూరు
hmt వాచ్‌లు
ప్రతి ఒక్కరికోసం ఒక్కొక్కటి తయారు చేయబడ్డాయి
CLARION HMT 83129 Tel

ఆయనలా అర్ధాంతరంగా లేచిపోవడాన్ని మిగిలినవాళ్ళు తీవ్రంగా ఆక్షేపించారు. 'పెళ్ళిలు చేసే రభస కార్యక్రమాలు ఆటలో కూర్చునే ముందే ఆలోచించుకోవాలిగాని, యిలా మధ్యలో గుర్తు తెచ్చుకోడం ఆనవాయితీ కాద'ని కొన్ని సెక్షన్లు ఉదహరించారు కూడా.

"పోగొట్టుకున్న అర్ధరూపాయి తిరిగి గెల్చుకోందే నిద్ర పడుతుందా నాకు! క్షణంలో తిరిగి రానూ" అని తప్పించుకొని బైటపడ్డాడాయన.

అర్ధరూపాయి పోగొట్టుకొని వీధినపడ్డ పరంధావయ్యగారికి, హిమాలయాలను చేరిన సన్యాసికిలా — గొప్ప ఏకాగ్రత కుదిరింది.

ఆయన మెదడు కంప్యూటరంత ఎఫిషియన్సీతో పనిచేస్తూ — తన కప్పటికి అప్పివ్వని పరిచయస్థులెవరా అని లెక్కవేయ సాగింది.

కాసేపటికే — ఆ క్వాలిఫికేషన్లు గలవాడెవడూ 'లేడు' అని జవాబొచ్చింది.

దాంతో ఆయనకు —

రంగమ్మగారి కన్నీళ్ళు గుర్తొచ్చాయి.

తొమ్మిదింటికి నిద్రలేచి, కొంపలో కాఫీకైనా గతిలేని దరిద్రాన్ని చూసి విలవిల లాడబోయే—బి.ఏ. చదివే కొడుకు గుర్తొచ్చాడు.

పెళ్ళి చేస్తానని, యింటర్మీడియెట్‌తో చదువాపించేయగా — "ఇప్పుడు కాఫీకి, తిండికీ నైనా సంపాదించుకు రాగలడా నా తండ్రి ... నా పెళ్ళిమాటటుంచి" అనాలోచించే కూతురు గుర్తొచ్చింది.

మూడేళ్ళలో తన కూతురుపెళ్ళి, కొడుకు చదువూ పూర్తయి తనో ఒడ్డున పడగలడను కుంటుండగా, మూడేళ్ళ ముందే తన ఉద్యోగాన్నూడలాగిన ఉద్యోగ పదవీ విరమణ వయసు తగ్గింపు ఆర్డినెన్సు చక్కదనం పదేపదే గుర్తొచ్చింది.

తను చదువుకునే రోజుల్లోనే తండ్రి చనిపోవడం, చదువుకోవల్సిన రోజుల్లోనే కుటుంబ భారం తన భుజాలపై పడడం, ఇద్దరు చెల్లెళ్ళ పెళ్ళిళ్ళకు తను అప్పులు చేయడం, అవితీరకుండానే తల్లికి నయంకాని రోగం రావడం ... తిరిగి అప్పులు చేయడం, భార్య పురుళ్ళు, కొంపలో రోగాలు, పండుగలు, అప్పులు, పిల్లలు పెరగడం ... తిరిగి అప్పులు, ఇప్పుడు కూతురి పెళ్ళికి, కొడుకు చదువుకు కానున్న ... మరిన్ని అప్పులు ... వడ్డీలు గుర్తొచ్చాయి. ఎటు చూసినా కారు చీకట్లు... వాటిలోంచి అప్పులు, వడ్డీల కేకలు ...

ఈ సమస్యల్లో— ప్రస్తుతం యింటి క్కావల్సిన సరుకుల అవసరం చాలా చిన్నదిగా కనిపించిందాయనకు, దానికి సులభమైన పరిష్కారం తోచింది.

కాకమ్మ కథ

టైమెంతైందోనని చేతి గడియారాన్ని ఆఖరిసారి సంప్రదించాడు. ఆ గడియారం తను ఫిఫ్తుఫారం పాసైనందుకు తన తండ్రి బహుమతిగా కొనిచ్చింది. దాని విలువ రూపాయల్లో ఎంతో ?

పరంధావయ్యగారు పంకజ్‌లాల్ ఇంట్లోకి ప్రవేశించారు.

"ఆవో భాయీసాబ్! ఈ మధ్య నీ దర్శనమే లేదు" అని ఆహ్వానించాడు సేట్‌జీ.

కుశలప్రశ్నలైన తర్వాత పరంధావయ్యగారు తన కథ వినిపించాడు.

"లాల్ సాబ్! కొత్త గడియార మొకటి బేరం చేశాను! ఈ పాత వాచీని అమ్మేయాలను కుంటున్నాను. ఎంత రేటొస్తుందో చూస్చెప్పు" అంటూ వాచీని చేతినించి తీస్తూ అడిగాడు.

చేతినించి వాచీనికాక, ఒక వేలును తీసి వేస్తున్నట్టు బాధ కల్గిందాయనకు.

సర్వరుగా మరమనిషి!

హోటల్ సర్వరుగా పనిచేసే ఒక మర మనిషిని జపానులోని డైనిచీకికో కంపెనీ తయారుచేసింది. ఈ మరమనిషి టేబుళ్ళ మధ్య తిరుగుతూ, వచ్చినవారికి విందు భోజనాన్ని వడ్డిస్తూ, వారడిగే చిన్న చిన్న ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఉంటే వింతగానూ వినోదంగానూ ఉంటుంది. ఈ మరమనిషి కాళ్ళకు ఒక చిన్నకారు వంటి సాధనాన్ని అమర్చారు. రిమోటు కంట్రోలు ద్వారా దీనిచేత పని చేయిస్తారు. ఈ మరమనిషి ఒకేసారి మూడు ప్లేటలను మొయ్యగలదు!

"ఇవ్వాళ, లేపు వాచీలకు రేట్లేదు భాయీసాబ్! ఎనభై రూపాయలు పడేస్తే ఎలక్ట్రానిక్ వాచీ లొస్తున్నాయి. ఈ పాత గడియారాన్నెవడు కొంటాడు? నువ్వు కొత్తది కొనుక్కుంటే దీన్ని నీ కొడుక్కివ్వడం మంచిదేమో!"

"వాడికీ పాతదెందుకులే లాల్‌సాబ్! ఏదో రేటుకు నువ్వే తీసుకో."

"సరే! ఎవడైనా తలకు మాసిన వాడు దొరికితే వాడికి దీన్ని ఓ నలభై రూపాయల కంటకట్టచ్చేవోలే! నీ గ్గనుక... నా లాభం వదులుకొని ముఫ్ఫై అయిదిస్తా... నీ కిష్టమైతే."

"సరే కానియ్ లాల్‌సాబ్! నే కొనే కొత్త వాచీ చెయిన్‌కైనా పని చేస్తుందిగా—"

సేట్‌జీ జాలిగా నవ్వుతూ ఆ సొమ్ము అందించాడు.

సేట్‌జీ కాయన చాలా కాలంగా తెల్సు. డబ్బులివ్వలేకపోయినా, మరే విధంగానైనా ఆయనకు సహాయపడాలని సేట్‌జీకి చాలాకాలంగా వుంది పరంధావయ్య గారెంత నాటక మాడినా, అనుభవజ్ఞుడైన సేట్‌జీ ఆయన ఆర్థిక పరిస్థితిని అంచనా వేయగల్గాడు.

"భాయీసాబ్! ఏమనుకోనంటే నిన్నో విషయ మడుగుతాను... నీకు మొత్తం అప్పు లెంతుంటాయ్?"

ఆ ప్రశ్న వినంగానే పరంధావయ్యగారిలో విపరీతమైన మార్పొచ్చింది. రాత్రిళ్ళు తనకు నిద్ర లేకుండాను, పగలు తనను తలెత్తుకో కుండాను చేసే సమస్యల్లోంచి, తనను బైట పడవేయగల సమర్థతకల వ్యక్తి సేట్‌జీయేనని ఆయనకు వెంటనే తోచింది.

"ఇరవైవేల దాకా వుంటాయి లాల్‌జీ!" పరంధావయ్యగారి గొంతు బొంగురుపోయింది.

"భాయీసాబ్! నువ్వు చిన్నతనం నించి ఏ బాధ్యతలు మోసావో నాకు తెల్సు ... ఈ అప్పులు వాయిదాలు చెల్లించడానికి, వడ్డీలు కట్టడానికి నెలనెలా నీ జీతంలో సగంసొమ్ము ఖర్చయిపోతున్నదన్నాకుతెల్సు ... నీ కూతురి పెళ్లికేవీ దాచలేదనీ తెల్సు...ఔనా?"

"అవును...యిప్పుడు దానికో యిరవైవేల దాకా అవుతుంది."

"మరేంచేయదల్చుకున్నావ్ భాయీసాబ్?"

"ఏం చేయమంటావ్? నేనేం చేయను?" అడిగాడు పరంధావయ్య.

భారతదేశపు ముప్ఫైఅయిదు సంవత్సరాల స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగాన్ని, చట్టాలను, ఈ వ్యవస్థను నిల్దీసి వెక్కిరికేకలేస్తూ అడగవల్సిన ప్రశ్నను సిగ్గుపడుతూ, చిన్నగా అడిగాడు పరంధావయ్యగారు—"నేనేం చేయను?"

"నీకేవి ఆస్తులున్నాయ్ భాయీసాబ్."

"నే నుంటున్న పాడుకొంప. దాన్నొక్కటే మా నాన్న నాకొదిలిపోయాడు."

"అబ్బా! మంచి సమయం చూసమ్మేస్తే దానికి యిరవైవేలొస్తాయ్ ... అమ్మెయ్ భాయీసాబ్...నువ్విలా ఎంతోకాలం వెళ్లదియ్యలేవు... అకస్మాత్తుగా రిటైరైనందున నువ్వా అప్పుల వడ్డీలు యిదివరకులా కట్టలేవు. వడ్డీలు కట్టకుంటే అప్పుల వాళ్లు వూరుకోరు.. యిల్లమ్మేసి బాకీలు కట్టెయ్ ... లేకుంటే ఈ అప్పుల్తో నువ్వు ప్రశాంతంగా బతకలేవు, వడ్డీలు నిన్ను బతకనీయవు .. నా సలహా నీకు బాధ కలిగించొచ్చు. . కానీ నీకో మంచి సలహా యిప్పుడవసరమని అనిపించి చెబుతున్నా —"

"నా కూతురు... దాని పెళ్ళెలా చేయమంటావ్ లాల్‌సాబ్" బాధగా అడిగాడు పరంధావయ్యగారు.

''ప్రభుత్వానికి దయగలిగి, నీ రిటైర్మెంటు బెనిఫిట్స్ యిచ్చినప్పుడు చెయ్... మరో రెండేళ్ళు వెళ్ళదీస్తే నీ కొడుకు చదువైపోతుంది, వాడు నిన్ను పోషించినా, పోషించకున్నా పెన్షన్ డబ్బుల్తో కాలం వెళ్ళదీయొచ్చు — నేనెందుకు చెబుతున్నానో అర్థం చేసుకో భాయీసాబ్ !''

''అర్థం చేసుకోగల్ను లాల్‌జీ! కానీ — నా తండ్రి యిచ్చిన యింటిని, నే సంపాదించుకున్న ఉద్యోగాన్ని పోగొట్టుకొనికూడా, ఇన్నేళ్ళ బతుకులో నే మిగుల్చుకున్నదేవిటని నా మనసడిగితే ఏవని జవాబు చెప్పను ?''

''ఏమనుకోకు... నువ్వేకాదు, నీలాటి లక్షలమంది సాధించేదేవుంది ? మీ జీవితంలో ఎవరి కడుపునూ కొట్టలేదనే తృప్తి.. మీమీద పడ్డ బాధ్యతలను... మీ చెల్లెళ్ళు, తమ్ముళ్ళు, మీ సంతానాల బతుకుల్ని ఓ దారికి — మీరు నడిచిన దారికే — పెట్టామన్న గర్వం.. ఇవికాక మీరు సాధించేదేవిటి ?'' అడిగాడు సేట్‌జీ.

ఆ క్షణంలో సేట్‌జీ ఈ వ్యవస్థకు ప్రతినిధిలా కనిపించాడాయనకు.

పరంధావయ్యగారు తలవంచి సేట్‌జీకి నమస్కారం చేసి — ''ఆలోచించి చెబ్తాను లాల్‌సాబ్ !'' అంటూ లేచాడు.

* * *

''పొద్దుటనగా వెళ్ళి యిప్పుడా రావడం ?'' యిప్పుడైనా సరుకుల్తో వచ్చినందుకు కలిగిన సంతోషాన్ని ఆపుకుంటూ, కోపంగా అడిగింది రంగమ్మగారు.

''ఏం చేయనే ! దార్లో ఓ జడ్జివెధవ తగిలి ఎంతకీ వదల్లేదు —'' అని చేతిలో సంచీ ఆమె కందిస్తూ — ''పిల్లలు లేచారా ?'' అనడిగాడు పరంధావయ్యగారు.

పిల్లలు మహారాజుల్లా లేచారు. వంటింట్లో కూర్చుని తమ దరిద్రాన్ని విపులంగా ఏంట బట్టించుకుంటున్నారు కూడా.

వంటింట్లోకి అడుగుపెట్టిన పరంధావయ్యగారు వాళ్ళిద్దర్నీ చూసి గతుక్కుమన్నాడు — ''ఎంతసేపయిందిరా లేచి ! కాఫీవేళ మించి పోలేదుగదా ?'' అంటూ ఆయన గడియారాన్ని సంప్రదించేందుకు చేయెత్తారు.

దరిద్రాన్నేగాక—పిల్లలు అప్పుడు తాజాగా—ఆయన చేతికుండవల్సిన వాచీ లేకపోవడమనే దౌర్భాగ్యాన్ని కూడా చూసారు !!

* * *

ఆ మధ్యాహ్నం —

శాంత తను రాసిన ఉత్తరాన్ని తనే ఒకసారి చదువుకున్నది.

పూజ్యులైన నాన్నగారికి —

నేను మనింటి ఎదురుగా వున్న టైలర్ అప్పారావును ప్రేమించాను. అతన్నన్ను పెళ్లి చేసుకుంటానంటున్నాడు.

అతన్ది మన కులం కాకున్నా, అతనికి నీకున్నట్టు గొప్ప 'గుమాస్తా' వుద్యోగంలేకున్నా, అతన్ని పెళ్లి చేసుకోడమే మంచిదన్నాకు తోస్తున్నది.

ఇప్పటికే అప్పుల్లో మునిగిన నీకు, నా వివాహం చేసే తాహతులేదని, అయినా యింకా అప్పులు చేసైనా నాకో గుమాస్తాను కట్టబెట్టేందుకు నువ్వు వెనుకాడవనీ తెల్సు — అందుకే అప్పారావుతో వెళ్ళిపోతున్నాను.

నన్ను అమ్మ క్షమించకున్నా నువ్వైనా క్షమించు —

నీ

శాంత !

ఉత్తరాన్ని మడిచి గూట్లోపెట్టి, ఎగిరి పోకుండా దానిమీద పౌడర్‌డబ్బా వుంచింది శాంత.

* * *

అదే మధ్యాహ్నం —

తన గదిలో — తను రాసిన ఉత్తరాన్ని ఒకసారి సరిచూసుకున్నాడు చిత్తూ.

''ప్రియమైన నాన్నగారికి,

నమస్కారములు కొంతకాలంగా నేను ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్టు మీరు గమనించలేకపోయారు. కానీ ఈ విషయం పోలీసుల దృష్టికి వెళ్ళినట్టు యిప్పుడే తెల్సింది నాకు. నా కోసం వాళ్ళు ఏ క్షణాన్నైనా మనింటికి రావచ్చు. నేను అజ్ఞాతవాసంలోకి వెళ్ళి పని చేయవల్సిన సమయం వచ్చింది.

ఈ రోజు బియ్యం తెచ్చేందుకు మీరు చేతి వాచీని అమ్మేసినట్టు గమనించాను. అయితే నేను వ్యక్తిగతంగా మీకు, మన కుటుంబానికీ చేయవల్సిన సహాయం కన్నా, ఈ సమాజానికి చేయవల్సిన సేవే చాలా ముఖ్యమైందని భావిస్తున్నాను.

ఈ వ్యవస్థలో మధ్య తరగతి, పేదవర్గాలు మరింత పేదగాను, ధనిక వర్గం మరింత ధనవంతంగాను తయారవడం చూస్తున్నాను. ఈ పరిస్థితిని ప్రతిఘటించే విప్లవాన్ని, నా చేరికతో మరో అరక్షణం ముందుకు తెచ్చినా నా జన్మ ధన్యమైనట్టు భావిస్తున్నాను.

కొద్దిగా ఆలోచిస్తే, నా మాటల్లోని నిజాన్ని మీరు గ్రహించగలరని నాకు తెల్సు. అమ్మకు నమస్కారాలు

మీ,

చిత్తరంజన్.

* * *

ఆ సాయంత్రం—

వరండాలో బియ్యం బాగు చేస్తూ కూర్చుంది రంగమ్మగారు.

ఆమెకు దగ్గరగా, పడక్కుర్చీలో కూర్చొన్నారు పరంధావయ్యగారు. గుండెకు దగ్గరగా, ఆయన జేబులో రెండు దుర్వార్తలు తెలిపే ఉత్తరాలు మంటల్ని విరజిమ్ముతున్నాయి.

పొద్దుటి కాకి యింకా అరుస్తూనే వుంది.


''ఇన్నాళ్టికి... ఈ కాకరిచినా ఎవరూ చుట్టాలు రాలేదు... శ్నైరికాకి.. పొరపాటు పడింది—'' ఆనందించసాగింది రంగమ్మగారు.

ఆమెది మూఢనమ్మకమని రుజువైనందుకు పరంధావయ్యగారికి సంతోషం కలగలేదు. కాకరిస్తే కొత్తవారు యింటికి రాకపోగా, యింట్లోని కొడుకు, కూతురూ వెళ్ళిపోయారు!

రంగమ్మగారికి వినంగానే గుండె ఆగిపోని విధంగా ఈ దుర్వార్తలు ఎలా చెప్పాలో ఆయనకు తోచలేదు.

పడమటిదిక్కు గొంతులోకి పోతున్న సూర్యుడ్ని దీనంగా చూడసాగాడాయన. శకునాల కాకి అటువైపుకే ఎగిరిపోతున్నది ఎందుకో !

''అస్తమిస్తున్న సూర్యుడు, రేపు ఉదయించి కొత్తకాంతులు చిమ్ముతాడా ?'' అనే సందేహం కలిగిందాయనకు. ★



Statement about Ownership and other particulares about Newspaper

ANDHRA SACHITRA VARA PATRIKA

FORM IV (See Rules)

1 Place of Publication VIJAYAWADA
2. Periodicity of its Publication WEEKLY
3. Printer's Name S Nageswara Rao
Whether citizen of India Yes
Address 1, Luz Avenue Mylapore, Madras-600 004
4 Publisher's Name S Nageswara Rao
Whether citizen of India Yes
Address 1, Luz Avenue, Mylapore Madras-600 004
5 Editor's Name S Radhakrishna
Whether citizen of India Yes
Address. 14-14-21, Mallikarjuna Rao Street, Gandhi Nagar, Vijayawada-3
6 Names and addresses of individuals who own the news Paper and Partners or share-holders holding more than one percent of the total capital
   1 Name S Kamakshmma
   Address 1, Luz Avenue, Mylapore, Madras-600 001
   2 Name S Radhakrishna
   Address 14-14-21, Mallikarjuna Rao Street, Gandhi Nagar, Vijayawada-3
   3 Name S Nageswara Rao,
   Address 1, Luz Avenue, Mylapore, Madras-600 004
   4 Name S Rajeswari
   Address 14-14-21, Mallikarjuna Rao Street Gandhi Nagar, Vijayawada-3
   5 Name S Seshamma
   Address 1, Luz Avenue, Mylapore, Madras-600 004
   6 Name S Sreeramamurthy, Trustee, Kasinadhuni Nageswara Rao, Sivalenka Sambhu Prasad Dharma Nidhi
   Address 42-45, Luz Church Road, Madras-600 004
   7 Name S Ramayamma
   Address. 1 Luz Avemue, Mylapore, Madras-600 004
   8 Name · P Satyanarayana
   183, 184, Rashtrapathi Road Secunderabad
   9 Name Smt D Leela Bhramara
   Address 1, Luz Avenue, Mylapore, Madras-600 004


1 S Nageswara Rao, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief

1-3-1984

S. NAGESWARA RAO,
Signature of Publisher

ఇప్పుడు!

డిటర్జెంట్ ఉతికే బిళ్ళలకన్నా బరువు రెండు రెట్లు ఎక్కువ, ధర కేవలం కొద్ది పైసలు ఎక్కువ!



టోటల్

నీలి డిటర్జెంట్ బార్

కర్నాటక సోప్స్ మరియు డిటర్జెంట్స్ లిమిటెడ్.
బెంగళూరు వారి ఒక నాణ్యమైన ఉత్పాదన.

మార్కెట్ చేయువారు:
మైసూరు సేల్స్ ఇంటర్‌నేషనల్ లిమిటెడ్. బెంగళూరు.

MCA-TDB-52-TEL

మారేడు దళం

జొన్నలగడ్డ లలితాదేవి

సీరియల్



(గత సంచిక తరువాయి)

జరిగిన కథ — 6 : సమత, అమలేశ్వర్ — జాలయ్య దగ్గరకు వచ్చి వెండి గ్లాసు తాకట్టుపెట్టి యాభై రూపాయలు తీసుకొని హరి దగ్గరకు వెళుతారు. జాలయ్య దగ్గరి వెండి సామానంతా దొంగలించుకు వస్తాడు హరి. దానిని సమత, అమలేశ్వర్, హరి మూడు భాగాలుగా చేసి అమ్మేసారు. సమత తన భాగం డబ్బు అమలేశ్వర్‌కు ఇచ్చేస్తుంది. హరి తన భాగం డబ్బుతో టీ షాపు పెడతాడు. సింహళ, నవీన్ మద్రాసులో కాపురం పెడతారు. నిర్మాత సినీ దర్శకులు అయిన చక్రధరరావు నవీన్ రాసిన కథను పిక్చరు తీయాలనుకుంటున్నట్లు, ఆ సంగతి మాట్లాడను చక్రధరరావు నవీన్‌ను ఆహ్వానించినట్లు నవీన్‌తో చెపుతాడు సంజీవరావు. వినోద్ అమలేశ్వర్‌కు గుడిలో పూజారి ఉద్యోగం ఇచ్చాడు. నవీన్ తమ్ముడు ప్రవీణ్ కువైట్ నుంచి వచ్చాడు. రాత్రి బాగా తాగివచ్చిన నవీన్ తమ్ముడిని గుర్తించక ఎవరో అనుకొని సింహళను అనుమానిస్తాడు. సింహళకు పూలపానుపు అనుకున్న జీవితం నరకం అయ్యింది.

అమలేశ్వర్ మామయ్యగారింటికివచ్చి తిరిగి తన దేవాలయానికి తిరిగివస్తుంటే స్వప్న కనిపించింది.

"హల్లో స్వప్నాదేవి ! గుడ్‌మార్నింగ్" అని విష్‌చేశాడు అమలేశ్వర్. అవేవీ చూడనట్టే వెళ్ళిపోయింది స్వప్న.

ఇప్పుడామె కంటికి ఎవరూ, ముఖ్యంగా తను అసలు కనిపించడంలేదు. అంతా ధనలక్ష్మిచుట్టూ తిరిగేవారే !

తనలాంటివాడికి మనసుంటుందని, దానినిండా మమకారాలుంటాయని పాపం ఏనాటికీ వూహించరు ఆమెలాంటి ధనవ్యామోహితులు. కసిగా పెదవి కొరుక్కున్నాడు అమలేశ్వర్.

ఏదో చెయ్యాలి ! చేసి తనూ గొప్పవాడయి పోవాలి. ఈ డబ్బును చూస్తే — కాదు కాదు పేరు వింటేనే భజన చేసే జనాభా అంతా తన చుట్టూ తిరగాలి. ఎలా ! ఎలా !"

ఈ రోజుల్లో మనిషి డబ్బు సంపాదించడం ముఖ్యంగాని ఎలా సంపాదించాడన్నది పాయింటు కాదు.

దొంగతనాలు చేసో — దోపిడీలు చేసో — ఏ వెధవన్నర వెధవపన్లు చేసినా ఓ బ్యాంకి బాలన్స్ — తిరగడానికి పనికివచ్చే ఓ సెకండ్ హాండ్ కారు వుంటే చాలు.

"ఎక్కడెక్కడివాళ్ళూ చుట్టూ తిరుగుతూనే వుంటారు." అనుకున్నాడు, మనసు మండుతుంటే.

వినోద్ అంటే స్వప్న ప్రాణంపెడుతుందని అతనికి అర్థమవుతూ వచ్చాక ఎక్కడా నడవలేక పోతున్నాడు స్థిమితంగా.

కాళ్ళక్రింద నిప్పులు పోసినట్లే వుంది అతని పని.

అతను తిన్నగా దేవాలయానికి వచ్చాడు. అతను వచ్చేసరికి అతని రాక కోసం ఎదురు చూస్తోంది సమత.

"ఏమిటి బావా ఇంత ఆలస్యం అయిందేం ?" అని అడిగింది.

"ఏంలేదులే మధ్యలో స్వప్న కనిపించింది"

ఆ మాటతో చాలా మటుకు గ్రహించింది సమత.

"ఏమంది ?"

"ఏమన్నా అనడానికి ఆవిడ కళ్ళకి మనం ఏమన్నా కనిపిస్తుంటేగా ?"

ఆ మాటకి సమాధానంగా చిన్న చిరునవ్వు విసిరింది సమత.

అది చూడనే చూశాడు అమలేశ్వర్.

"ఏమిటి నవ్వుతున్నావు ?" అని అడగనే అడిగాడు.

"ఏంలేదులే బావా ! ఇంత అమాయకుడివి ఈ భూప్రపంచంలో ఎలా బ్రతుకుతావా అని."

"ఏం ? నాకేం ?"

"నీకేంలోటు లేదులే ! కాని లోకమంతా నీ లాంటి వారితోనే వుందనుకోకు, మొగలి పూవుల మధ్య మిన్నాగులు వుంటూనే వుంటాయి ఆ సంగతి మరచిపోకు."

"మరిచిపోను. అథవా మరిచిపోయినా గుర్తు చేయడానికి నువ్వు పక్కన వున్నావుగా" అంటూ నవ్వి వూరుకున్నాడు.

స్వప్న బి. ఏ. పాసయ్యాక మానేసింది. సింహళ తను వలచిన రచయితతో జీవితం పంచుకోవడానికి మద్రాసు వెళ్ళిపోయింది. తను ఎం. ఏ. చదవాలని మనసు పడినా ఆర్థిక పరిస్థితిని—ఇంటి పరిస్థితిని మనసులో పెట్టుకుని ఏ బ్యాంక్‌లోనన్నా ఉద్యోగం వస్తుందేమోనని ప్రయత్నిస్తోంది.

సమతా ! ఈ రాముడిని నమ్ముకుంటే మనకి డబ్బేం గిట్టుబాటయ్యేట్లు లేదు. చివరికి ఏదో క్షణాన ముక్తి ప్రసాదించి పైకి లాక్కుపోతాడేమోనని భయంగా వుంది" అన్నాడు నవ్వుతూ అమలేశ్వర్.

"నిజమేననుకో నువ్వన్నమాట కూడా— కాని ఉద్యోగ ప్రయత్నాలు మటుకు ఏం సక్సెస్ అయ్యాయని ?"

"అందుకనే ఇంకా పట్టుకుని రామనామం జపిస్తున్నాను. తోడుగా శివుడినికూడా ననుకో— అబ్బే ! ఆయనా ఏం ఉలకలేదు" అన్నాడు అమలేశ్వర్.

"అందుకే రోజు కలిసి రావాలనేది."

అప్పటికి ఆ ప్రసంగం ఆగిపోయినా అమలేశ్వర్ బుర్ర గిరగిరా తిరుగుతూనే వుంది.

"తనకి అకస్మాద్ధన లాభం జాతకంలో వుందో లేదో ముందు పరీక్ష చేసుకోవాలి— పరీక్ష చేసుకోవాలంటే ఏ జ్యోతిష శాస్త్రవేత్తనో పట్టుకుని చక్రం వేయించాలి— జాతకం తిరగేయించాలి. అకస్మాద్ధన లాభం లేకపోతే ఏ విధంగా లక్షాధికారి కాగలడో ఆలోచించాలి.

ఈ విధంగా రకరకాలుగా పోతోంది అతని మనస్సు. కాని ఏదీ నిలకడగా ఒక పది నిముషాలు కూడా అతని హృదయంలో లేదు. మనిషిని బొమ్మల్లా చేసి ఆడించే ఆ ధనలక్ష్మిని ఎలా ప్రసన్నురాలిని చేసుకోవాలా అని ఆలోచన.

సంఘంలో తనో లక్షాధికారి అయి స్వప్న లాంటి భామలను ఎలా పాదాక్రాంతం చేసుకోవాలా అని బుర్ర బద్దలు కొట్టుకోసాగాడు అమలేశ్వర్.

అతని ఆలోచనలు మూడు రోజులయినా ఒక దారికి రాలేదు — అతని వాలకం గమనిస్తూనే వుంది సమత.

"సమతా ! నవరంగ్‌లో మంచి క్రైమ్ పిక్చరు వచ్చింది. వెడదాం వస్తావా ?" అని అడిగాడు.

"క్రైమ్ పిక్చరుకా !" అంది ఆశ్చర్యంగా.

అందులో వున్న ఆంగ్ల పిక్చరు వాల్‌పోస్టరు తనూ చూసింది.

"ఇంగ్లీషు సినిమాకి, అందులో పూర్తి

దొంగతనాలు, అరెస్టులు మర్డర్లు ఇలాంటి పిక్చరుకి సామాన్యంగా తన బావగారు బయలు దేరరు, అలాంటిది పనిగట్టుకుని ఎందుకు అడిగాడబ్బా !'' అనుకుంది ఆశ్చర్యంగా.

''నేను రాలేను బావా ! నా కవతల చాలా పని వుంది.''

''సరే ! నేను ఒక్కడినీ వెడతానులే'' అంటూ ముఖం గంటు పెట్టుకు కూర్చున్న బావగార్ని చూసి.

''నువ్వు రా అనంగానే మావాళ్ళు పంపద్దా !''

''అందుకే మ్యాట్నీకి వెళ్ళి వచ్చేద్దాం'' అన్నాడు.

చివరకి తప్పనిసరిగా మ్యాట్నీకి బయలు దేరారు.

ఆ సినిమా చాలా ఉత్సాహంగా సంతోషంగా చూశాడు అతను. నమతకి మటుకు నిద్ర వచ్చి ఓ పావుగంట పడుకుందికూడా. చివరకి ఇంటికి వచ్చి రెండు అనాసిన్ బిళ్ళలు వేసుకుని పడుకుంటేగాని ఆ తలనెప్పి తగ్గలేదు ఆమెకి. అలా ఓ వారం గడిచిపోయింది.

ఆ రోజు – ఒక డ్రామాకి పనికివచ్చే వస్తువులు అమ్మే షాపుకు వెళ్ళాడు.

మంచి విగ్గు వగైరాలు తీసుకువచ్చాడు అమలేశ్వర్.

''ఏమిటి బావా ఇవన్నీ తెచ్చావెందుకు ?''

''చూద్దువు గాని !'' అంటూ అద్దం ముందు కూర్చుని ఓ అరగంట మేకప్ అయ్యాడు.

ఆ మేకప్ చూసి అతను అమలేశ్వర్ అని ఎవరూ అనుకోలేరు.

''ఎలా వుంది నా వేషం ?'' అని అడిగాడు.

''బ్రహ్మాండంగా వుంది.''

''మరి నువ్వు కూడా మేకప్ అవుమరి'' అన్నాడు.

తను తెచ్చినవి ఆమెకి తగిలించి కాస్త వేషం మార్చాడు.

''ఏమిటి బావా ఇది ?'' అని అడిగింది.

''రా ! చూపిస్తాను.'' అంటూ ఆమెని తీసుకుని బయలుదేరాడు గుడికి తాళం పెట్టి.

అది శీతాకాలమయినా క్రిందటి రోజు వరకూ తుఫాను రావడంతో ఎడతెరిపిలేనట్టు వర్షం కురిసి జనాన్ని విసిగెత్తించింది. దానితో మరింత చల్లగా వుంది– చలికి ఎనిమిది గంటలు దాటితే తలుపులు వేసుకుంటున్నారు ఇళ్ళల్లో.

సరిగ్గా తొమ్మిది గంటల ప్రాంతంలో లబ్బిపేట పశువుల ఆస్పత్రి ప్రాంతాన ఒక చిన్న కారు వస్తుంటే దారికడ్డంగా నిలబడి ఆపు చేశారు ఇద్దరు.

ఆ కారులో వున్నది ఒక వయసు మళ్ళిన వ్యక్తి – అతని భార్య. అతని భార్యామణి వంటిన బోలెడు నగలున్నాయి.

కారు ఆగిపోయింది.

''ఎందుకు కారు ఆపారు?'' అని అడిగాడు ఆ కారులోని వ్యక్తి.

''ముందు మర్యాదగా వంటిన వున్న నగలు ఇలా ఇవ్వండి'' అన్నాడు కత్తి చూపిస్తూ.


''సంధ్యా ! ఆ నగలు ఇచ్చేయి!'' అన్నాడా కారులో వ్యక్తి. తీసి ఇచ్చింది.

''మీ దగ్గర డబ్బుంటే బయటపెట్టండి.''

ఆ వ్యక్తి సూటిగా చూసి జేబులోంచి వంద రూపాయలు తీసి అతనికిచ్చి ''మా దగ్గర ఇంతకంటేలేవు'' అన్నాడు.

''అయితే పొండి. మళ్ళీ ఈ ప్రాంతాన కనిపించినా – మీరు పోలీసు సహాయం కోరినా





మారేడు దళం

మీకెవరూ కనిపించరు."అంటూ దారి వదిలారు. అప్పటికి పట్టిన చమటను తుడుచుకుంది కారులో వున్న ఆమె.

"అబ్బ! ఇంతటితో వదిలాడు."అనుకుంది భయంగా చూస్తూ.

"మరే! ఇంకా కారంతా సోదా చేశాడు కాదు." అన్నాడా వ్యక్తి బ్రతుకు జీవుడా అంటూ కారుని వేగం పెంచి.

"అవును. అయినా పక్కనుంది ఆడదేనా? దానికెంత ధైర్యం?" అంది గుండెమీద చెయ్యి వేసుకుని.

"కలికాలం" అని జవాబిచ్చాడు.

"ఇంక చాల్లేరాబావా! అంది సమత వళ్ళంతా ముచ్చెమటలు పోసుకురాగా!"

"అవును వెళ్ళిపోదాం" అంటూ ఆగి ఇక్కడ ఎక్కడైనా మనం ఈ విగ్గులు తీసి దాచేసి రిక్షాలో పోదాం" అన్నాడు.

"తీద్దాం. లేకపోతే ఒకవేళ వాడు రిపోర్టు ఇచ్చాడంటే మా రిక్షాలోనే వెళ్ళారని రిక్షావాడు సాక్ష్యం చెప్పవచ్చు."

అంటూ పక్కకి వెళ్ళి మేకప్ తుడిచేసుకుని ఆ విగ్గులు సంచీలో పడేసి మళ్ళీ రోడ్డుమీదకు వచ్చి వెంకటేశ్వరా టాకీస్ వరకు నడిచి వచ్చారు.

అక్కడ రిక్షా మాట్లాడుకుని గుడిదగ్గరకు వచ్చారు.

గుడిలో తులసికోటకు— విరగన్నేరు చెట్టుకు మధ్య వున్న గొయ్యిలో ఆ విగ్గులు నగలు వుంచిన పంచీపెట్టె పైన చెక్కపెట్టె మూత వుంటే పెట్టి చిన్న నీళ్ళతొట్టె వుంటే తెచ్చి దానిమీద పెట్టేశారు.

"ఇంకా నేను ఇంటికి పోతాను బావా! పది దాటింది — అమ్మ— నాన్న ఏం తిడతారో—" అంది హడలిపోతూ.

"నేను ఇంటిదాకా సాయంవచ్చిదింపుతాలే" అన్నాడు అమలేశ్వర్.

ఇద్దరూ ఇంటికి వచ్చాక పడవే పడింది పిడుగు.

"ఇప్పటిదాకా ఏం చేస్తున్నారు?"అంటూ.

"సినిమాకి వెళ్ళాం — అక్కడినించి మెల్లగా నడిచివచ్చాం" అంది సమత.

అమలేశ్వర్ వెళ్ళిపోయాడు తిరిగి గుడికి.

"ఇదుగో సమతా! ఇలా సినిమాలని, నాటకాలని రాత్రి పదింటిదాకా అతనితోతిరగడం ఏం బాగుంది? లోకం ఏమనుకుంటుందన్న జ్ఞానం వుండక్కర్లేదా!

ఎంత బావ అయినా ఎంతలో వుండాలో అంతలో వుంచాలి – అంటూ తల్లి పెట్టే వేడి వేడి చీవాట్లను — వేడివేడి అన్నాన్ని తిని పడుకుంది.

సమత, ఆ తెల్లవార్లూ ఆమెకి. తమ సాహసం గుర్తువచ్చి ఒక్కసారి నవ్వు, ఒక్కోసారి భయం కూడా కలగసాగాయి.

12

"హల్లో! నవీన్!" అంటూ కారు దిగుతూనే విష్ చేసింది కాంతి.

"హల్లో!"అంటూ ఆమె కారు దగ్గరకు వచ్చాడు నవీన్.

"ఎక్కడికో బయలుదేరినట్టున్నారు"అంది అల ఓకగా అతనికేసి చూసి —

"ఎక్కడికీలేదు—ఇంటికే" అన్నాడు.

"ఇంటికేగా! కాస్త ఆలస్యం అయినా ఫర్వాలేదు. రండి–మా యిల్లు చూద్దురుగాని" అంది కాంతి.

ఇంక మారు మాట్లాడక ఆమె కారులో ఎక్కి కూర్చున్నాడు.

కారు తిన్నగా మాంబళంకేసి బయలుదేరింది.

కాంతి హిందీ చిత్ర రంగంలో ఇప్పుడిప్పుడే పైకి వస్తున్న తార.

నవీన్ వ్రాసిన నవలను త్రిభాషా చిత్రంగా నిర్మిస్తుంటే హిందీపిక్చరులో ఆమె హీరోయిన్‌గా నటిస్తోంది. అందుకోసం మద్రాసు వచ్చింది.

వచ్చినప్పుడే నవీన్‌తో పరిచయమైంది! అతను చాలా పెద్ద రచయిత అని అతని కథలు, నవలలు చాలా చిత్రాలుగా వస్తున్నాయని సులభంగానే గ్రహించింది.

"ఆయనకేమండీ! బంగారం లాంటి ఇల్లు, ఆయిదారు బ్యాంక్‌ల్లో ఎక్కౌంటు, కారు — హోదా-" అంటూ కొందరు —

"మహారచయితండీ! ఆయన సీరియల్ లేని పత్రిక వుందా! ఆయన నవలలు ప్రింటయి బయటకి వచ్చిన నాలుగు రోజులకే వేలకివేలు కాపీలు అమ్ముడుపోతుంటాయట." అంటూ కొందరు అదేపనిగా చెబుతుంటే వింటున్న కాంతికి మతిపోయినట్లయింది.

"అంత గొప్ప రచయితా?" అనుకుంది విడ్డూరంగా.

మెల్లగా అతన్ని గురించిన వివరాలు ఇంకా ఇంకా సేకరించడం ప్రారంభించింది.

అతనితో పరిచయం పెంచుకోవాలని — ఆ పరిచయం స్నేహంగా, స్నేహం ప్రేమగా మారాలని కూడా ఆమె అనుకోకపోలేదు. కారు తిన్నగా తన గుమ్మం ముందు ఆపి తను క్రిందకి దిగి — "దిగండి" అంది కాంతి నవీన్‌కేసి చిరునవ్వుతో చూసి. నవీన్ క్రిందకి దిగాడు.

మొత్తం నాలుగే గదులున్న ఇల్లు అది ముందు గదిలో ఆమె. అతన్ని కూర్చోపెట్టి లోపల వంటమనిషికి ఏదో చెప్పివచ్చి మళ్ళీ అతని కెదురుగా వచ్చి కూర్చుంది.


మరో రెండు నిముషాల్లో టీ, బిస్కట్లు తీసుకునివచ్చిఇద్దరిముందూ పెట్టింది వంటావిడ.

"తీసుకోండి" అంది అతనికి మరికాస్త దగ్గరగా జరుపుతూ.

"ఏముంది? వెరీ సింపుల్" అంటూ మందహాసం చేసింది.

మెల్లగా ఒక్కొక్క బిస్కెట్‌ని త్రుంచి తింటూ వుంటే అతన్నే పరిశీలనగా చూడసాగింది కాంతి.

అక్కడక్కడా నెరసిన శిరోజాలు, విశాలమైన నుదురు — పెద్ద ముక్కు ఇతనిలోని


"ఒక్క మాత్రయే
"గుటుక్"
తలనొప్పి పోయే
చటుక్!"
EXTRA STRENGTH
ASPRO
600
Strong Sure Speedy
క్రొత్త
ఎక్స్‌ట్రా స్ట్రెంగ్త్
ఆస్ప్రో
600
మునుపెన్నడూ లేనంత బాధ నివారణ శక్తి...కేవలం
ఒక్క బిళ్ళతో
వెంటనే పూర్తి ఉపశమనం యివ్వడం కోసం
అధిక శక్తి గల ఎక్స్‌ట్రా స్ట్రెంగ్త్ ఆస్ప్రో 600 లో వుంది, ప్రపంచంలోకల్లా అత్యంత
ప్రభావంతో తలనొప్పిని పోగొట్టే నివారణ పదార్థం 600 మి.గ్రా.
ఎక్స్‌ట్రా స్ట్రెంగ్త్
ఆస్ప్రో 600
శక్తితో, తప్పనిసరిగా, తొందరగా పనిచేస్తుంది.
daCunha/AS/10/83/TL

ప్రత్యేకాకర్షణ ఏమిటాని చూడసాగింది. అతని మేధాశక్తి — అతని రచనాశక్తి వయసు పెరుగుదలతోపాటు మరింత రాటుదేలాయి. అందుకే అంత గొప్పగొప్ప రచనలు చేయగలుగుతున్నాడు— చేసి డబ్బు సంపాదిస్తున్నాడు — అతని పేరు స్క్రీన్ మీద కనిపిస్తేనే వంద రోజులు గ్యారంటీ అని ప్రజలు అనుకుంటారట అనుకుంది కాంతి.

"ఇంతకీ మీకు ఎంతమంది పిల్లలో చెప్పారుకాదు." అంది టీ త్రాగడం అయ్యాక.

"నాకా! ఒక్కత్తే అమ్మాయి."

"మగ పిల్లలు లేరా ?"

"లేరు" అన్నాడు మనసులో. సింహళ మెదిలింది ఒక్కసారి.

"సింహళకన్నా ఒక మగపిల్లాడు పుడితే బాగుండు" అనుకున్నాడా క్షణంలో.

"ఈ రాత్రికి మీరు ఇక్కడ భోజనం చేయకూడదా ?" అంది.

"భోజనమా ? ఇప్పుడు మీరు పెట్టిన ఈ బిస్కెట్లు సామాన్యంగా వున్నాయా ?" అని అడిగాడు.

"మీరు అందుకే సులభంగా అంతంత మేడలు కట్టేశారు. అంతా మీరు చాలా ధనవంతులు అంటుంటే ఈ రచనలవల్లే ఇంతేసి మేడలు కట్టేశారా ? అనుకునేదాన్ని — ఇప్పుడు అర్థమయిందిలెండి."

"ఏం ?" అన్నాడు అమాయకంగా నవీన్.

"ఇలా టీ బిస్కెట్లతో కడుపు నిండిపోయే వారికి ఆదా కాక ఖర్చేముంది" అంటూ పకపకా నవ్వింది కాంతి.

నవీన్ నవ్వి వూరుకున్నాడు.

మొత్తంమీద ఆ రాత్రికి భోజనం చేసేదాకా వదల్లేదు కాంతి

భోజనం చేసి అతను ఇల్లు చేరేసరికి పదకొండు గంటలయింది. అప్పటివరకూ అతని కోసం కనిపెట్టుకునే వుంది సింహళ.

"ఇంత ఆలస్యమయిందేం ? ఎక్కడికి వెళ్ళారు ?" అని అడిగింది సింహళ

ఆ మాటకు ఛ్రరున కోపం వచ్చేసింది నవీన్‌కి.

"షటప్! ఎప్పటికో అప్పటికి వస్తాను — ఎక్కడికో అక్కడికి పెడతాను ? అడగడానికి నువ్వెవరు ? నామీద నీ అధార్టీ ఏమిటి ?" అని అడిగాడు తీక్షణంగా.

ఆ మాటకి అతనికేసి ఒకసారి చూసి తన గదిలోకి వెళ్ళిపోయింది సింహళ

మళ్లీ అతనితో మాట్లాడబుద్ధి కాలేదు.

"ఛీ! ఇతని ప్రేమంతా నిజమని నమ్మి కన్నవారిని వదిలి ఇతనితో ఏదో ఆనంద లోకాల్లో విహరిద్దామని వచ్చినందుకు తగిన శాస్తి చేశాడు"

పువ్వులాంటి ఆడపిల్లను ఎలా చూసు

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
6–3–645 : : సోమాజిగూడ : : హైదరాబాదు

ఉత్తమ విద్యకు-ఉన్నత విద్యకూ ఒక ఆసరా

★ **అవకాశం అందరికిఅందుబాటులో:** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం కల్పిస్తున్న విద్యావకాశాన్ని ఆసరాగా మీ విద్యార్హతల్ని పెంచుకోవచ్చు. ఏ విద్యార్హత లేకపోయినా బి.ఎ., బి.కామ్. కోర్సుల్లో ప్రవేశాన్ని పొందవచ్చు.

★ **ఉండాల్సిన వయస్సు** : 1 జూన్ 1984 నాటికి 20 ఏళ్లు పూర్తయి వుంటే చాలు.

★ **కావల్సిన అర్హత** : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం మే 1984లో నిర్వహించే అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కాగలగాలి.

★ **అర్హత పరీక్షా కేంద్రాలు** : హైదరాబాదు – సికింద్రాబాదు జంట నగరాలతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలోను నిర్వహించబడతాయి. తగినంతమంది అభ్యర్థులుంటే ఇతర రాష్ట్రాలలో కూడా ఈ పరీక్ష నిర్వహించబడుతుంది.

★ **పరీక్ష రాసే భాష** : తెలుగు, ఇంగ్లీషు దేంట్లోనయినా రాయొచ్చు.

★ **పరీక్ష తేది, సమయం** : విడిగా ఈ విషయాన్ని అభ్యర్థులకు తర్వాత తెలియజేయడం జరుగుతుంది.

★ **అప్లయి చేసేదెట్లా** : "ఆఫీసర్ ఇన్‌చార్జి" అడ్మిషన్స్ ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, 6-3-645, సోమాజిగూడ, హైదరాబాదు - 4 ని స్వయంగా కలిసిగాని, లేదా చిరునామాకు రాసిగానీ, అప్లికేషన్ ఫారాల్ని పొందవచ్చు.

★ **అప్లికేషన్ ఫారం, ప్రాస్పెక్టసు పొందడానికి ముందు చేయవలసింది** : రిజిస్ట్రారు, ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాదు పేర్న రూ. 5/- (ఐదు రూపాయలకు) పోస్టలు ఆర్డర్‌తో క్రాస్డు బ్యాంకు డ్రాఫ్టు (స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, బెల్లవిస్టా బ్రాంచిలో చెల్లుబాటగునట్లు) తీసుకోవాలి. పోస్టులో అప్లికేషను ఫారాన్ని తెప్పించుకోవాలనుకుంటే మూడు రూపాయల స్టాంపులనతికించిన స్వంత చిరునామా కవరు (11" X 5" సైజు) నొకదానిని పోస్టలు ఆర్డరు/బ్యాంకు డ్రాఫ్టుతో బాటు జతచేసి పంపాలి.

★ **ఇంటర్మీడియేట్, లేదా దానికి సమానమైన పరీక్ష ఇంతకుముందే ఉత్తీర్ణులయి ఉంటే** : మీరు అర్హత పరీక్ష ఉత్తీర్ణులు కానక్కర్లేదు. సరాసరి డిగ్రీలో చేరవచ్చు మరో ప్రకటన వస్తుంది గమనిస్తూ ఉండండి. బి.ఎస్సి.లో చేరడానికి మాత్రం సైన్సులో ఇంటర్మీడియేట్ తప్పనిసరిగా పాసయి ఉండాలి

★ అప్లికేషన్ ఫారాల్ని వ్వడం ప్రారంభించేతేది: 25 ఫిబ్రవరి 1984

★ అప్లికేషన్ ఫారాల్నిచ్చే చివరి తేది : 24 మార్చి 1984

★ పూర్తిచేసిన అప్లికేషన్లు తిరిగి తీసుకోవడానికి ఆఖరి తేది : 31 మార్చి 1684

[సం] రిజిష్ట్రారు.

కోవాలో తెలియని మూర్ఖుడు. తీపి మాటలు కాగితాలవరకే -- ప్రేమలు నవలలవరకే — నిజజీవితంలో తను ఎలా మాట్లాడినా — ఎలా ప్రవర్తించినా ఫర్వాలేదు — నమ్మి వచ్చినదాన్ని ఎంత చిత్రవధ చేసినా ఇబ్బందిలేదు. కాని తన కథల్లోనూ—నవలల్లోనూ స్త్రీ పాత్రలుమటుకూ అపూర్వంగా వుంటాయి. అమోఘ ధైర్య సాహసాలను ప్రదర్శిస్తాయి.

మగవాడిమీద మాటల తూ ణీ రా లు వదుల్తాయి ! ఎదురు తిరుగుతాయి.

ఏ కాస్త అన్యాయమూ సహించలేక తిరగ బడుతూవుంటాయి కాని అ త ని తో మ టు కూ ఆడది అతి అణకువగా — అతి భయం భయంగా అతి గౌరవంగా — ఇక్ష్వాకులనాటి పతివ్రతామ తల్లిని మించి వుండాలి.

ఏమాత్రం రెట్టించకూడదు — ఏ పరాయి మగవాడితోనూ మాట్లాడటంకాదు — కనీసం ఓరకంటితోకూడా చూడకూడదు గుమ్మందాటి బయటకి రాకూడదు

ఇంటికి వచ్చిన చుట్టాల మగాళ్ళతో కూడా మాట్లాడకూడదు. ఎంతో దూరంగా నిలబడి పమిటంతా కప్పుకునే తల వంచుకుని ఏదో గొణిగినట్లు మాట్లాడాలి

అంతేగాని ఖంగున గట్టిగా మా ట్లా డ కూడదు — ఇది తను తన మరిది ఇంటికి వచ్చాక తెలుసుకున్న పరమసత్యం — ప్రవీణ్ పుణ్యమాని తను వలచిన మగవాడిలోని రెండవ రూపం చూస్తోంది

అతను రుచి చూపే న ర కా న్ని అతి సహనంగా భరిస్తోంది.

తలదువ్వి పూవులు పెట్టుకుని కాస్త మంచి చీర కట్టుకుంటే "ఆ వెధవకోసమేనా ?" అని రపీమని అడిగేంత స్థితికి వచ్చాడు అనుమానాల పుట్ట అయిన నవీన్.

ఎందుకితనికింత అనుమానం ? తన ప్రేమ అతనికి తెలియదా ! అతనే సర్వస్వం అని నమ్మి నందుకు అతను ఇలాంటి అ ను మా నా ల తో తన నెందుకిలా చిత్రహింస పెడతాడు.

అంత క్షణక్షణానికి మనసు ఇతరుల మీదికి ఎలా పోనిస్తారు ఆడవారు. అతనెందుకు తనని అర్థం చేసుకోడు ? తను ఇంకా ఓర్పుతో భరిస్తోంది,గాని మరొకర్తి అయితే ఈపాటికి ఏ క్షణానో వెళ్ళి సముద్రంలో పడి చచ్చేది.

"బహుశః తాగి వచ్చాడేమో ! అందుకే ఇలా నోరు పారేసుకుంటున్నాడు. ఆ నిషా దిగితే మామూలుగానే వుంటాడులే అని ఎక్కడికక్కడికి సరిపెట్టుకుంటూ వస్తున్నందుకు తగిన గుణ పాఠం నేర్పుతున్నాడు" అనుకుంది కన్నీళ్ళతో తలగడా తడిసిపోతూండగా.

ఈ సంభాషణంతా ప్రవీణ్ వింటూనే ఉన్నాడు. అతని హృదయం అంతా జాలితో— సింహాళపట్ల సానుభూతితో నిండిపోయింది.

పాపం ! బొత్తిగా నోరులేనిపిల్ల. ఇలాంటి అమ్మాయిని నిజంగానే అన్నయ్య ఉసురు పెట్టి పైకిరాడు. ఆడదాన్ని, నమ్మినదాన్ని క్షోభపెట్టి ఏ మగాడూ అభివృద్ధిలోకి రాలేదు.

చివరికి అన్నయ్య తన వినాశనానికి తనే నాందీవాచకం పలుకుతున్నాడులా వుంది.

బుద్ధి కర్మానుసారి అని—కర్మగతిని తప్పించ లేరు ఎవరూ ఇలాంటి కర్మం నుదుటరాసి వుంది కనుక సింహాళ ఇతనితో జీవితం పంచు కోవాలని ఆరాటపడుతూ వచ్చింది. ఇలాంటి ఆమెని కంటతడి పెట్టించుతున్న అన్నయ్య నుదుట ఏంరాశాడో మరి దేవుడు.

అనూరాధ ఏ డా కు లు పారేసిపోయింది. సింహాళ కూడా మనసు విరిగి వెళ్ళిపోతే అన్నయ్య కింక తోడెవరు ? అనుకున్నాడు బాధగా.

ఆ బాధలో అన్నగారిపట్ల కోపం— బాధ — సింహాళపట్ల జాలి, ఆరాధన అన్నీ వున్నాయి.

భోజనం బాగా దట్టించి వచ్చాడు కనుక వెంటనే నిద్రపోయాడు నవీన్.

అది గమనించి మెల్లగా మంచం మీద నించి లేచి సింహాళ గది దగ్గరకు వచ్చాడు ప్రవీణ్.

సింహాళ వెక్కిళ్ళు బయటకు వినిపిస్తూనే వున్నాయి.

"సింహాళా ! ఏడ్చి ప్రయోజనం ఏముంది? కాసిని చన్నీళ్ళతో ము ఖ ం కడుక్కునివచ్చి భోజనంచేయి — అన్నయ్య కోసం ఇంతవరకూ కనిపెట్టుకుని కూర్చున్నావు—.

ఆయనగారెక్కడో తినేవచ్చినట్టున్నాడు — అతనికోసం నువ్వు పస్తు పడుకోవడం దేనికి ? ఇలా తిండీ తిప్పలు మాని ఏడుస్తూ కూర్చుంటే ఏం లాభం ? ముందు బంగారం లాంటి నీ ఆరోగ్యం పాడైపోతుంది." అంటూ నచ్చ చెప్పసాగాడు.

అయిదు నిముషాలలాగే కళ్ళు తుడుచు కుంటూ ఉండిపోయి మెల్లగా లేచి బాత్‌రూంలోకి వెళ్ళి ముఖం కడుక్కొని వచ్చింది. అప్పటికి అక్కడే వున్నాడు ప్రవీణ్

"పడుకోవద్దు— ముందు భోజనం చేయి."

"ఇప్పుడేం భోజనం ? టైము ఎంత అయిందో తెలుసా ?" అంది సింహాళ

"ఆ ! తెలుసు. టైము ఎంతైనా మనిషి ఆకలి ఎక్కడికీపోదు—నేనిక్కడే కూర్చుంటాను— భోజనం చేయి—నువ్వు అన్నం తినేదాకా కదలను," అన్నాడు ప్రవీణ్.

"వద్దులెండి. మీ అన్నయ్య చూశారంటే మళ్ళీ అదో గొడవ."

"చూస్తే చూడనీయండి — అతనేమన్నా సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగానే వున్నాను." అన్నాడు స్థిరంగా


ఇహ తను భోజనం చేయక తప్పదని గ్రహించింది సింహాళ మెల్లగా వంటగదిలోకి వెళ్ళి భోజనం వడ్డించుకుంది. గుమ్మం అవతలగా పీట వాల్చుకుని కూర్చున్నాడు ప్రవీణ్. ఆమె భోజనం ముగించి లేచే వరకూ కూర్చుని ఆమె అన్నం తిన్నాక అప్పుడు తన గదిలోకి వెళ్ళి మంచంమీద పడుకున్నాడు ప్రవీణ్

అసలే అలిసిన మనసుతో వున్న సింహాళకు పడుకోగానే నిద్ర పట్టింది.

బాగా చల్లగా గాలి వేస్తుంటే ప్రవీణ్‌కి కూడా వెంటనే నిద్ర పట్టింది.


[ఇంకా వుంది]






జి. ఆర్. ఎస్* కలిగిన క్రొత్త ప్రెస్టీజ్ ఒక్కటే అత్యంత భద్రమైన ప్రెషర్ కుక్కర్

క్రొత్త **ప్రెస్టీజ్**



జి ఆర్ ఎస్ అంటే ఏమిటి?


గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ ఒక విశిష్టమైన నమూనాలో రూపొందించబడింది నీరు మరగబెట్టడం ఎంతో నిరపాయకరమో, ఈ సాధనంతో కూడిన ప్రెషర్ కుక్కర్‌తో వంటచేయడం కూడా అంత నిరపాయకరం ప్రెషర్ కుక్కర్ మూతలో ప్రత్యేకంగా అమర్చబడిన రంధ్రంద్వారా, గేస్కెట్ అపాయకరమైన స్థితిని చేరిన ఆవిరి ఒత్తడిని అత్యంత భద్రంగా వదలివేస్తుంది జి ఆర్ ఎస్ అమర్చడంవల్ల 'క్రొత్త ప్రెస్టీజ్' పూర్తి భద్రతగల.ఏకైక ప్రెషర్ కుక్కర్‌గా తీర్చి దిద్దబడింది



అది ఎలా పనిచేస్తుంది?

వంట త్వరగా పూర్తవడానికి ప్రెషర్ కుక్కర్లన్నీ ఆవిరినే ఉపయోగించుకుంటాయి కొన్ని సమయాలలో కుక్కర్ లోపల ఆవిరి ఒత్తడి అవసరానికి మించి ఉంటుంది సాధారణ పరిస్థితులలో ఈ ఆవిరి ఒత్తడి కుక్కర్ మీది వెయిట్‌వాల్వ్ రంధ్రం ద్వారా బయటకు పోతుంది అయితే, ఆహార పదార్థాలచే ఈ రంధ్రం కప్పివేయబడినప్పుడు కుక్కర్ ప్రేలిపోయే ప్రమాదం ఉంటుంది

'క్రొత్త ప్రెస్టీజ్'లో ఎప్పుడైనా ఆవిరి ఒత్తడి అదికమైనప్పుడు ప్రెషర్ కుక్కర్ మూతలో అమర్చబడిన జి ఆర్ ఎస్ రబ్బర్ గేస్కెట్‌ను సాగేలా చేసి అధిక ఒత్తడిని అంతర్ముఖంగా, భద్రంగా వదలివేస్తుంది,



జి ఆర్ ఎస్ ఎందుకు అవసరం?

మీరు సేఫ్టీ ప్లగ్‌ను మార్చవలసి వచ్చినప్పుడు మీకు నకిలీది లభించవచ్చు అవి అత్యవసర సమయాలలో సరిగా పనిచేయదు దురదృష్టవశాత్తు, సేఫ్టీ ప్లగ్ నకిలీదో,అసలైనదో మీరు గుర్తించలేరు, ప్రమాదాన్ని ఎందుకు కొనితెచ్చుకోవాలి? **జి ఆర్ ఎస్ ఎన్నడూ విఫలంకాదు**





100% భద్రత

మామూలుగా వంటచేసే పద్ధతిలో జి ఆర్ ఎస్ జోక్యం ఉండదు.


ఉండనే ఉండదు అందులో మార్చడానికి ఏమీలేదు. రబ్బర్ గేస్కెట్ ఆవిరిని వదలి పెట్టగానే మీరు చేయవలసిందల్లా శుభ్రంచేసి ఒక స్పూన్ సహాయంతో యథాస్థానానికి త్రోయడం మాత్రమే, తరువాత వెయిట్‌వాల్వ్ రంధ్రాన్ని శుభ్రంచేసి కుక్కర్ వాడండి

చిన్నపిల్లలు సైతం నిర్భయంగా వాడగలిగే భద్రమైన కుక్కర్ — అదే గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ కలిగిన "క్రొత్త ప్రెస్టీజ్".

* గేస్కెట్ రిలీజ్ సిస్టమ్

ttk తయారీ.

Prestige



ప్రెస్టీజ్ . భారతదేశములో ప్రెషర్ కుక్కర్‌ను ప్రవేశపెట్టినవారు

maa(s) TTP 3 Tel b8.

సీరియల్

కల నిజమైతే...!

— విన్నకోట సుశీలాదేవి

(గత సంచిక తరువాయి)

మీనాక్షి ప్రతి ఆదివారం వస్తోంది ముందుగా కిరీటి రెండు మూడు గీతాలు వాయించేవాడు ! తర్వాత మీనాక్షి ఒక పావుగంట నేర్చుకునేది.

"మీనాక్షీ ! సంగీతానికి బాగా సాధన అవసరం. నా వయొలిన్ తీసుకెళ్లి మీరు ఇంటి దగ్గర ప్రాక్టీసు చెయ్యండి !" అన్నాడొకరోజు కిరీటి.

మీనాక్షి నవ్వి — "వద్దులెండి నేను కొనుక్కుంటాను !" అంది.

"కొనుక్కునే వరకూ వుపయోగించు !"

మీనాక్షి వెంటనే సమాధానం చెప్పలేదు. కొద్దిసేపయ్యాక మెల్లగా అంది :

"నేను నేర్చుకోవడం మా ఇంట్లో వాళ్ళకు ఇష్టం వుండదండీ !"

"ఎందుకని ?" ఆశ్చర్యంగా అడిగాడు !

"నేను అలిసిపోతానని వాళ్ల భయం !"

"మీనాక్షీ ! అసలు విషయమేదో దాట వేస్తున్నావ్ ! ఏమిటది ? నాకు చెప్పకూడదా?" కిరీటి అడిగాడు

"ఇప్పుడా విషయం అడిగి ఈ మంచి సమయాన్ని పాడుచెయ్యకండి. ఏదో ఒకరోజు నా అంతట నేనే చెప్తాను !" అంది మీనాక్షి.

కిరీటి ఇక ఎక్కువ తర్కించలేదు.

మీనాక్షి వుదాసీనంగా వుండడం కిరీటికి బాధ కలిగించింది ఆమెలో వుత్సాహాన్ని కలిగించాలని కిరీటి వయొలిన్ తీసి నండూరి వారి ఎంకి పాట వాయించాడు.

పరిసరాలు ఆహ్లాద భరితమయ్యాయి ! మీనాక్షిలో దిగులుపోయి ఆనందం కలిగింది.

"మీకు వయొలిన్ నేర్చుకోవాలనే కోరిక ఎలా కలిగిందండీ ! మీనాక్షి" అడిగింది.

"మంచి ప్రశ్నే వేశారు." నవ్వి వయొలిన్ క్రింద పెట్టాడు.

"చిన్నప్పుడు మా అక్క పెళ్ళి సంగీతం నేర్చుకొనేది — అది చూసి నాకూ నేర్చుకోవాలనిపించింది! నేనూ మొదలెట్టాను! పెళ్లయ్యాక మా అక్క మానేసింది ! కానీ నేను మానలేకపోయాను !" అన్నాడు.

"వీణ కంటే వయొలిన్ కష్టమంటారు. మీరు ఇంత బాగా వాయించడానికి ఎన్నాళ్లు సాధనచేశారు ?" అనడిగింది.

"ఇన్ని రోజులు — ఇన్ని గంటలని లెక్క చెప్పలేను కానీ చాలా సమయం ఈ సాధనకు వెచ్చించాను ! ఒక్కొక్కసారి నాకు రోజుకు ఇరవైనాలుగ్గంటలుకూడా చాలేవికావు ! చదువు మానేసి వాయిస్తూ కూర్చునేవాడిని ! రోజుకు నాలుగ్గంటలే నిద్రపోయి సాధన చేసిన రోజు లున్నాయి ! అదొక పిచ్చి !" కిరీటి నవ్వాడు.

"పిచ్చికాదు ! సంగీతం మీద మీకున్న భక్తి అది !"

"ఆ భక్తి నీక్కూడా కలిగిద్దామంటే నీకు శ్రద్ధే లేదు !" అన్నాడు.

"లేనిది శ్రద్ధ కాదు ! భవిష్యత్తుపైని ఆశ... !"అని వెంటనే నవ్వేస్తూ— "ఈ రోజిక నాకు పాఠం నేర్పరా" అంది సంభాషణ మార్చి.

ఆమె మనసులోని రహస్యాన్ని తెలుసుకోవాలనే కోరిక రోజు రోజుకీ అధికమైనా, ఆమె నా విషయంలో బలవంతం చెయ్యలేకపోయాడు కిరీటి.

మళ్లా ఫిడేలు చేతిలోకి తీసుకున్నాడు !

* * *

"మీనాక్షీ నిన్నొకటి అడగనా?" ఆదివారం మీనాక్షి రాగానే కిరీటి అడిగిన ప్రశ్న అది.

మీనాక్షి ఆశ్చర్యపోతూ —

"ఏమిటండీ! ! అది !"

"అడిగాక కాదనకూడదు !"

"చెప్పండి! అవుననడానికే ప్రయత్నిస్తాను" అంది.

"ఈరోజు మనిద్దరం కలిసి 'శంకరాభరణం' సినిమాకి వెడదాం వస్తావా"అనడిగాడు కిరీటి.

"సినిమాకా !" కంగారుపడింది మీనాక్షి.

జరిగిన కథ—1 : హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్లో చనిపోయిన మీనాక్షి బ్రతికొచ్చిందని సారథి ద్వారా తెలుసుకున్న కిరీటి మనసులో అలజడి రేగింది. పాత జ్ఞాపకాలు చుట్టుముట్టాయి — కిరీటికి మీనాక్షి బ్యాంకులో పరిచయమవుతుంది. కిరీటి ఆహ్వానంపై అతని ఇంటికి వస్తుంది మీనాక్షి. అతనివద్ద వయొలిన్ నేర్చుకోను శిష్యురాలిగా చేరుతుంది.

"అవును. సంగీత ప్రధానమైన చిత్రం అది ! మనలాటి సంగీత ప్రియులు తప్పక చూడాల్సిన సినిమా ! అందుకే మనిద్దరం కలిసి చూడాలని నా కోరిక !"

మీనాక్షి ఏమీ సమాధానం చెప్పలేదు. కిరీటి ఆమె వేపే ఆత్రంగా చూస్తున్నాడు.

మీనాక్షి ఎందుకింత సంశయిస్తోంది ! బహుశ ఆమెకు తనతో రావడం ఇష్టంలేదా ?

"మీనాక్షీ ! నాతో రావడం ఇష్టం లేకపోతే పోనీ ! దానికింత ఆలోచన ఎందుకు ?" కిరీటి నిరాశని అణచుకుంటూ అన్నాడు.

మీనాక్షి చటుక్కున తలెత్తింది.

"అబ్బే...అదేం కాదండీ. వస్తాను."

కిరీటి ముఖం వెలిగిపోయింది.

"థాంక్యూ !" అన్నాడు.

"ఇప్పుడు వెడితే టిక్కెట్లు దొరుకుతాయా ?" మీనాక్షి అడిగింది.

కిరీటి నవ్వి — "నేను ప్రొద్దున్నే రెండు టిక్కెట్లు తెప్పించాను !" అన్నాడు.

"భలేవారే ! ముందే అంతా సిద్ధం చేసి నన్ను ఫూల్ని చేశారన్నమాట!" అంది నవ్వుతూ.

"అలా అనకు. నువ్వు నా మాటని కాదనవనే నమ్మకం ! అంతే."

"సరే ! పదండి" మీనాక్షి లేచింది.

ఇద్దరూ ఆటోలో సినిమా హాలుకు వచ్చారు. హాలు ముందు విపరీతమైన రద్దీ.

ఆ జనాన్ని చూస్తూ "సినిమా అంత బాగుంటుందా ?" అంది మీనాక్షి.

"నువ్వే చూస్తావుగా పద !"

ఇద్దరూ పైకి వెళ్లారు. కూర్చున్న అయిదు నిముషాలకు సినిమా మొదలైంది. కిరీటి పూర్తిగా సినిమాలో లీనమయ్యాడు. మధ్య మధ్య మీనాక్షితో ఏవేవో చెప్తున్నాడు.

ఒక గంట గడిచింది. తను ఇంతసేపూ మాట్లాడుతున్నా మీనాక్షి నుండి ఎటువంటి సమాధానం రాకపోవడంతో కిరీటికి అనుమానం వచ్చి ప్రక్కకు తిరిగి చూశాడు.

మీనాక్షి కళ్ళు మూసుకుని సీటుకు ఆనుకుంది. అది చూసి కిరీటి కంగారుపడ్డాడు.

"మీనాక్షీ ! ఏమిటలా వున్నావ్ ! ఏం జరిగింది ?" అన్నాడు ఆమె భుజాన్ని పట్టి కుదుపుతూ.

మీనాక్షి కళ్లు తెరిచి "వెళ్లిపోదామండీ !" అంది. కిరీటి లేచి మీనాక్షిని మెల్లగా నడిపిస్తూ బయటికి తీసుకొచ్చాడు.

టీ స్టాల్ దగ్గర నిలబడి బీడీ కాలుస్తున్న రహీమ్ వీళ్లని చూసి బీడీ పారేసి పరిగెట్టుకు వచ్చాడు.

తోటకూర కాడలా వేలాడిపోతున్న మీనాక్షిని చూస్తూ "అమ్మాయిగారికి ఏమయింది సార్!" అనడిగాడు.

"ఏమో ! నాకూ తెలీకుండా వుంది !"

కిరీటి ముఖంలో కంగారు, బాధా స్పష్టంగా కన్పిస్తున్నాయి.

కిరీటి మీనాక్షిని ఆటోలో కూర్చోబెట్టాడు. మీనాక్షి అతని భుజంమీద తల వాల్చింది. రహీమ్ పది నిముషాల్లో ఆటోని కిరీటి ఇంటి ముందు ఆపాడు.

కిరీటి ఆమెను రెండు చేతుల్తో ఎత్తుకుని లోపలకు తీసుకెళ్లి బెడ్‌మీద పడుకోబెట్టాడు.

ఫాన్ వేసి— లోపలకు వెళ్లి మంచినీళ్లు తీసుకొచ్చి ఆమె చేత తాగించాడు. మీనాక్షి మెల్లగా కళ్లు తెరిచింది.

"రహీమ్ ! నేను డాక్టరుని తీసుకొస్తాను. అమ్మాయిగారిని చూస్తూ వుండు" అని బయటకు వెళ్లబోయాడు.

మీనాక్షి అతని చేతిని పట్టుకుని కళ్లతోనే అతడిని వారించింది.

"సార్ ! సోడా తాగితే మంచిది" అని రహీమ్ వెళ్లాడు.

కిరీటి మీనాక్షి ప్రక్కనే కూర్చున్నాడు. ఆమె వేపే చూడసాగాడు ! మనసులో ఎన్ని గాథలూ, బాధలూ వున్నా పైకి నవ్వుతూ, త్రుళ్లుతూ మాట్లాడే మీనాక్షి అలా దెబ్బతిన్న పక్షిలా పడుకుని వుండటం అతనికి ఎంతో ఆవేదన కలిగిస్తోంది.

మీనాక్షి నుదుటిమీద చెయ్యివేసి — "ఎలా వుంది మీనాక్షీ" అనడిగాడు.

మీనాక్షి కళ్ళు తెరచి "బాగానే వుంద" న్నట్లుగా నవ్వింది !

ఆ నవ్వు ఎప్పటిలా లేదు . అతి దయ నీయంగా వుంది.

కిరీటికేం తోచడం లేదు. మీనాక్షి హఠాత్తుగా ఎందుకిలా అయింది ఏమిటీ అమ్మాయి బాధ.

ఆ బాధేమిటో తెలిస్తే "మీనాక్షీ! నువ్వు దేనికీ భయపడాల్సిన పనిలేదు. నీకు నేనున్నాను! అవసరమైతే నా ప్రాణాలిచ్చి అయినా నిన్ను రక్షించుకుంటాను !" అని చెప్పాలని వుంది. కానీ మీనాక్షి తనకాఅవకాశం ఇవ్వడంలేదు. తను ఆమె కెంత దగ్గరకు రావాలని ప్రయత్నిస్తున్నా ఆమె తనని దూరంగానే వుంచుతోంది. తమ మధ్యనున్న ఈ దూరం తొలిగి తము దరిచేరే దెన్నడో !

ఇంతలో రహీమ్ సోడా తెచ్చాడు. అది త్రాగాక మీనాక్షి పూర్తిగా తెప్పరిల్లింది. మరి కొద్దిసేపటికి లేచి కూర్చుంది.


"లేవకు మీనాక్షీ ! పడుకో !" అన్నాడు కిరీటి.

మీనాక్షి నవ్వుతూ "ఫర్వాలేదు, కూర్చో గలను" అంది.

"ఇప్పుడెలా వుంది ?"

"బాగానే వుంది ! మిమ్మల్ని చాలా గాబరా పెట్టాకదూ !" అంది.





''అవును! అసలు విషయం తెలీక చాలా కంగారుపడ్డాను!''

''నాది సున్నితమైన శరీరమని చెప్పాగదా! ఏ కొద్ది ఒత్తిడికూడా తట్టుకోలేను! అందుకే నాకు కొన్ని నిషేధాలు వున్నాయి! వాటిల్లో సినిమా ఒకటి.''

ఆ మాటలు విని కిరీటి చాలా నొచ్చుకున్నాడు. ''మీనాక్షీ! నావలనే ఇంత జరిగింది కదూ!'' అన్నాడు.

''ఛ! ఛ! అలా అనుకోకండి! నా తత్త్వం మీకు తెలీదుగదా! మీ పొరపాటేముంది!''

''అవును పొరపాటంతా నీదే! నీ గురించి నాకేవన్నా చెప్పావా! ముందే నాకు తెలిసివుంటే నీకింత బాధ కలిగేదా?'' కిరీటి చిరుకోపంతో అన్నాడు

మీనాక్షి మాట్లాడలేదు!

''ఇవ్వాళకూడా మీనాక్షి అసలు విషయం చెప్పదు'' అనుకున్నాడు కిరీటి! చిన్నగా నిట్టూర్చాడు.

''మీనాక్షీ! టీ తాగితే మంచిది. కలుపుకొస్తాను!'' అని లేచి అవతలి గదిలోకి వెళ్లాడు.

టీ త్రాగి మరో పావుగంటకు ఇంటికెళ్లడానికి బయలుదేరింది మీనాక్షి.

కిరీటి ఎన్నో జాగ్రత్తలు చెప్పాడు!

''ఇంటివరకూ రానా?'' అనడిగాడు.

''వద్దు వెళ్లగలను!''

''రేపు కాలేజీకి సెలవుపెట్టి రెస్టుతీసుకో!''

''సెలవా! ఎందుకు! ఇప్పుడు కాలేజీకి వెళ్లమన్నా రెడీగా వున్నాను!'' అంది నవ్వుతూ.''

''నీ ఇష్టం!'' ముభావంగా అన్నాడు.

''నా గురించి మీకింకా తెలీదు. నేనిప్పుడు పూర్తి ఆరోగ్యంతో వున్నాను. ప్చ్! నా కొకటే విచారం— నా వలన మీరు సినిమా చూడలేక పోయారు.'' మీనాక్షి బాధపడింది.

కలనిజమైతే

''దానిదేముంది. మళ్లా వెళ్లకూడదా ఏమిటి? అటువంటి దిగుళ్లేం పెట్టుకోకు! నువ్వు ప్రశాంతంగా వుండు'' అన్నాడు కిరీటి.

''ఇక వెళ్లొస్తాను'' అని చెప్పి మీనాక్షి వెళ్లిపోయింది.

ఆ రాత్రి కిరీటి చాలాసేపటి వరకూ మీనాక్షి ఆరోగ్యం గురించే ఆలోచిస్తూ వుండిపోయాడు.

*　　*　　*

మర్నాడు కిరీటి మీనాక్షి కాలేజీకి వచ్చే టైముకు కాలేజీ గేటు దగ్గర నిలబడ్డాడు. పావుతక్కువ పదికి మీనాక్షి ఆటో దిగింది.

కిరీటిని చూస్తూ ''ఇదేమిటి! ఇక్కడ నిలబడ్డారెందుకు?'' అనడిగింది.

''నీ ఆరోగ్యం ఎలా వుందో తెలుసుకోవాలని''

మీనాక్షి నవ్వుతూ ''మీరు చూస్తున్నారుగా ఎలా వున్నాను?'' అంది.

''బాగానే వున్నట్టుగా వుంది'' అని ''మీనాక్షీ ఇతను నా ఫ్రెండు సారథి'' అంటూ పక్కనున్న వ్యక్తిని చూపాడు.

అప్పుడు చూసింది మీనాక్షి కిరీటి ప్రక్కనున్న వ్యక్తిని.

''సారథీ! ఈమేరా మీనాక్షి'' కిరీటి పరిచయం చేశాడు.

మీనాక్షి నమస్కారం చేసింది.

''మీనాక్షీ! సారథి విజయవాడలో పని చేస్తున్నాడు. రాత్రి వచ్చాడు. ఈరోజు నేను బ్యాంకుకు శెలవు పెట్టాను'' అన్నాడు.

''అలాగా సరే! ఇక వస్తానండీ! కాలేజీకి టైమవుతోంది.''

''చిన్న రిక్వెస్టు.'' కిరీటి అడిగాడు.

చెప్పండి!''

''సాయంత్రం కాలేజీ నుండి వెళ్లేటప్పుడు మా ఇంటికి రాకూడదూ! ఒక అరగంటలో వెళ్లిపోవచ్చు'' అన్నాడు కిరీటి.

''అలాగే వస్తాను!'' అని సారథిక్కూడా చెప్పి మీనాక్షి కాలేజీలోకి వెళ్లిపోయింది.

కిరీటి, సారథి రోడ్డుమీద నడవసాగారు. ''మీనాక్షిని చూశావుగా నీ అభిప్రాయం ఏమిటి?'' సారథిని అడిగాడు కిరీటి.

''ఒరేయ్ కిరీటి! నిజం చెప్పాలంటే నువ్వుచాలా అదృష్టవంతుడివిరా! అంత అందమైన కళ్లను నేనెక్కడా చూడలేదు ఆ కళ్లను చూస్తూ జీవితాన్ని హాయిగా గడిపెయ్యొచ్చురా! నిన్ను చూస్తుంటే అసూయగా వుందిరా!'' సారథి అన్నాడు.

''స్టాప్... స్టాప్! సారథీ! అప్పుడే అంత దూరం వెళ్లకురోయ్! ఇంకా ఆమె మనస్సు నాకు తెలీదు!''

సారథి ఆశ్చర్యంగా చూశాడు.

''ఇన్నాళ్ల సాన్నిహిత్యంలో నువ్వెప్పుడూ అడగలేదా!'' అనడిగాడు.

''ఉహూ! నాకా అవకాశమే రాలేదు. ఆమె ప్రతి ఆదివారం వచ్చేది. నా సంగీతం విని వెళ్లిపోయేది.''

''అంతేనా?''

''అవును రెండుసార్లు బజారు వెళ్లాం. ఒకసారి సినిమాకు వెళ్లాం'' అంటూ నిన్నటి అనుభవాన్ని వివరించాడు కిరీటి.

''నువ్వు చెప్పేది చాలా ఆశ్చర్యంగా వుందిరా!'' సారథి అన్నాడు.

మన రాజ్యం...

ఆక్రందనాలు
ఆహాకారాలు...
ఆకలిమంటలు..
ఆలకించరు
అందెల మెక్కిన
ఆగంతకులు —

రాముని రాజ్యంలో
రాబందుల కూతలు..
రసాభాసాలు..
రగులుతున్న కలహాలు.
రాత్రిళ్ళు దోపిళ్ళు.. బలవంతాన
రతిక్రీడలు...

అన్నింటికి కరువు...
జీవితమే ఓ బరువు..

ధర తగ్గదు...
జీతం పెరగదు..
ఆకలి తరగదు.

— శశాంక

"అంతకు ముందొకసారి బజారు వెళ్ళి నపుడు ఐస్‌క్రీమ్ తిన్నాం అప్పుడూ ఇంతే ... మీనాక్షి చాలా సేపటివరకూ తేరుకోలేకపోయింది."

"చాలా వింతగా వుందే ! మీనాక్షి స్థితేమిటో అడగ లేదా ?"

"లేదురా ! సమయం వచ్చినప్పుడు తానే చెప్తానంది !"

ఇద్దరూ మెయిన్‌రోడ్‌లో వున్న హోటల్ కెళ్ళారు. ఎ. సి. రూములో మూలగా కూర్చున్నారు ! కిరీటి రెండు మీల్స్‌కు ఆర్డ రిచ్చాడు.

"ఇంతకీ నువ్వు మీనాక్షిని ప్రేమిస్తున్నావా! లేదా ?" సారధి హఠాత్తుగా అడిగాడు.

"ఇంకా సందేహమా !"

"ఆమె కూడా నిన్ను ప్రేమిస్తోంది !"

కిరీటి ఆశ్చర్యంగా "నీకెలా తెలుసు ?" అనడిగాడు

"వెరీ సింపుల్! నువ్వంటే ఇష్టం లేకపోతే నీ రూముకు రాదు నిన్ను ప్రేమించకపోతే నీ దగ్గర గంటల తరబడి కూర్చోదు. అసలామె వచ్చేది నీ కోసమే. సంగీతం ఒక సాకు, అంతే!" సీరియస్‌గా చెప్పాడు సారధి.

"నిజంగానా ?"

"ఈ సారధి చెప్పేది తప్పెన్నడూ ఆమె నడిగిచూడు నీకే తెలుస్తుంది !"

కిరీటి ముఖం ఆనందంతో వెలిగిపోయింది

"కిరీటీ ! యు ఆర్ లక్కీ ! అంత అందమైన కళ్ళు నీ స్వంతమవబోతున్నాయి !" సారధి మనస్ఫూర్తిగా మెచ్చుకున్నాడు

"సారధీ ! ఆమె నన్ను ప్రేమిస్తే, నేను నిజంగా చాలా అదృష్టవంతుడినే !" గర్వంగా చెప్పాడు కిరీటి.

ఇంతలో బేరర్ మీల్స్ తెచ్చిపెట్టాడు.

ఇద్దరూ భోజనం చెయ్యడానికి వుపక్ర మించారు!

* * *

ఆ సాయంత్రం సరిగ్గా నాలుగున్నర గంటలకు మీనాక్షి వచ్చింది.

"రా ! మీనాక్షి !" కిరీటి ఆహ్వానించాడు

మీనాక్షి లోపలకు వచ్చి కూర్చుంది.

"ఈ రోజు లాస్టవర్ క్లాసు లేదు ! అందుకే కొంచెం తొందరగా రాగలిగాను !"

"మీరు ఫైనల్ బి. ఎ. కదూ !" సారధి అడిగాడు

"మీకెలా తెలుసు !" మీనాక్షి ఆశ్చర్యంగా అడిగింది.

"మీ గురించి మా కిరీటి ప్రతి వుత్తరం లోనూ వ్రాస్తాడు !"

మీనాక్షి నవ్వింది.

"ఇంకో విషయం చెప్పమంటారా ! ఇది వరకు ఇరవై రోజులకో, నెలకో విజయవాడ ఖచ్చితంగా వచ్చేవాడు ! కానీ ఇప్పుడు నా దగ్గరకొచ్చి అయిదు నెలలయింది!"

"ఎందుకని రావడంలేదు !"

"కారణం ! మీరే !"

"నేనా !" ఆశ్చర్యంగా చూసింది.

"అవును! మావాడు వచ్చేది ఆదివారాల్లో! కానీ ఆ ఆదివారాలు ఈ శిష్యురాలికోసం కేటాయించాడు ! వాడికి నాకంటే మీ సంగీత పాఠాలే ఎక్కువ ! ఏం చేస్తాం మరి."

సారధి మాటలకు మీనాక్షి ముఖం ఎర్ర బడింది

సారధి అలా తెగించి మాట్లాడ్డం కిరీటికి నచ్చలేదు మీనాక్షికి కోపం వస్తుందేమోనని భయం వేసింది

కానీ మీనాక్షి తల దించుకుని మౌనంగా కూర్చుంది.

సారధి కళ్ళ చివర్లనుండి కిరీటిని చూస్తూ చిన్నగా నవ్వాడు.

"మీరు వయొలిన్ నేర్చుకుంటున్నారుట కదా ! ఎంతవరకు వచ్చింది !" సారధి అడిగాడు.

"అబ్బే ! లేదండీ ! నాకేం రాదు !" కంగారుగా అంది

"భయపడకండి ! నేనిప్పుడు మిమ్మల్ని వాయించమని అడగను !"

"నా బదులు కూడా మా గురువుగారే వాయిస్తారు !" అంది మీనాక్షి కిరీటి వేపు చూస్తూ !

ఆ చూపులోని అభ్యర్థనని కాదనలేక పోయాడు కిరీటి.

"సరే ! ఒక్కటే కీర్తన వాయిస్తాను !" అంటూ కిరీటి లేచి తివాచీ పరిచాడు

చూశారా ! ప్రొద్దుటి నుండీ నేనెంత బతిమాలుతున్నా వాయించనని మొండికేశాడు ఇప్పుడు మీరు అడగ్గానే లేచాడు. అందుకే అన్నారు ముందొచ్చిన చెవుల కంటె

వెనకొచ్చిన కొమ్ములు వాడి ..!

అంటూ సారధి మాటలను పూర్తి చేసి కిలకిలా నవ్వింది మీనాక్షి

మీనాక్షి నవ్వుతో కిరీటి మనస్సు తేలిక పడింది. అంతేకాదు. ఆ నవ్వులో ఎన్నో అర్థాలు, భావాలు స్ఫురించాయి. ఆ భావాల పులకింతల్లో కిరీటి వాదన అంచులు తాకింది. ఎన్నడూ లేనంత మాధుర్యాన్ని సంతరించుకొంది

అరగంట తర్వాత కిరీటి వయొలిన్ పెట్టెలో పెట్టి తివాచీ మీద నుండి లేచాడు.


"ఈ రోజు చాలా బాగా వాయించారు !" మీనాక్షి మెచ్చుకుంది

"అవును. అడిగింది మీరు కదా !" అని సారధి లేచి ఫ్లాస్కులోని కాఫీ మూడు గ్లాసుల్లో పోసి వాళ్ళిద్దరికీ ఇచ్చి తను తీసుకున్నాడు. ఆ తర్వాత సారధి తన ఆఫీసు విషయాలు చెప్పాడు కొద్దిసేపు.

ఆరుగంటల ప్రాంతంలో – మీనాక్షి లేచింది

రక్తపరీక్షకు సెన్సర్లు!

అతి త్వరగా రక్త పరీక్షలు జరిపి ఫలితాలను అందించగల తొమ్మిది రకాల సెన్సర్లను ప్రయోగాత్మకంగా రూపొందించినట్లు హిటాచీ సంస్థ ప్రకటించింది అత్యవసర సమయాల్లో ఈ బ్లడ్ ఎనలైజింగ్ సెన్సర్లు అత్యంత ఉపయోగ కరంగా ఉండవని వీరు తెలియచేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న పద్ధతులలో పలురకాల పరికరాలను ఉపయోగించాలి. పైగా ఫలితాలు వెంటనే అందవు. ఈ సెన్సర్లను ఒకే పరికరంతో ఉపయోగించ టానికి వీలవుతుంది పైగా, ఒకే రక్తపు చుక్కతో రెండు నిమిషాల్లో ఫలితాలను అందిస్తాయి



''మీరు మా వూరు తప్పక రావాలి! మీరిద్దరూ కలిసి వస్తే ఇంకా సంతోషం!'' అన్నాడు సారధి, మీనాక్షితో.

''అలాగే'' నవ్వుతూ సెలవు తీసుకుని మీనాక్షి వెళ్ళిపోయింది.

''కిరీటీ! ఇప్పుడు చెప్పరా మీనాక్షి నిన్ను ప్రేమిస్తోందా లేదా!'' సారధి అడిగాడు తల ఎగరేస్తూ.

కిరీటి మనస్సు, శరీరం మబ్బుల్లో తేలి పోతున్నాయి. అలౌకికమైన అనుభూతితో నిండి పోయాయి. కళ్ళు మూసుకున్నాడు.

''అవున్రా సారధీ! మీనాక్షి నన్ను ప్రేమిస్తోంది... మీనాక్షి నన్ను ప్రేమిస్తోంది.'' తన్మయత్వంగా అంటున్నాడు.

* * *

''కిరీటీ!... ఒరేయ్ కిరీటీ ...ఏమిట్రా కలవరింతలూ?'' సారధి కిరీటి రెండు భుజాలు పట్టుకుని కుదుపుతూ అడిగాడు.

కిరీటి కళ్ళు తెరిచాడు.

ఎదురుగా సారధి.

కిరీటింకా పాతజ్ఞాపకాల్లోనుండి బయట పడలేదు.

''సారథీ! మీనాక్షి నన్ను ప్రేమిస్తోందిరా... నన్ను ప్రేమిస్తోంది!''

''నాయనా! చిట్టి తండ్రీ! అందుకేరా నాకీ తిప్పలు.'' సారధి కాసిని నీళ్ళు తెచ్చి కిరీటి ముఖంమీద చల్లాడు. ''కలవరింతలు మాని కళ్ళు తెరవరా!''

కిరీటికి స్పృహవచ్చింది. వర్తమానంలోకి వచ్చాడు.

''కిరీటీ! నేనా షాపుకి వెళ్ళొచ్చారా.''

'ఏ షాపుకి' అనబోయి అసలు విషయం గుర్తుకొచ్చి మానేశాడు కిరీటి.

సారధి చెప్తున్నాడు.

కలనిజమైతే

''కిరీటీ! నేను ఇందాక ఆ అమ్మాయిని ఒక షాపులో చూశానని చెప్పాగా. ఆ షాపులో నాకు తెలిసిన వ్యక్తి వున్న జ్ఞాపకం వచ్చింది. వెంటనే ఆ షాపుకు వెళ్ళాను.''

క్షణం ఆగాడు.

కిరీటి ఆసక్తిగా వింటున్నాడు.

''అది కళ్ళజోళ్ల షాపు. ఆ షాపుకు వచ్చే వాళ్ళు చాలా తక్కువగా వుంటారు కాబట్టి ఆ అమ్మాయి విషయాలు తెలుసుకోవచ్చనిపించింది అందుకే ఆ షాపులో వున్న నా ఫ్రెండు దగ్గరకు వెళ్లాను. అతనితో మాట్లాడుతూ యాదాలాపంగా ఆ రోజు వచ్చిన కష్టమర్ల గురించి అడిగాను 'ఎందుకూ' అన్నాడు! ముందు నువ్వు చెప్పు! లేడీస్ ఎవరైనా వచ్చారా అన్నాను! అతడు ఒకమ్మాయి మాత్రం వచ్చిందని చెప్పాడు. వివరాలు కూడా చెప్పాడు'' అంటూ సారధి మళ్ళా ఆగాడు.

కిరీటి మనస్సు తొందరపడింది:

''ఏం చెప్పాడురా!'' అనడిగాడు.

''ఆ అమ్మాయి కళ్లజోడు కోసం వచ్చిందిట. ఆ అమ్మాయికి కావలిసిన ఫ్రేము లేకపోవడంతో ఒక వారం రోజుల్లో తెప్పించి ఇస్తామని చెప్పారుట!''

కిరీటి విసుక్కున్నాడు.

''ఆ అమ్మాయి వివరాలు చెప్పమంటే ఈ గొడవ దేనికిరా.''

''అది కాదురా కిరీటీ! ఆ అందమైన కళ్లకు కళ్లజోడు ఏం బాగుంటుందిరా! నాకేమీ నచ్చలేదురా. కానీ ఆ జోడు కళ్లకు రక్షణ కోసంట! సైట్ కాదుట! అది, కొంచెం వుపశమనం కలిగించింది. పోనీలే కొన్నాళ్ళు పోయాక తీసెయ్యొచ్చు అనుకుని తృప్తి పడ్డాను.''

కిరీటి సహనం కోల్పోయాడు.

''రాస్కెల్! అసలు విషయం చెప్తావా? లేదా?'' కోపంగా అన్నాడు.

''అసలు పాయింటుకే వస్తున్నారా తండ్రీ! ఆ అమ్మాయి పేరు మీనాక్షిట.''

అదిరిపడ్డాడు కిరీటి!

''నిజంగానా!''

''అవున్రా! ఆ మాట వినగానే నాకు ఆశ్చర్యం, ఆనందం కలిగాయి! ఎక్కడైనా మనిషిని పోలిన మనిషి వుండొచ్చు! కానీ పేరు కూడా ఒక్కటే ఎలా వుంటుంది? కాబట్టి ఈ అమ్మాయి మీనాక్షే! నా అనుమానమే నిజమైంది!''

ఆ వాదనతో కిరీటి బుర్ర తిరిగిపోయింది.

ఈమె మీనాక్షా! ఎలా సాధ్యం! చనిపోయిన మీనాక్షి ఎలా బ్రతికొచ్చింది? చనిపోయిన వాళ్ళు బ్రతకడం ఎక్కడైనా వుందా?

సారధి అన్నట్లు లోకంలో మనిషిని పోలిన మనిషి వుండొచ్చు! కానీ పేరుకూడా ఒక్కటే వుంటుందా?

అయితే మీనాక్షి చనిపోయిందని ఎవరో చెప్పగా విన్నదికాదు! ఆమె తన కళ్ల ఎదుటే మరణించింది! ఏమిటో అంతా అయోమయంగా వుందనుకున్నాడు! ఆలోచిస్తున్నకొద్దీ అతడికి బాధ, దిగులు ఎక్కువకాసాగాయి.

''సారథీ! నువ్వు చెప్పేదంతా నిజమేనా?'' కిరీటి అడిగాడు.

సారధి జాలిగా చూశాడు.

''కిరీటీ! నువ్వు నా స్నేహితుడివి మాత్రమే కాదురా! నాకు తల్లీ, తండ్రీ నువ్వే! 'నా'

పాపాయి నవ్వు

శరత్కాల వెన్నెల చల్లదనాన్నీ
విరిసిన మరుమల్లెల పరిమళాన్నీ
సుమబాలల మకరంద మాధుర్యాన్నీ
చిరుగాలుల సంగీత సవ్వడినీ
చిగురుటాకుల నాట్యాల సొగసులనీ
ఆకసాన మెరిసే తారల తళుకుల్నీ
పాలు మీగడల చక్కని కమ్మదనాన్నీ
బాలభానుని బంగారు కాంతినీ
తొలకరి జల్లుల పులకరింతల్నీ
ప్రాతఃకాల హిమబిందువుల స్వచ్ఛతనీ
విరబూసిన పూబంతుల ముగ్ధత్వాన్నీ
సొంతం చేసుకుని పాపాయి నవ్వుతోంది
తల్లి మనసు ఆనందంతో నిండుతోంది.

— శేషా అప్పారావ్

గుంటూరు నృత్యకళాభారతి 27వ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన హిప్నాటిజం ప్రదర్శన అనంతరం హిప్నాటిస్టు టి. యస్. రావుకు మెమెంటో అందజేస్తున్న సంస్థ ప్రిన్సిపాల్, నాట్యాచార్య శ్రీ యన్. కనకాచారి.





ధర్మపథం - బులుసు వేంకట రమణయ్య

ఉపాసనా శక్తి

కొన్ని కొన్ని మహత్కార్యాలు సిద్ధించడానికి ప్రత్యేక దేవతలను ఆరాధించి, ఆయా దేవతలకు సంబంధించిన మంత్రాలను దీక్షతో జపించి, ఆ ఉపాసనా శక్తివల్ల కార్యసిద్ధిని పొందుతారు. విద్యలో సునిశిత మైన పాండిత్యం కోసం బాలాత్రిపురసుందరీ దేవిని, విజయం కోసం దుర్గాదేవిని — ఈ విధంగా ఆయా విషయాలతో శక్తి సామర్థ్యాలు కలగడం కోసం దేవతలను ఉపాసించడం ఉన్నది. మహా విద్వాంసులూ, అద్భుతశక్తి సంపన్నులూ అయినవారిని చూచి ''వీరికి ఏదో ఉపాసనా బలం ఉన్నది'' అని అనుకోవడం పరిపాటి. వైజ్ఞానికంగా పురోభివృద్ధిని పొందుతూ, అనేకమైన అద్భుతాలు సాధిస్తూ ప్రాచీన పద్ధతులపై విశ్వాసం లేని యీ కాలంలో కూడా మూఢ విశ్వాసాలనుకునేవి నమ్మదగినవే అని చెప్పడానికి ఎన్నో దృష్టాంతాలు కానవస్తున్నవి. మంత్రం వేస్తే పాము విషం పోయి చావనున్న మనిషి జీవించడం, తేలు విషంవల్ల కలిగిన బాధ మాయమైపోవడం మనం చూస్తున్నాం. అయితే యిది నమ్మకంమీదనే ఆధారపడి ఉన్నది. మంత్రించేవారిమీద నమ్మకం లేకపోతే, ఆ మంత్రం పని చెయ్యక పోవచ్చు ఒక్క మంత్రంమీదనే కాదు. దేవతను పూజించేటప్పుడు ''ఏదీ — అందరూ పూజలు చేస్తున్నారు గదా అని చేస్తున్నాం'' అనే అవిశ్వాసంతో పూజ చేస్తే దానివల్ల ఫలితం ఉండదు అలాగే మందిచ్చేవాడు ఘన వైద్యుడే అయినా, అతడు యిచ్చే మందు పనిచెయ్యదనే భావన ఉంటే — మందు తీసుకున్నా వ్యాధి కుదరకపోవచ్చు

మంత్రాలమీది నమ్మకం, జపాలమీది నమ్మకం కేవలం హిందువులకే కాదు. ఇతర మతస్తులకూ ఉన్నది. ప్రయోజనమూ కానవస్తున్నది. శుక్రవారంనాడు మసీదుకు వెళ్ళి ఫకీరుచే మంత్రం వేయించుకుని రోగ విముక్తిని పొందినవారూ, క్రైస్తవ ఫాదిరీల జపంవల్ల రోగ విముక్తిని పొందినవారూ ఎందరో ఉన్నారు.

ఆ విధంగానే ఉపాసనపయి విశ్వాసం ఉంచి ఆ యా దేవతలను గురించిన మంత్ర జపంవల్ల ఫలితం లభిస్తుంది.

విశ్వవిఖ్యాతి గడించిన గొప్ప బలశాలి కోడి రామమూర్తినాయుడు ఏనుగును రొమ్ముపై నిలుపుకొనగలుగుటకు కేవలము శరీరబలమే కారణముకాదనీ, ఉపాసనా శక్తియే కారణమని ప్రసిద్ధి. గురు ముఖమున విద్యలు నేర్వని గణపతి ముని పెక్కు శాస్త్రాలలో పాండిత్యాన్ని గడించి వైదిక భాషలో కూడ ప్రసంగించడానికి ఉపాసనా శక్తియే ముఖ్య కారణమని ఆయన అనుచరుల వల్ల తెలిసిన విషయం. మహా విద్వాంసుల ప్రతిభా పాండిత్యాలకు వారి ఉపాసనా శక్తి ముఖ్య కారణం :

మానవ శక్తికి అతీతమైన శక్తి మానవులల్లో ఈ ఉపాసనా శక్తి వల్లనే కానవస్తుంది. కొందరికి నమ్మిక లేకపోతే లేకపోవచ్చునుగాని, ఉపాసన వల్ల గొప్ప శక్తి లభించడంలో సందేహం లేదు. ★

కల నిజమైతే!

అనేవాళ్ళు లేని అనాధని నేను ! శరణాలయంలో నిరాదరణ, నిర్లక్ష్యం మధ్య పెరిగి బండబారి పోయాను ! మళ్ళా నీ స్నేహామృతంవల్ల మనిషి నయ్యాను ! ఎన్నోసార్లు నాకెన్నో విధాల నువ్వు సహాయం చేశావు. ఆప్యాయత, ఆదరణ చవి చూపావు ! నీ ఋణం ఎలా తీర్చుకోవాలా అని ప్రతిక్షణం మధనపడుతుంటాను నేను. కిరీటీ ! మీనాక్షి చనిపోయాక నువ్వెంత దిగులు పడి పోయావో నాకు బాగాతెలుసు! ఇప్పుడిప్పుడే కొద్దిగా మనిషిలా కోలుకుంటున్నావు ! అది చూసి నేనెంతో ఆనందిస్తున్నాను ! ఈ సమయంలో నీకు మళ్ళా మీనాక్షిని గుర్తుచేసి నిన్ను బాధ పెడ్తానా ? చెప్పు !''

అవును ! మీనాక్షి చనిపోయాక తాను కూడా చనిపోవాలని ఎన్నోసార్లనుకున్నాడు ! తన మనస్సు తెలిసిన సారధి — రాత్రిపూట తను ఏ అఘాయిత్యం చేస్తాడోనని నిద్రపోకుండా తనకి కాపలా కాశాడు. తను భోజనం చెయ్యకపోతే బలవంతంగా తినిపించేవాడు ! కంటికి రెప్పలా కాపాడాడు. తను ఇప్పుడిప్పుడే నలుగురిలో తిరగ గలుగుతున్నాడు ! దానికే సారధి ఎంతో సంబర పడిపోతున్నాడు ! అటువంటి వ్యక్తి తనతో అబద్ధమాడతాడనుకోవడం అని తాను మోస గించుకోవడమే అవుతుంది.

''సారధీ ! ఐయామ్ వెరీ సారీ!'' అన్నాడు కిరీటి !

సారధి నవ్వాడు !

''ఏమిట్రా అది ! నువ్వేమన్నావని ? అయినా మనలో మనకు సారీ లేమిటి ? కిరీటీ ! నువ్వు ఎప్పుడూ సుఖంగా వుండాలనే నా తాపత్రయం! మీనాక్షిని ఆ షాపులో చూసినపుడు ఎంత పొంగిపోయానో తెలుసా ! నువ్వూ, మీనాక్షీ కలసి హాయిగా వుంటారు. నువ్వు మళ్ళా మునుపటి కిరీటివవుతావు.''

సారధి మాటల్తో కిరీటి మనసులో ఆశ— ఆనందం తొంగిచూశాయి.

''సారధీ ! మీనాక్షి గురించి తెలుసుకోవడమెలా ?''

''అదే చెప్తున్నా ! ఆ కళ్లజోడు షాపతను మీనాక్షిని వచ్చే బుధవారం రమ్మన్నాట్ట ! ఆ రోజు ఆవిడ వస్తుంది !

నేను ఆ సమయానికి ఆ షాపులో వుంటాను ! ఆమె వెంటే వెళ్ళి ఇల్లు తెలుసుకుంటాను ! ఆ తర్వాత మనం వెళ్లొచ్చు !'' అన్నాడు సారధి !

కిరీటి ముఖం విప్పారింది.

''థాంక్యూ సారధీ.''

''ఇప్పుడు కాదురా ! మీనాక్షిని నువ్వు పెళ్ళి చేసుకున్నాక చెప్పరా !''

''అప్పుడు థాంక్స్‌తో సరిపెట్టను !''

''ఏం చేస్తావురోయ్ !'' సారధి నవ్వాడు

''నువ్వే చూస్తావుగా'' సీరియస్‌గా అన్నాడు కిరీటి !

''సరేగానీలే ! హోటల్ కెళ్ళి భోజనం చేసి వద్దాం !'' అంటూ సారధి లేచాడు.

కిరీటికూడా లేస్తూ ''సారధీ ! రేపు నేనొకసారి హైద్రాబాద్ వెళ్లొస్తాను !'' అన్నాడు

''ఎందుకూ ?''

''వెళ్ళొచ్చాక చెప్తాను !''

సారధి ఇక వూరుకున్నాడు ! ఇద్దరూ రూముకు తాళంవేసి బయటికి నడిచారు.

(ఇంకా ఉంది)




IS : 4246

ISI

L P Gas Stoves

Hallmark

A class apart in home appliances



Deluxe
2-burner
stainless steel
gas stove.



Popular
2-burner cast
iron gas stove
with stainless
steel spill trays.



Super
3-burner
stainless steel
gas stove.

NISCHA DEEP ENTERPRISES

NISCHA-DEEP ENTERPRISES

Madras
8, విక్టోరియా క్రిసెంట్,
మద్రాసు-600 105
ఫోన్ : 811403

Coimbatore
242, సేత్ నారాయణదాస్
లేఅవుట్, క్రోస్-కట్-రోడ్,
కోయంబత్తూర్-641 012

Bangalore
2, నంజప్ప రోడ్, శాంతి నగర్
బెంగుళూరు-560 027
ఫోన్ . 227848

Hyderabad
6-1-67/19 సైఫాబాద్,
హైదరాబాద్-500 004
ఫోన్ : 36719

Vijayawada
29-4-17, కోదండరామ
రెడ్డి రోడ్, ఏలూరు రోడ్,
అరుండల్‌పేట,
విజయవాడ-520 002

NDE 174 83 TE

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

పురుషులందు పుణ్యపురుషులు వేరయా !


పొట్టి శ్రీరాములువంటి నీతి నిజాయతీగల కార్యకర్తలు పదుగురు నాతో కలిసి పని చేస్తే చాలు; పదినాళ్లలో భారతదేశ పారతంత్ర్యశృంఖలాలను ఫటాల్న తెంచేస్తాను — అని అన్నారు గాంధీజీ స్వాతంత్ర్య సమర సమయంలో. ఒక్క స్వాతంత్ర్య సమరానికే కాదు, ఏ రంగంలోనయినా, అలాటివారు పట్టుమని పదిమంది ఉంటే, పది కాలాలపాటు మంచి పని చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ కోవవారు శ్రీ సుల్తానలీ చీదా. నేను నిజాం కాలేజీ మీదుగా ఆబిడ్ సర్కిల్‌కు వెళ్లుతున్నప్పుడల్లా దాదాపు ఎనిమిదేళ్లుగా చూస్తున్నాను చీదాను. దాదాపు వంద గజాలు అటూ ఇటూ తిరుగుతూ వచ్చే బస్సులను ఆపుతూ, శ్రద్ధగా బడిపిల్లలను బస్సు ఎక్కిస్తూ నిరంతర వ్యగ్రులుగా కనిపిస్తారు చీదా. నాకు నీతి, నిజాయతీ చాల ముఖ్యం. నేను చాల కచ్చితమైనవాడిని. నాకు డ్యూటీ తప్ప మరొక పని లేదు. పిల్లలు క్షేమంగా ఇల్లు చేరకపోతే నాకు నిద్ర పట్టదు, అన్నం సయించదు — అంటారు చీదా. ఆయన గ్రామర్ స్కూలు బస్సుస్టాపు వద్ద ఆర్. టి. సి. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టరు. దాదాపు ఆరడుగుల విగ్రహం, కర్తవ్య నిర్వహణ పరాయణులలో తరచు కనిపించే ఆత్మ విశ్వాసం, సంతృప్తి పొంగి పొర్లే కళ్లు, అరిచి అరిచి బొంగురుపోయిన గొంతు, ఎడమ చేతో డ్యూటీ షీట్లు, కుడిచేతో కలమూ పట్టుకొని వచ్చే బస్సులకు అడ్డంగా నిలబడుతూ డ్రైవర్లను, కండక్టర్లను గదమాయించే అలవాటు — ఇవీ ఆయన స్వరూప స్వభావాలు. ఫలాతుడు వచ్చినా సరే, ఇప్పుడు డ్యూటీలో వున్నాను. 5–45 కు నా డ్యూటీ ముగుస్తుంది; తర్వాత మాట్లాడుదాము, అంతవరకు అదిగో ఆ ప్లాట్ ఫారం పైన వెయిట్ చేయండి, ఏదైనా పని వుంటే చూచుకొని రండి — అంటారు కచ్చితంగా చీదా వయస్సు 51 సంవత్సరాలు. బ్రహ్మచారి తండ్రి శ్రీ గులాం ముస్తఫాచీదా రాష్ట్ర ప్రభుత్వ సచివాలయం జి.ఎ.డి.లో సూపరింటెండెట్లుగా ఉండేవారు. చీదా సర్వీసు 30 సంవత్సరాలు. మొదట కండక్టరుగా చేరారు, తర్వాత కంట్రోలరు, అసిస్టెంటు డ్యూటీ క్లర్కు, పిదప ట్రాఫిక్ ఇన్‌స్పెక్టరు అయ్యారు. పది సంవత్సరాలుగా ఈ పదవి నిర్వహిస్తున్నారు. గ్రామర్ స్కూలు బస్‌స్టాపులో ప్రతిదినం పది పన్నెండు వేలమంది బడిపిల్లలు బస్సు ఎక్కుతుంటారు. బళ్లు మూడుగంటలకు విడుస్తారు. చీదా డ్యూటీ ఈ పిల్లలను బస్సు ఎక్కించడం డ్యూటీ అపరాహ్ణం 2–45 నుంచి సాయంకాలం 6–00 వరకు పిల్లలు వేలమంది. దాదాపు 30 రూట్ల బస్సులు ఒకదాని వెంట ఒకటి వస్తాయి. పిల్లలు తొందరపడితే ప్రమాదాలు జరుగవచ్చు. కనుక చీదా చాల శ్రద్ధగా పని చేయవలసి ఉంటుంది. ట్రాఫిక్‌ను క్లియర్ చేయడానికి ఆబిడ్స్ పోలీసు స్టేషను నుంచి ప్రతిదినమూ ఇద్దరు పోలీసు జవానులు ఆయనకు తోడ్పడుతుంటారు. నేను ఆయనను ఫిబ్రవరి 1,6 తేదీలలో కలుసుకొన్నప్పుడు మొదటిరోజు కాసెప్ప, సలీ అనే ఇద్దరు పోలీసు జవానులు, రెండవరోజు నయీముద్దీన్‌సాహీ, ఆర్. యాదగిరిస్వామి అనేవారు ఉన్నారు. ఇద్దరు పోలీసు జవానులు చాలరు, కనీసం నలుగురన్నా ఉండాలి. బస్సు ఎక్కే పిల్లలు వేలమంది. మరొక ఇన్‌స్పెక్టరుకూడా ఉండాలి — అంటారు చీదా. ఇంతమంది ఆడపిల్లలు బస్సు ఎక్కేచోట పోకిరీ వెధవలు కూడ ఉంటారు గదా. వారిని ఎలా అదుపులో పెడుతున్నారు మీరు ?— అనడిగాను. నేనుండగా ఎవడైనా దుర్మార్గుడు ఆడపిల్లలపై చేయి వేయడమా ? కొంటె చూపులు చూడడమా ? అన్ని గుండెలా ? — అని చేయి ఎత్తారు చీదా. అయినా, వేలమంది ఆడపిల్లలు. ఇంతవరకు నాకు తెలిసి ఎలాటి దుర్మార్గమూ జరుగలేదు అందుకే మరికొంతమంది పోలీసులు, ఇన్‌సెక్టర్లు ఉంటే ఎలాటి అనాహూతమూ జరుగదు — అంటారు చీదా. నేను కండక్టరుగా వున్నప్పుడు గాని, మరే పదవిలోగాని దమ్మిడీ లంచం తినలేదు. ఆ మ్యామ్యాలు నాకు గిట్టవు. ఈమాన్ దారీతో, అల్లా అనుగ్రహంతో బ్రతుకుతున్నాను. నా నిజాయతీకి, కర్తవ్య పరాయణతకు మెచ్చి మా సంస్థ ప్రధానాధికారి శ్రీ రామమోహనరావుగారు నిరుడు మే నెల 5వ తేదీన వేయి రూపాయల అవార్డు ఇచ్చారు— అని సగర్వంగా చెప్పుకున్నారు ఆయన. అలాటి కర్తవ్య నిష్ఠకు బహుమానం లభించడం, దానికి ఆయన గర్వించడం సముచితమనే నాకు అనిపించింది. అది గర్వం కాదు, ఆత్మ సంతృప్తి మీరు ఆంజనేయుని వంటి వారు. ఆయనా బ్రహ్మచారి. మీరూ బ్రహ్మచారి. ఆయనా ప్రభుభక్తుడు, నిజాయతీపరుడు, మీరూ అలాటి వారు— అన్నాను. అంత మొరటుగా కేకలు వేస్తూ రుసరుసలాడే మనిషి సిగ్గుపడుతూ, అంతటి గొప్పవారితో పోల్చకండి— అన్నారు. ఆ సిగ్గు బిడియం నాకు అందంగాను, ముచ్చటగాను కనిపించాయి మీరు ఇంతగా పాటుపడుతున్నారు గదా ! తీరా సాధించిందేమిటి ?— అనడిగాను. ఏమిటి మీ ప్రశ్న ? నాకు కర్తవ్యం దేవుడు. కర్తవ్యం సక్రమంగా నిర్వహించిన పుణ్యం, సంతృప్తి నాకు చాలు ఈ పిల్లలంతా భగవత్స్వరూపులు. వారి శుభాకాంక్షలు నాకు ఎప్పుడూ ఉంటాయి. ఇంతకన్నా నాకు ఏమి కావాలి ?— అన్నారు గంభీరంగా చీదా. ఔను ఇలాటి కర్మయోగులవల్లే పెక్కు ప్రభుత్వ శాఖల లోపాలు కప్పుకొని పోతుంటాయి. ఆ ధన్యజీవిని మనసారా అభినందిస్తూ సెలవు తీసుకొన్నాను. మీరు అటువైపు పోయినప్పుడు ఆ పుణ్యపురుషుని— సుల్తాన్ ఆలీ చీదాను— దర్శించండి

సుల్తాన్ ఆలీ చీదా



ఉపశ్రుతి :

ఏం సార్, మీరూ వర్క్ టు రూల్ ఉద్యమం ప్రారంభించరా మీ కోర్కెల సాధన కోసం ?— అని ఒక ప్రభుత్వోద్యోగి ప్రముఖుడ్ని అడిగాను. వర్క్ టు రూల్ అంటే కచ్చితంగా ఆరుగంటలు ఆఫీసులో పడిగాపులు పడాల. ఇప్పుడే హాయిగా ఉంది. కోర్కెలు నిదానంగా తీరుతాయి తొందరేముంది ? — అన్నారు ఆయన. ★


గతసంవత్సరం
అన్నిబట్టలకీ కీ వాడడంద్వారా
ఇంట్లోబట్టలు ఉతికేందుకయే ఖర్చులో
రూ.100/- పొదుపుచేసాను !
కీ
ఇతర పేరెన్నికగన్న
డిటర్జెంట్లకన్న
30% తక్కువ ధరలో !
New Super Action
KEY
BLUE DETERGENT WASHING POWDER WITH 30% EXTRA POWER
NOW! IMPROVED FORMULATION
అమిత చర్యగల కీ వేణ్ణీళ్ళలోగానీ, చన్నీళ్ళలోగానీ ఇట్టే కరిగి సమృద్ధిగా నురుగును ఇస్తుంది. బట్టలలో బాగా లోతుకుచేరి మురికిని పూర్తిగా తొలగిస్తుంది.
అమిత తెలుపు చేసే శక్తి గల కీ మీ బట్టలకు తెల్లదనాన్ని, అదనంగా తళతళనూ సమకూరుస్తుంది. దీనిలో అమిత చర్యతో తళతళలాడేలా చేసే పదార్థం ఉండడమే అందుకు కారణం.
అమిత పొదుపు చేసే కీ 40 గ్రా:, 200 గ్రా., 500 గ్రా., 1 కె.జి, 2 కె.జి, ప్యాకింగులలో దొరుకుతుంది.
అమిత చర్య!
అమిత తెలుపుదనం!
అమిత పొదుపు!
గోద్రెజ్
ఉత్పాదన
కీ
నీలి డిటర్జెంట్ పౌడర్
CHAITRA-G-190TEL

Printed and Published by S. Nageswara Rao at The Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.

ఆనాడూ ఈ నాడూ కొందరి చర్మ సౌందర్యం ఒక్కటే!



పియర్స్—అసలైన గ్లిసరిన్ సబ్బు

మీ చర్మానికి ఆ మృదువైన సంరక్షణ ఇవ్వండి— పియర్స్‌తో. సబ్బు తయారు చెయ్యడంలో ఓ శతాబ్దపు అనుభవం స్ఫటికం లాంటి ఆ ప్రతి సబ్బు బిళ్లలోనూ ఇమిడి వుంది. పియర్స్ ఎంతో సున్నితమైనది. మరెంతో శుద్ధమైనది— దానిలోంచి మీరు చూడగలంతగా:

పియర్స్ మీ చర్మాన్ని యవ్వనంగా, సుకుమారంగా ఉంచుతుంది.

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

LINTAS-57 (R) 2317 TL